Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్లు పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 181 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం 25-07-2025 పేజీలు :12 వెల :2/-

# కులగణన గేమ్ ఛేంజర్

హైదరాబాద్ : మా అంచనాలకు మించి కులగణనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాణించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశంసించారు. దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయిగా నిలుస్తుందని ఆయన కితాబిచ్చారు. కులగణన నిర్వహించడం అంత తేలిక కాదన్నారు. గురువారం ఢిల్లీలోని ఇందిరాభవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ అధ్యక్షతన తెలంగాణలో నిర్వహించిన కులగణనపై కాంగ్రెస్ ఎంపీలు, నేతలకు సీఎం రేవంత్ రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్ రెడ్డి కులగణన విజయవంతంగా చేపట్టారని, రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు అంచనాలకు మించి రాణించారని కొనియాడారు. ఆఫీసు రూముల్లో కూర్చుని కులగణన చేస్తే మంచి ఫలితాలు రావని, దీనికి నాయకుల అంకిత భావం, చిత్తశుద్ధి అవసరమని అది రేవంత్ రెడ్డి నిరూపించారని పేర్కొన్నారు. తెలంగాణ కులగణనలో దాదాపు 56 ప్రశ్నలతో పకడ్బందీగా నిర్వహించారని, ఇది దేశంలో కులగణన నిర్వహణకు మార్గదర్శిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇండియాలో తెలంగాణకు ఉన్న స్థాయిలో డేటా మరే రాష్ట్రంలోనూ లేదని అన్నారు. ఇది తాము చెప్పడం కాదని, బిల్‌గేట్స్, ట్రంప్ ఎవరిని అడిగినా ఇదే చెబుతారన్నారు. తెలంగాణ వద్ద 21వ శతాబ్దపు సామాజిక, ఆర్థిక, రాజకీయ సమాచారం ఉందని తెలిపారు. రిజర్వేషన్లపై ప్రస్తుతం ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తేయాలని రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు.



ఈ రిజర్వేషన్లు పూర్తిగా బీజేపీ భావజాలమన్నారు. జనగణనను సరైన రీతిలో బీజేపీ సర్కారు చేస్తుందన్న నమ్మకం లేదన్నారు. దేశ అసలైన వాస్తవ చిత్రాన్ని బహిర్గతం చేయడానికి వారు ఇష్టపడరన్నారు. ధనం, భూమి ఎవరి చేతుల్లో ఉన్నాయో తెలిపే డాటా తెలంగాణ చేతిలో ఇప్పుడు ఉందన్నారు. సమాజాన్ని వేగంగా అభివృద్ధి చేసే శక్తి ఒక విద్యకే ఉందని, ఇంగ్లీష్‌లో బోధన ఇప్పుడు దేశానికి అవసరమని ఆయన గుర్తు చేశారు. అలాగని తానేమీ హిందీ, ప్రాంతీయ భాషలు ముఖ్యం కాదని చెప్పడంలేదన్నారు. బీజేపీ నేతలు మాత్రం ఇంగ్లీష్‌ను తీసేయాలని అంటున్నారని, వారి పిల్లలు ఏ భాషలో చదువుతున్నారో అడగాలని, దళిత, ఆదివాసీల పిల్లలు ఇంగ్లీషులో ఎందుకు చదవకూడదని ప్రశ్నించారు.

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగణన సర్వే సక్సెస్ అయ్యిందని, ఈ సర్వే దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కొనియాడారు. ఈ సర్వే దేశానికి కొత్త దిశ చూపిందన్నారు. సాధారణంగా ఇలాంటి సర్వే చేయడానికి ప్రభుత్వాలు భయపడతాయని చెబుతూ గతంలో కర్నాటకలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి దేవరాజ్ అర్సు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడానికి పూనుకున్నపుడు ప్రజలతో పాటు తమ కాంగ్రెస్ నాయకులు కూడా ఆ ప్రతులను దగ్ధం చేశారని గుర్తు చేశారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి పదవి పోయినా పర్వాలేదని, రిజర్వేషన్లు అమలు చేసి చూపిస్తామని ఆయన పట్టుదలతో ఆ పని చేశారన్నారు. అప్పుడు ఆయన తీసుకున్న నిర్ణయాన్ని కర్నాటకలో బీసీలు రాజకీయంగా చైతన్యవంతమయ్యారని చెప్పారు. ఎస్సీ, బీసీ, మైనారిటీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తే ఆ వర్గాలన్నీ కాంగ్రెస్ పక్షానే నిలుస్తాయని పార్టీ నేతలకు ఆయన పిలుపునిచ్చారు.

రాహుల్‌గాంధీ స్థానంలో ఇంకో నాయకుడు ఉండి ఉంటే కులగణన అనే అంశాన్నే తీసుకునే వారు కాదన్నారు. రాహుల్‌గాంధీ ఆశయం మేరకు తమ పార్టీ తెలంగాణ ప్రభుత్వం కులగణన చేశాకే ప్రధాని మోడీ మేల్కొని దేశవ్యాప్తంగా జనగణన చేసేందుకు ముందుకు వచ్చారన్నారు. స్వతంత్ర నిపుణుల కమిటీ తమ ప్రభుత్వం

- ◆నా అంచనాలకు మించి సిఎం రేవంత్‌రెడ్డి రాణించారు
- ◆ దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయి
- ◆ కులాల స్థితిగతులపై తెలంగాణ వద్ద సమగ్ర డేటా
- ◆ ఈ స్థాయిలో బిజెపి సర్కార్ కులగణన చేయలేదు
- ◆ తెలంగాణ కులగణనపై ఎఐసిసి భవన్‌లో జరిగిన ప్రజెంటేషన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సిఎంపై ప్రశంసల వర్షం




## హస్తినకు చేరిన ఆర్డినెన్స్ పంచాయితీ

- ◆ న్యాయ సలహా కోసం కేంద్ర హోంశాఖకు పంపిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- ◆ పంచాయతీరాజ్ చట్టం-2018లోని రిజర్వేషన్ల పరిమితిని తొలగిస్తూ రూపొందించినఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు పంపిన రాష్ట్ర ప్రభుత్వం
- ◆ సుప్రీం విధించిన 50శాతం రిజర్వేషన్ల పరిమితిని ఈ ఆర్డినెన్స్ ఉల్లంఘిస్తుందా? అంటూ గవర్నర్ సందేహం

హైదరాబాద్ : రాష్ట్రంలో బిసి రిజర్వేషన్ల పెంపు ఆర్డినెన్స్ పంచాయితీ ఢిల్లీకి చేరింది. ఆర్డినెన్స్ ముసాయిదాపై న్యాయ సలహా కోసం గు రువారం హోం శాఖకు ఆర్డినెన్స్‌ను గవర్నర్ జిష్ణుదే వ్ వర్మ పంపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్ల పెంపు కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌పై ఇప్పటికే అడ్వకేట్

మిగితా 2లో



## నేడు కేబినెట్ భేటీ

హైదరాబాద్ : రాష్ట్ర మం త్రివర్గ సమావేశం శుక్రవారం సాయంత్రం నా లుగు గంటలకు సచివాలయంలో ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగనున్నది. రెం డు రోజుల ఢిల్లీ పర్యటనల అంశాలు మంత్రివర్గంలో చర్చకు రానుంది. రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించిన కులగణన సర్వే పై కాంగ్రెస్ అధిష్టానం సంపూర్ణంగా మద్దతు ఇచ్చిన నేపధ్యంలో మంత్రివర్గంలోని బిసి మం త్రులు సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేయనున్నారు. బిసి రిజర్వేషన్లపై ఎక్స్‌పర్ట్ క మిటి రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికపై మంత్రివర్గం చర్చించనున్నది. దీన్ని మంత్రివ ర్గం ఆమోదించాక శాసనసభ సభలో ప్రభు త్వం చర్చకు పెట్టనున్నది.

హైకోర్టు ఆదేశాల కు లోబడి సెప్టెంబర్ చివరి నాటికి స్థానిక సం స్థలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండడంతో బిసి రిజర్వేషన్ల ఖరారుకు ప్రభుత్వం ఏవిధం గా ముందుకు సాగాలనే అంశంపై ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా ఇచ్చిన ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలుచేసేందుకు జిల్లా ఇన్‌చార్జి మంత్రులకు దిశనిర్దేశనం చేయనున్నారు. తాజాగా రాష్ట్రంలో కురుస్తున్న భా రీ వర్షాలు, పంటల సాగుఇబ్బందులు, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి వంటి కార్యక్రమాలు అమలు తీరుతెన్నులను మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నారు.

## 18నెలల్లో రూ. 3.2లక్షల కోట్లు

### 'ఇన్వెస్టోపియా గ్లోబల్' సదస్సులో యూఏఈ పారిశ్రామికవేత్తలకుమంత్రి శ్రీధర్ బాబు పిలుపు



హైదరాబాద్: ఈ18 నెలల్లో తెలంగాణ కొత్తగా రూ.3.2 లక్షల కోట్లకు పై గా పెట్టుబడులను ఆకర్షించిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దాలనేదే తమ ప్రభుత్వ సంకల్పమని, ఈ లక్ష్య సాధనలో పాలు పంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు కో రారు. గురువారం హెచ్ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా 'ఇన్వెస్టోపి యా గ్లోబల్' పేరిట నిర్వహించిన అంతర్జాతీ య పెట్టుబడుల సదస్సును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. భౌగోళికంగా చిన్నదై నా, ఆశయాలు, ఆచరణలో మాత్రం తెలంగాణ చాలా పెద్దదని, స్వల్ప కాలంలోనే ఫీని క్స్ పక్షిలా ఎదిగి ఇతర రాష్ట్రాలకు అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిచిందని గుర్తు చే శారు. 202425లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైందని, ఇది జాతీయ సగటు (7.6శాతం) కంటే ఎక్కువ అని చెప్పారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి పైగా ఉందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. రాష్ట్రంలో డ్రై పోర్ట్‌లు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు,

మిగితా 2లో

## పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెయిల్

హిందూత్వ సిద్ధాంతకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు వి.డి. సావర్కర్‌పై 2022లో భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలపై పరువు నష్టం కేసు దాఖలయింది. అయితే ఆ కేసులో మహారాష్ట్రలోని నాసిక్ కోర్టు గురువారం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. చీఫ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆర్.సి.నర్వాడియా ముందు వీడియో ద్వారా హాజరయిన లోక్‌సభలోని ప్రతిపక్షనాయకుడు రాహుల్ గాంధీ 'నిర్దోషిని' అని వాదించారు. నాసిక్‌కు చెందిన దేవేంద్ర భుటాడ తన లాయర్ మనోజ్ పింగ్లే ద్వారా ఇండియన్ పినల్ కోడ్ 500, 504 కింద క్రిమినల్ పరువు నష్టం కేసు వేశారు. రాహుల్ గాంధీ తాను నిర్దోషినని వాదించాక, ఆయన తరఫు న్యాయవాది ఆయనకు బెయిల్



ఇవ్వాలని కోరారు. హింగోలిలోని విలేకరుల సమావేశంలో, 2022లో భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ 'సావర్కర్ ముకులిత హస్తాలతో తనను విడుదలచేయమని కోరారు, తర్వాత తాను బ్రిటిష్ ప్రభుత్వానికి అనుగుణంగా పనిచేస్తానని అన్నారని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు' అని ఫిర్యాదుదారుడు తన పరువునష్టం దావాలో పేర్కొన్నారు. సావర్కర్ మనుమడు పూణేలో దాఖలు చేసిన మరో పరువు నష్టం దావాను కూడా రాహుల్ గాంధీ ఎదుర్కొంటున్నారు.



## బ్రిటన్‌తో స్వేచ్ఛా వాణిజ్యం

-సమక్షంలో ఇరు దేశాల వాణిజ్యమంత్రుల సంతకాలు

- రెండుదేశాల మధ్య ఏటా రూ.34బిలియన్ డాలర్లకు పెరగనున్నవాణిజ్యం

-ఇయు నుంచి బ్రిటన్‌వైదొలిగిన తరువాత కుదిరిన అతిపెద్ద ఒప్పందం

-ఇదే భారత్‌నుంచి ఎగుమతి అయ్యే 99శాతం

-వస్తువులపై బ్రిటన్‌లో సుంకాలు

చరిత్రాత్మకమైన భారీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై భారతదేశం, బ్రిటన్ గురువారంనాడు సంతకాలు చేశాయి. దీని ద్వారా ఉభయదేశాల మధ్య ఏటా 34 బిలియన్ అమెరికా డాలర్ల మేరకు వాణిజ్యం జరుగుతుందని భావిస్తున్నారు 2020లో యురోపియన్ యూనియన్ నుంచి బ్రిటన్ వైదొలగిన తర్వాత ఒకదేశంతో కుదుర్చుకున్న అతి పెద్ద వాణిజ్య ఒప్పందం ఇదే. లండన్ లో భారత ప్రధాని మోదీ, బ్రిటీష్ ప్రధాని కీర్ స్టార్మర్ మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చల అనంతరం ఈ ఒప్పందంకుదిరింది. బ్రిటన్ విదేశీ వ్యాపారం, వాణిజ్య శాఖ మంత్రి జోనాథన్ రేనాల్డ్స్, భారత వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. బ్రిటన్ లో రెండురోజుల అధికార పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ , బ్రిటన్ ప్రధాని స్టార్మర్ తో కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఉభయదేశాల మధ్య కుదిరిన ఫ్రీ ట్రేడ్ ఒప్పందం రెండుదేశాల పురోభివృద్ధికి ప్రాతిపదిక కాగలదని అన్నారు. దీంతో వాణిజ్యం ఇమ్మడి ముమ్మడిగా పెరుగుతుందని వివరించారు. ఉభయదేశాలకు ఇది చరిత్రలో గుర్తుండి పోయే రోజు అంటూ, పలు ఏళ్ల కృషి ఫలితంగా రెండు దేశాల మధ్య సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం సాకారమైందని మోదీ అన్నారు. ఒప్పందం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, భారతీయ వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, ఇండనీరింగ్ ఉత్పత్తులు, పాదరక్షలు

మిగితా 2లో

# కులగణన గేమ్ ఛేంజర్

నివేదికను లోతుగా అధ్యయనం చేశారని, ఆ కమిటీని ప్రశంసిస్తున్నానన్నారు. కుల గణన సర్వే ద్వారా తెలంగాణ ఎక్స్ రే తేలిందని, ఇక ఎవరెంతో వారికంత దక్కాలని అన్నారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో ఎవరి వాటాలు వారికి దక్కాలని, ఇందుకు దేశమంతా డేటా బేస్ సర్వే జరగాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏ వర్గానికి అన్యాయం జరగొద్దన్నదే కాంగ్రెస్ విధానమని స్పష్టం చేశారు. తెలంగాణ సామాజిక న్యాయం దిశగా వెళుతోందన్నారు. బీసీల్లో ముస్లింలను చేర్చితే రిజర్వేషన్ 60 శాతం దాటిందని తెలిపారు.తెలంగాణలో విజయవంతంగా కులగణన సర్వే నిర్వహించడాన్ని ప్రశంసిస్తూ తమ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తనకు రాసిన లేఖ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు లాంటిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అది నోబెల్, ఆస్కార్ అవార్డు లాంటిదని రేవంత్ రెడ్డి భావోద్వేగంగా అన్నారు. సోనియా గాంధీ ఇచ్చిన రాష్ట్రంలో, రాహుల్ గాంధీ చెప్పిన హామీని అమలు చేసి చూపించామన్నారు. రాహుల్ తన మనసులో అనుకున్నది అమలు చేసి చూపించానని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఇప్పటివరకు కులగణన జరగలేదని, కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని రాహుల్‌గాంధీ ప్రకటించారని గుర్తు చేశారు. మొదట్లో జనగణనతో పాటు కులగణన చేసేందుకు కేంద్రం ముందుకు రాలేదన్నారు. తెలంగాణలో కులగణన సర్వే ప్రక్రియను తాము 2024లోనే ప్రారంభించామన్నారు. తాను బీసీ నేతను అని ప్రధాని మోదీ పదేపదే చెప్పుకుంటున్నారని, ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని మరోసారి చెబుతున్నానని అన్నారు. మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదని విమర్శించారు.

కొన్ని విషయాల్లో మోడీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారని, అందువల్లే మూడు రైతుచట్టాలను కేంద్రం వెనక్కి తీసుకోవాల్సి వచ్చిందన్నారు. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, విద్య, రాజకీయ సర్వే సమగ్రంగా జరిగిందని తెలిపారు. ఈ సమగ్ర సర్వే డేటా 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేశామని గుర్తు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ఈ బిల్లు రాష్ట్రపతి వద్ద మూడు నెలలుగా పెండింగ్‌లో ఉందన్నారు. ప్రతి సామాజికవర్గానికి న్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కులగణన సర్వేలో తెలంగాణ ప్రభుత్వం అరుదైన విధానం అవలంభించిందని, దేశానికే దిక్సూచిగా నిలిచే విధానంలో సర్వే నిర్వహించామని వివరించారు. తెలంగాణలో చేపట్టిన కులగణన ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, విజయవంతంగా జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సర్వేను 'రేర్ మోడల్' గా పేర్కొనవచ్చన్నారు. కులగణన పూర్తిగా పారదర్శకంగా జరిగిందని, ప్రతి ఒక్కరూ తమ వివరాలను సెల్ఫ్ డిక్లరేషన్ చేశారని సీఎం వివరించారు. బీసీల రిజర్వేషన్లు అమలు కావాలంటే కాంగ్రెస్ పార్లమెంట్‌లో ఈ అంశాన్ని లేవనెత్తాలని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలకు విజ్ఞప్తి చేశారు. వీటిని చట్టం చేసేందుకు పార్లమెంట్‌లో బిల్లుల ఆమోదం కోసం పోరాడాలని కోరారు. అవసరమైతే జంతర్ మంతర్ లో ధర్నా చేస్తామని కూడా ఆయన స్పష్టం చేశారు. తాను ముందు నుంచి కాంగ్రెస్ లో లేనని, తనకు సీఎం కుర్చీ దొరికిందని కొందరు మిత్రులు అంటుంటారని, కానీ నేను కాంగ్రెస్ లోకి తరువాత వచ్చినా రాహుల్ గాంధీ ఆత్మతో కలిసిపోయానని, మమేకం అయ్యానని, రాహుల్ గాంధీ గుండె ఏమి కోరుకుంటుందో అదే తాను చేశానని రేవంత్ రెడ్డి అన్నారు. ఫిబ్రవరి 4వ తేదీని సామాజిక న్యాయ దినంగా అభివర్ణించారు. కాంగ్రెస్ తోనే ఏదైనా సాధ్యమని ఆయన చెప్పారు.

కాంగ్రెస్ ఒత్తిడితో దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు కేంద్రం దిగి వచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే ఇవాళ దేశానికి దిక్సూచిగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రం అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా విభజించి సమగ్రమైన సర్వే నిర్వహించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, ప్రియాంకగాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, ఎంపీలు పాల్గొన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు, వాయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీని కలిశారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రియాంక గాంధీతో భేటీ సందర్భంగా తెలంగాణలో చేపట్టిన కులగణన సర్వేకు సంబంధించిన వివరాలను పంచుకున్నారు. ఎన్నికల్లో, విద్య, ఉద్యోగాల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రియాంక గాంధీ అభినందించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు తాము అండగా ఉంటామని ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారు. ప్రియాంక గాంధీతో కలిసిన ఫొటోను రేవంత్ రెడ్డి 'ఎక్స్' వేదికగా షేర్ చేశారు.

# హస్తినకు చేరిన ఆర్డినెన్స్ పంచాయితీ

జనరల్‌తోపా టు పలువురు సీనియర్ న్యాయవాదులతో గవర్న ర్ చర్చించారు. అనంతరం ఈ బిల్లును కేంద్రానికి ఆ యన పంపారు. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285 క్లాజ్-ఎ సవరించాలని ఇటీవల రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే 285 క్లాజ్- ఎ సెక్షన్‌లో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా అమలవుతాయ ని ఉంది. అందులో 50 శాతానికి మించకుండా అనే వాక్యాన్ని తొలగిస్తూ చట్టాన్ని సవరిస్తూ రాష్ట్ర ప్రభు త్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. ఈ ఆర్డినెన్స్ ముసాయిదాపై న్యాయ సలహా కోసం తాజా గవర్నర్ కేం ద్రానికి పంపించారు. అయితే గతంలో సుప్రీంకోర్టు సైతం 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండకూడదంటూ ఇచ్చిన తీర్పును ఈ ఆర్డినెన్స్ ఉల్లంఘించినట్లు అవుతుందా..? లేదా..? అంటూ గవర్నర్ అనుమానం వ్యక్తం చేశారు. అందులో భాగంగా న్యాయ సలహా కోసం కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు ఈ ఆర్డినెన్స్ పంపారు.

రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30లోగా గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మొదటి నెల రోజుల్లో రిజర్వేషన్లను ఖరారు చేయాలని, ఆ తర్వాత 2 నెలల్లో ఎన్నికలు నిర్వహించాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. రిజర్వేషన్లు నెల రోజుల్లో ఖరారు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపింది. అంటే శుక్రవారం(జులై 25)లోగా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉన్నది. కానీ ఇప్పటి వరకు స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై స్పష్టత రాలేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం ఈ నెల 10న జరిగిన రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. దీనికి చట్టబద్ధత కల్పనకు పంచాయతీరాజ్ చట్టానికి సవరణలతో ఆర్డినెన్స్ తీసుకువచ్చి గవర్నర్‌కు పంపించగా, తాజాగా గవర్నర్‌ను ఆర్డినెన్స్ ముసాయిదాపై న్యాయ సలహా కోసం కేంద్రానికి పంపించారు. అయితే ఆర్డినెన్స్ ఇప్పటివరకు గవర్నర్ ఆమోదం కానీ, కేంద్ర ప్రభుత్వ ఆమోదం కానీ లభించలేదు.ఈ అంశం అంత త్వరగా తేలేది కాకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికలపై రాజకీయవర్గాలలో ఉత్కంఠ నెలకొంది.రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై స్పష్టత వచ్చిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే సంకేతాలు ఉండటంతో అధికార యంత్రాంగం ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఓటర్ల జాబితాను గ్రామాలు, వార్డుల వారీగా సిద్ధం చేశారు. పోలింగ్ సిబ్బంది డాటాను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల కలెక్టర్లను ఆదేశించింది. జిల్లా, రెవిన్యూ డివిజన్, మండలం, పంచాయతీ, వార్డుల సంఖ్య ఆధారంగా వివరాలు ఉండాలని తెలిపింది. కాగా, గత ఫిబ్రవరి 1వ తేదీతో పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. ఆ తర్వాత సార్వత్రిక ఎన్నికలు రావడంతో పంచాయతీ ఎన్నికలు వాయిదా పడ్డాయి. మళ్లీ జూన్‌లో పంచాయతీ ఎన్నికలు ఉంటాయని అనుకుంటే కులగణన చేస్తున్న నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలు అస్పష్టమయ్యాయి.అయితే ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉండేలా యంత్రాంగం ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటోంది. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పెంపు ఆర్డినెన్స్ ముసాయిదాపై గవర్నర్ కేంద్ర హోంశాఖను న్యాయ సలహా కోరడంతో రిజర్వేషన్ల ఖరారు కొంత ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తోంది. శుక్రవారం లోపు రిజర్వేషన్లపై తుది నిర్ణయం చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌ను హైకోర్టు ఆదేశించింది.బీసీ రిజర్వేషన్ల ఖరారుపై హైకోర్టును మరికొంత గడువు కోరాలని రాష్ట్ర ప్రభుత్వానికి నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ అంశంపై హైకోర్టు ఎలా స్పందిస్తుందో అని రాజకీయవర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

# బ్రిటన్‌తో స్వేచ్ఛా వాణిజ్యం

, సముద్ర ఆహార ఉత్పత్తులకు బ్రిటన్ లో చక్కటి మార్కెట్ లభిస్తుందని, భారతీయ వ్యవసాయ ఉత్పత్తులు, ప్రాసెస్ చేసిన ఆహార పరిశ్రమకు మార్కెట్‌లో కొత్త అవకాశం లభిస్తుందని ప్రధాని అన్నారు. ముఖ్యంగా ఈ ఒప్పందంతో భారతీయ యువత, రైతులు మత్స్యకారులు, పరిశ్రమల రంగాలకు ప్రయోజనం కలుగుతుందని ఆయన తెలిపారు. భారతదేశంలోని ప్రజలు కూడా బ్రిటన్ లో పరిశ్రమలు తయారు చేసిన వైద్య పరికరాలు, ఏరో స్పేస్ విడిభాగాలు, ఇతర ఉత్పత్తులను సరసమైనధరలకు పొందగలరని మోదీ తెలిపారు. బ్రిటీష్ ప్రధాని స్టార్మర్ మాట్లాడుతూ ఈ వాణిజ్య ఒప్పందం వల్ల ఉభయదేశాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, సంబంధాలు మెరుగవుతాయని అన్నారు.

# 18నెలల్లో రూ. 3.2లక్షల కోట్లు

పారిశ్రామిక కారిడా ర్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించామ ని, నెట్-జీరో పారిశ్రామిక పార్కులు, ఈవీ జో న్లు, గ్రీన్ లాజిస్టిక్స్ హబ్‌లు, రీజినల్ రింగ్ రో డ్డు(ఆర్ఆర్ఆర్), మెట్రో ఫేజ్ %-% 2 తదితరాలు పారిశ్రామికాభివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నాయని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్న ఫ్యూచర్ సిటీ ఫిన్‌టెక్, క్లైమేట్-టెక్, స్మార్ట్ మొబిలిటీ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మారబోతోందని, డేటా సెంటర్లు, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు(జీసీసీ), ఏఐ ల్యాబ్‌లు, ఏరోస్పేస్ క్లస్టర్లలో వేగవంతమైన వృద్ధి నమోదవుతోందని పేర్కొన్నారు. 2024 -25 ఆర్థిక సంవత్సరంలో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు పెరిగాయని, ఫార్మా, ఏరోస్పేస్, డిజిటల్ సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్ కీలక పాత్ర పోషించాయన్నారు. ఇప్పటికే యూఏఈకి చెందిన లులు గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి యూఏఇ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టాయని తెలిపారు.

ఇది ఒక పెట్టుబడి సదస్సు మాత్రమే కాదని, పాత స్నేహితుల కలయిక, భవిష్యత్తుకు ఒక లాంచ్‌ప్యాడ్ అన్నారు. యూఏఈ లాగే, తెలంగాణ కూడా సమయం, నమ్మకం, పరివర్తనకు విలువ ఇస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ఇక్కడ ఏఐ, ఎమర్జింగ్ టెక్నాలజీస్, లైఫ్ సైన్సెస్, గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధనం, లాజిస్టిక్స్, వేర్‌హౌసింగ్, ట్రేడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో ఎగుమతులు, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ, ఎలక్ట్రిక్ వాహనాలు, స్మార్ట్ మొబిలిటీ, పర్యాటకం, వెల్‌నెస్, మెడికల్ తదితర రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఈ వేదిక ద్వారా మరోసారి యూఏఈ పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూఏఈ మినిస్టర్ ఆఫ్ ఎకానమీ, టూరిజం అబ్దుల్లా బిన్ తాక్ అల్ మర్రి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, టీజీఐఐసీ ఎండీ కె.శశాంక, అండర్ సెక్రటరీ ఆ ది యూఏఈ మినిస్ట్రీ ఆఫ్ ఇన్వెస్ట్ మెంట్ మహ్మద్ అల్వాహీ, యూఏఇ ఇంటర్నేషనల్ ఇన్వెస్టర్స్ కౌన్సిల్ సెక్రటరీ జనరల్ వాలిద్ హరేబ్ అల్ ఫలాహి, ఇన్వెస్టోపియా సీఈవో డా.జీన్ ఫారెస్ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించింది

కరోనా వ్యాధిని ఆరోగ్య శ్రీ పథకంలో చేర్చాలని అడిగినందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించిందని పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఆమె విచారణకు హాజరయ్యారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ కరోనా వ్యాధిని ఆరోగ్యశ్రీ లో చేర్చాలని 2021 ఏప్రిల్‌లో ఇందిరాపార్క్ వద్ద నిరసన దీక్ష చేసినట్లు గుర్తు చేశారు. కరోనాతో పేద ప్రజలు చికిత్స కోసం ఆస్తులు అమ్ముకుని లక్షలు ఖర్చు చేసుకున్నారని ఆవేదనతో దీక్ష నిర్వహించామని తెలిపారు. నాడు తనతో పాటు దీక్ష చేసిన అప్పటి ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు బల్మూరి వెంకట్, హైదరాబాద్ ఇండస్ట్రీ అధ్యక్షుడు అభిజిత్‌తో పాటు ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలపై కేసులు నమోదు చేశారన్నారు.

కరోనా కలంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు భరోసా కల్పించి అండగా నిలిచామని, అలాంటి మాపై కరోనా వ్యాప్తి చేస్తున్నామని కేసులు నమోదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో లక్షలు వెచ్చించలేక ఎందరో ప్రాణాలు కోల్పోయారని, దీంతో కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చాలనే ఉద్దేశ్యంతో ధర్నా చేపట్టామని మంత్రి స్పష్టం చేశారు. ఈ విషయాన్ని తమ సీనియర్ న్యాయవాదులు కృష్ణ కుమార్ గౌడ్, ఎస్ఎస్‌రావు, సరేందర్‌లు కోర్టుకు వివరించారన్నారు. వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణను ఆగస్టు 13వ తేదీకి వాయిదా వేసినట్లు మంత్రి తెలిపారు. కేసీఆర్ తప్పుడు కేసుల కారణంగానే కోర్టు చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. కోర్టులపై నమ్మకం ఉందని, నిర్దోషులుగా నిరూపించుకుంటామని మంత్రి పేర్కొన్నారు.



## ఆగస్టు నెలలో.. అన్నీ శుభప్రదమైన రోజులే..

శుభ శ్రావణ మాసం 2025 పవిత్రతకు ప్రతీక, భక్తి భావానికి ఆదరణ ı శ్రావణ మాసం రేపటి నుంచి ప్రారంభం కానున్నది. 25 జూలై 2025 శుక్రవారం నుండి ı 23 ఆగస్టు 2025 శనివారం వరకు శ్రావణ మంగళవారములు

(గౌరిదేవిని స్మరిస్తూ మనసు మెరిపించే పూజాదినాలు)

1వ మంగళవారం: 29 జూలై 2025
2వ మంగళవారం: 05 ఆగస్టు 2025
3వ మంగళవారం: 12 ఆగస్టు 2025
4వ మంగళవారం: 19 ఆగస్టు 2025

(శ్రావణ శుక్రవారములు (మహాలక్ష్మిని ఆరాధించే శుభ శుక్రవారాలు)

1వ శుక్రవారం: 25 జూలై 2025
2వ శుక్రవారం: 01 ఆగస్టు 2025
3వ శుక్రవారం: 08 ఆగస్టు 2025
4వ శుక్రవారం: 15 ఆగస్టు 2025
5వ శుక్రవారం: 22 ఆగస్టు 2025

వరలక్ష్మీ వ్రతం 08 ఆగస్టు 2025 (మూడవ శుక్రవారం)
మంగళకరమైనది – సౌభాగ్యాన్ని ప్రసాదించు మహావ్రతం

శ్రావణ పౌర్ణమి / రాఖీ / జంధ్యాల పౌర్ణమి 09 ఆగస్టు 2025 (శనివారం)
పౌర్ణమి తిథి మధ్యాహ్నం 1:30 వరకు ఉంటుంది
బంధుత్వ బంధానికి రాఖీ పౌర్ణమి,
బ్రాహ్మణులకు యజ్ఞోపవీతానికి జంధ్యాల పౌర్ణమి
వేదసంప్రదాయం పునరుద్ధరణకు గుర్తుగా…

పోలాల అమావాస్య 22 ఆగస్టు 2025 (శుక్రవారం)
ఉదయం 12:00 గంటల నుండి అమావాస్య తిథి ప్రారంభమై,
23 ఆగస్టు ఉదయం 11:15 వరకు ఉంటుంది.

## 7/11 పేలుళ్ల కేసులో బొంబాయి హైకోర్టు తీర్పుపై స్టే



2006 ముంబై రైలు బాంబు పేలుళ్ల కేసు 7/11 ఉదంతంలో సుప్రీంకోర్టు స్పందించింది. 12 మంది నిర్దోషులు అంటూ బొంబాయి హైకోర్టు వెలువరించిన తీర్పుపై గురువారం స్టే విధించింది. అయితే వీరు తిరిగి జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. బొంబాయి హైకోర్టు తీర్పును ఓ సంవిధానంగా భావించాల్సిన అవసరం లేదని న్యాయమూర్తులు ఎంఎం సుందరేష్, ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం తెలిపింది.హైకోర్టు తీర్పుతో విడుదల అయిన వీరు బయటనే ఉండవచ్చునని ధర్మాసనం పేర్కొంది. వీరి నిర్దోషిత్వాన్ని సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసుకున్న పిటిషన్‌పై సుప్రీం కోర్టు స్పందించింది. నిందితులు తమ సమాధానం ఇవ్వాలోవాలని ఆదేశించింది. వారికి నోటీసులు వెలువరించారు. దోషులని పేర్కొనబడ్డ వారు నిర్దోషులు అయ్యారని , ఈ దశలో చట్ట వ్యవహారాల గురించి సొలిసిటర్ జనరల్ విజ్ఞప్తిపై స్పందించారు. ఈ విషయంలో ముంబై హైకోర్టు తీర్పుపై స్టే ఇస్తున్నట్లు , ఇది పరిగణనలోకి రాదని తెలిపారు.

## ఇండియన్స్‌కు జాబ్స్ ఇవ్వొద్దు



వాషింగ్టన్ : గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి భారీ టెక్ కంపెనీలు భారతీయులను నియమించుకోవడం ఆపి, అమెరికన్లపై దృష్టి పెట్టాలని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బలమైన సందేశం పం పారు. ఆయన బుధవారం వాషింగ్టన్ డీసీలో జ రిగిన ఏఐ సదస్సులో మాట్లాడుతూ ఈ వ్యాఖ్య లు చేశారు. టెక్ కంపెనీల గ్లోబలిస్ట్ మైండ్‌సెట్ ను ఆయన విమర్శించారు. చాలా మంది అమెరికన్లు తమను పట్టించుకోవడం లేదన్న భావన లో ఉన్నట్లు పేర్కొన్నారు. దేశంలో లభించిన స్వేచ్ఛను వాడుకొని చాలా టెక్ కంపెనీలు ఇత ర దేశాల్లో పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. తన పాలనలో ఆ రోజులు ముగిసిపోయాయని చెప్పారు. " మన దేశం లోని చాలా భారీ టెక్ కంపెనీలు చైనాలో కంపెనీలు నిర్మిస్తూ భారతీ య ఉద్యోగులను నియమించుకుంటూ ఐర్లాండ్‌ను అడ్డం పెట్టుకుని తక్కువ లాభాలు చూపు తూ స్వేచ్ఛను అనుభవించాయి. ఆ విషయం మీకు తెలుసు.అక్కడి ప్రజల అవకాశాలను ప ట్టించుకోవడం నిర్లక్ష్యం చేయడం వంటివి చేశారు. ట్రంప్ పాలనలో ఆ రోజులు ముగిసిపోతాయి. ఏఐ రేసులో విజయం సాధించాలంటే సిలికాన్ వ్యాలీలో సరికొత్త దేశ భక్తి అవసరం. ఇక్కడ ఉన్న టెక్నాలజీ కంపెనీలు మొత్తం అమెరికా కోసమే . దేశానికే మొదటి ప్రాధాన్యం ఇస్తూ పనిచేయాలి. మీరూ అది చేయాలి. అదే నేను కోరుతున్నాను. " అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ సదస్సులో ట్రంప్ మేథకు సంబంధించి మూడు కీలక ఆదేశాలపై సంతకాలు చేశారు. ఏఐకు ఉన్న ఆటంకాలను తొలగించడం, అభివృద్ధిని వేగవంతం చేయడం, ఇక ప్రభుత్వ నిధులు పొందుతున్న సంస్థల తయారు చేసే ఏఐ టూల్స్ రాజకీయంగా తటస్థ వైఖరితో ఉండేలా చూడటం వంటి అంశాలున్నాయి.

## ముసురేసిన నగరం

హైదరాబాద్ :ఉత్తర బంగాళాఖాతం మధ్య ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో భారీ వర్షాలు పడుతున్నాయి. గురువారంనాడు హైదరాబాద్‌లో రోజంతా ముసురు పట్టింది. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. శుక్రవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. గత వారం రోజులు నుంచి కురుస్తున్న వర్షాలకు రాష్ట్రం అతలాకుతలం కాగా, మరో రెండు రోజుల పాటు వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నా ఇప్పటికి ఆరు జిల్లాలో లోటు వర్షపాతం నమోదయినట్టు వాతావరణ శాఖ గణాంకాలు చెపుతున్నాయి.జూన్ 1వ తేదీ నుండి గురువారం (జూలై 24వ తేదీ) వరకు నమోదైన వర్షపాత గణాంకాల్లో రాష్ట్రంలోని మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జనగాం జిల్లాలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం కురిసినట్టు వాతావరణ కేంద్రం పేర్కొంది. కాగా, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో సాధారణం కంటే స్వల్పంగా అధిక వర్షపాతం నమోదైనట్టు వాతావరణ కేంద్రం తెలిపింది.

సత్యమేవ జయతే



## వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి..

## పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష



సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : సీజనల్ వ్యాధి లక్షణాలున్న ప్రతీ ఒక్కరికీ తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ దవాఖానను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయుష్ ఆసుపత్రిని, నూతనంగా నిర్మాణం జరుగుతున్న 100 పడకల ఆసుపత్రి పనులు, క్యాజువాలిటీని పరిశీలించి సూచనలు చేశారు. ఆసుపత్రి వెనుక సందు విస్తరించి అక్కడి నుంచి పేషెంట్ తరలింపు చర్యలు తీసుకోవాలన్నారు.

సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. తనిఖీలలో కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్ఎంవో డాక్టర్ విజయ్, నర్సింగ్ సూపరింటెండెంట్ జమున సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## రైతులకు సరిపడా ఎరువులు సిద్ధంగా

## ఉంచాలి : కలెక్టర్ పమేల సత్పతి



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులకు సరిపడా ఎరువులు సిద్ధంగా ఉంచాలని కరీంనగర్ కలెక్టర్ పమేల సత్పతి అధికారులను ఆదేశించారు. బుధవారం తిమ్మాపూర్ మండలంలోని అలుగునూర్ డివిజన్ లో గల ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు.

ముందస్తుగా అంచనా వేసి సిద్ధంగా ఉంచాలని అన్నారు.ఎక్కడ కూడా ఎరువుల కొరత వినిపించవద్దని చెప్పారు. నాణ్యమైన ఎరువులను ఉంచాలని, రైతులకు ప్రతి కొనుగోలుకు రిసిప్ట్ ఇవ్వాలని దుకాణదారులకు సూచించారు. రైతుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. అలాగే రికార్డులను పరిశీలించారు. కలెక్టర్ తో పాటు జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి సురేందర్, ఏఈవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా కారేపల్లి

## మోడల్ స్కూల్ సందర్శన



సత్యమేవ జయతే - ఖమ్మం ఖమ్మం : ఖమ్మం జిల్లా సింగరేణి మండల కేంద్రంలోని కారేపల్లి తెలంగాణ మోడల్ పాఠశాలను తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితారాణా గురువారం సందర్శించారు. ముందుగా పాఠశాల భవనాన్ని, తరగతి గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి పాఠశాల ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా టెన్త్, ఇంటర్మీడియట్ ఫలితాల గురించి, మధ్యాహ్న భోజన పథకంపై ఆరా తీశారు.ఆమె వెంట డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలాస్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) శ్రీజ, డిప్యూటీ డైరెక్టర్లు మదన్ మోహన్, డిడి రాజీవ్, డిప్యూటీ డైరెక్టర్ వెంకట నరసయ్య, వరంగల్ రీజనల్ డైరెక్టర్ (ఆర్జేడీ) సత్యనారాయణ రెడ్డి, ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ, ఏఎంఓ మంజరి, రామకృష్ణ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్, కేజీబీవీ ప్రత్యేక అధికారి జి.ఝాన్సీ సౌజన్య ఉన్నారు.

### ఎన్‌హెచ్ 565 బాధితులకు న్యాయం చేయాలి




సత్యమేవ జయతే - నీలగిరి నీలగిరి : జాతీయ రహదారి 565 నిర్మాణంలో నల్లగొండ పట్టణంలో పాట్లు, ఇండ్లు, భూములు కోల్పోతున్న బాధితులకు సరైన న్యాయం చేయాలని, మార్కెట్ విలువ ప్రకారంగా నష్ట పరిహారం చెల్లించాలని బాధితులు డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండ ప్రెస్ క్లబ్‌లో ఎన్‌హెచ్ 565 బైపాస్ మామిళ్లగూడ భూ బాధితులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పానగల్, ఆర్జాలబావి ప్రాంతాల్లో మార్కెట్ విలువ గజానికి రూ.21 వేలు ఉంటే రూ.10,500 ఇచ్చారన్నారు. కానీ మామిళ్లగూడెంలో మాత్రం మార్కెట్ విలువ అదే రూ.21 వేలుంటే కేవలం రూ.5 వేలు మాత్రమే ఇస్తున్నారని, ఇది ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామని చెప్పిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బాధితుల మధ్యలోనే బేదాలు చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రోడ్డు నిర్మాణంలో ఉన్న భూములన్నీ కోల్పోతున్నామని, వేరే ప్రాంతాల్లో భూములు కేటాయించాలని వారు కోరారు. పిల్లల చదువులు, పెళ్లిళ్ల కోసం దాచుకున్న ఒక్కగానొక్క భూమి పోతుంటే గుండె పగిలి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల హౌసింగ్ బోర్డులో ప్రభుత్వం నిర్వహించిన వేలం పాటలో గజం రూ.30 వేలకు అమ్ముడు పోయిందని, దానికి ఆనుకుని ఉన్న భూములు, తమకు మాకు మాత్రం రూ.5 వేలు ఎలా ఇస్తారని వారు ప్రశ్నించారు. వెంటనే మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బాధితులతో, కలెక్టర్, ఆర్డీఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి భూమి పరిహారం పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భూ బాధితులు రమాదేవి, హాస్య, ఖాజా మొయినుద్దీన్, కార్తీక్, లింగయ్య, జాన్‌రెడ్డి, సతీశ్ రెడ్డి, సౌందర్య, పుష్పలత పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో యూరియా కోసం రైతుల తిప్పలు..





సత్యమేవ జయతే - ఆదిలాబాద్ ఆదిలాబాద్ : రాష్ట్రంలో అన్నదాతలకు యూరియా కోసం తిప్పలు తప్పడం లేదు. ఓవైపు వర్షాలు పడుతున్నా రైతులు లైన్లలో నిల్చుంటున్నారు. తాజాగా ఆదిలాబాద్‌లో అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ సొసైటీ ముందు యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నారు. జిల్లాలో రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నడంతో రైతులు ఎరువుల కోసం విక్రయ కేంద్రాల వద్దకు పరుగులు తీస్తున్నారు.. గురువారం ఉదయం ఆదిలాబాద్ సొసైటీకి భారీ సంఖ్యలో రైతులు ఎరువుల కోసం వచ్చారు. 440 యూరియా సంచులు మాత్రమే పంపిణీ చేసిన అధికారులు మిగతా రైతులు మిగతా రైతులను ప్రైవేటు డీలర్ల వద్దకొనుగోలు చేయాలని సూచించారు. దీంతో రైతులు ప్రైవేట్ దుకాణం డీలర్ల వద్ద వెళ్లి కొనుగోలు చేశారు.

- వానలోనూ యూరియా యాతన

రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కోసం రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా కొరతను నివారించాలని డిమాండ్ చేస్తూ రోడ్డెక్కుతున్నారు. బుధవారం కురిసిన వర్షంలోనూ రైతులు పలుచోట్ల బారులుతీరారు. మంచిర్యాల కోటపల్లి మండల కేంద్రంలో యూరియా కోసం రైతులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా క్యూకట్టారు. కోటపల్లిలోని పీఏసీఎస్‌లోని యూనియా పంపిణీ కేంద్రానికి రైతులు బుధవారం ఉదయమే చేరుకున్నారు. వర్షంలో తడుస్తూ పడిగాపులు కాశారు. ఎకరానికి ఒక్క బస్తా మాత్రమే ఇవ్వడంతో రైతులు నిరాశకు గురయ్యారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఏజెన్సీలోని పొగుళ్లపల్లి సొసైటీ వద్ద వర్షాన్ని సైతం లెక్క చేయకుండా రైతులు గొడుగులు పట్టుకొని, కవర్లు వేసుకొని క్యూలో నిలబడ్డారు.

## థాంక్యూ రామన్న.. బాలింతలకు కేసీఆర్ కిట్ల పంపిణీ సందర్భంగా

## కిట్లను చూసి మురిసిపోతూ కేటీఆర్ కు థాంక్స్ చెప్పిన మహిళలు

సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ప్రతి ఏటా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతన్నారు. పేదింటి అడబిడ్డల కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలుచేసిన కేసీఆర్ కిట్ పథకాన్ని రేవంత్ సర్కారు అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని నిలిపివేయగా ఈ జన్మదిన వేడుకల సందర్భంగా కేటీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా బాలింతలకు కేసీఆర్ కిట్ల పథకానికి శ్రీకారం చుట్టారు. గిఫ్ట్ ఏ స్మైల్ భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో గురువారం 4910 కేసీఆర్ కిట్ల పంపిణీ చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

అధినేత ఆదేశాల మేరకు గురువారం కేటీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా చేపట్టిన కేసీఆర్ కిట్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. వాడవాడలా పార్టీ శ్రేణులు కేసీఆర్ కిట్లను ఇంటింటికీ వెళ్లి, పలు చోట్ల వేదికల ద్వారా పంపిణీ చేశారు. కేసీఆర్ కిట్లను చూసిన బాలింతలు మురిసిపోయారు. ప్రభుత్వం ఇవ్వకపోయినా మా రామన్న మా కోసం కిట్లను పంపాడంటూ సంబురపడ్డారు.

- కేటీఆర్‌కు స్పెషల్ థాంక్స్: సారిక, సుందర్యనగర్, సిరిసిల్ల

కేటీఆర్ సార్ కు స్పెషల్ థాంక్స్. గవర్నమెంట్ పట్టించుకోకపోయిన మా అన్న మా గురించి ఎప్పటికీ ఆలోచిస్తడు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేసీఆర్ కిట్ పథకం పెట్టారు. రేవంత్ రెడ్డి వచ్చాక కేసీఆర్ కిట్ ఇవ్వడం ఆపేశాడు. కరోనా టైంలో గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమాన్ని ప్రారంభించిన కేటీఆర్ ప్రతీ సంవత్సరం ఓ సేవా



కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రేవంత్ ప్రభుత్వం నిలిపివేసిన కేసీఆర్ కిట్ పథకాన్ని ఈ రోజు రామన్న బర్త్ డే సందర్భంగా మా అందరికీ కిట్స్ ఇవ్వడం సంతోషంగా ఉంది.

- ధన్యవాద్ కేటీఆర్ సాబ్: ఎండీ సమ్రీన్, గొల్లపల్లి

కేసీఆర్ సాబ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఫస్ట్ కాన్పులో కేసీఆర్ కిట్ పథకం ఇచ్చింద్రు. ఆ తరువాత రెండో కాన్పు సిరిసిల్ల గవర్నమెంట్ దవాఖాన్లనే అయ్యింది. కానీ కేసీఆర్ ప్రభుత్వం పోయి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా రావడంతో కేసీఆర్ కిట్ తీసేసినరని డాక్టర్లు చెప్పింద్రు. ఇప్పుడు కేటీఆర్ సార్ జన్మదినం సందర్భంగా నా కొడుకుకి కేసీఆర్ కిట్ ఇస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకులు వచ్చి కిట్ ఇచ్చారు. గరీబోళ్లకు ఎప్పుడూ అండగా ఉండే కేటీఆర్ సాబ్ కు ధన్యవాదాలు.

## దవాఖాన పరిసరాలలో స్వచ్ఛదనం-పచ్చదనం

## పాటించాలి : డాక్టర్ అప్పయ్య



సత్యమేవ జయతే - వరంగల్ రూరల్

వరంగల్ రూరల్ : దవాఖాన పరిసరాలలో స్వచ్ఛదనం- పచ్చదనం పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏ అప్పయ్య సూచించారు. గురువారం హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో ఫార్మసీ, డయాగ్నోస్టిక్ హబ్ కు పంపించే శాంపిల్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో చేపడుతున్న ఫీవర్ సర్వే, డ్రైడే కార్యక్రమ తీరును పరిశీలించారు. గ్రామంలో దోమలు, ఈగలు రాకుండా, తగు చర్యలు చేపట్టాలని సూచించారు. జబ్బు వచ్చినంక బాధపడే కంటే రాకుండా ఉండేందుకు ముందే జాగ్రత్త వహించడం, పరిశుభ్రత పాటించడం చాలా మంచిదని తెలిపారు. అనంతరం హాస్పిటల్ పరిసరాలలో వ్యర్థ మొక్కలను సిబ్బంది తో కలిసి తొలగించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మేఘన, హెచ్ఈవో వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్ వైజర్ కుమారస్వామి, జిపి సెక్రటరీ రవికుమార్, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నల్లగొండ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్ దుకాణదారులను హెచ్చరించారు. గురువారం కట్టంగూర్ మండల కేంద్రంలోని అధీకృత ఎరువుల దుకాణాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రసీదు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి పీఓఎస్ మిషన్ ఆన్‌లైన్ వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంఆర్పీ ధరలకే ఎరువులు విక్రయించడంతో పాటు పీఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే విక్రయాలను చేపట్టాలని సూచించారు.

ఎరువులు కొనుగోలు చేసిన సమయంలో రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలన్నారు. ప్రతి దుకాణంలో స్టాక్ వివరాలు, ధరల పట్టికను బోర్డులో పొందుపర్చాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వ్యవసాయ అధికారులు, దుకాణదారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం సబ్సిడీపై నాణ్యమైన ఎరువులను అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి గిరి ప్రసాద్, ఏఈఓలు, దుకాణదారులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవిష్యత్తు ఆశాకిరణం కేటీఆర్ : ఎమ్మెల్యే కొనింటి మానిక్ రావు




సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణకు భవిష్యత్తు ఆశా కిరణం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మానిక్ రావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలసి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ బ్రాండ్‌ని విశ్వావ్యాప్తం చేసిన కేటీఆర్ భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకొని ప్రజలు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, పీఏసీఎస్ చైర్మన్ మచ్చేందర్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి మోహన్, మాజీ పట్టణ అధ్యక్షుడు మోహిద్దీన్, మాజీ కేతకీ ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు రాకేష్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు హీరు రాథోడ్, బీసీ సెల్ అధ్యక్షుడు అమిత్ కుమార్, మాజీ కోహిర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రవి కిరణ్, మాజీ మొగుడంపల్లి మండల ఫోరం అధ్యక్షుడు సురేష్, మాజీ సర్పంచ్‌లు చిన్న రెడ్డి, అబ్రహం, విజయ్, జగదీష్, నాయకులు పర్వేజ్ పటేల్, సాయిద్, శంకర్, వీర్ శెట్టి, చంద్ర కాంత్ రెడ్డి, రాథోడ్, భీమ్ రావు నాయక్, అభిషేక్ రెడ్డి, బీఆర్ఎస్వీనాయకులు పర్శురామ్, అశోక్ రెడ్డి, ఫయాజ్,లావణ్ సందీప్, ప్రవీణ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

### ఏపీ అధికారుల దౌర్జన్యం.. అనుమతులు లేకుండానే సాగర్ కుడి కాలువకు నీటి విడుదల



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : కేంద్రంలో బీజేపీ సర్కార్ అండతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లుగా వ్యవహరిస్తున్నది. శ్రీశైలం పూర్తిస్థాయిలో నిండకముందే పోతిరెడ్డిపాడు నుంచి నీటి తరలింపును ప్రారంభించిన ఏపీ సర్కార్.. తాజాగా నాగార్జున సాగర్ విషయంలోనే అలాగే వ్యవహరిస్తున్నది. చెప్పాపెట్టకుండా సాగర్ కుడి కాలువ నుంచి నీటిని విడుదల చేసుకున్నది. కేఆర్ఎంబీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా బుధవారం సాయంత్రం నుంచి నీటిని అక్రమంగా తరలిస్తున్నది. ఏపీ అక్రమ తరలింపుపై తెలంగాణ నాగార్జున సాగర్ ప్రాజెక్టు అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ అధికారుల తీరుపై కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశారు. కుడి కాలువకు నీడి విడుదల విషయంలో ఏపీ అధికారులు కేఆర్ఎంబీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని, సమాచారం ఇవ్వకుండానే బుధవారం సాయంత్రం నీటిని విడుదల చేశారని ఎన్ఎస్పీ ఎస్పీ మల్లికార్జున రావు అన్నారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ.




సత్యమేవ జయతే/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం సిరిపుర గ్రామంలో లైయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో దాత జలతర్ యాదయ్య సహకారంతో రూ,10 వేల విలువగల చీరలను మహిళలు, వృద్ధ మహిళలకు గురువారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్ మాట్లాడారు. శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతి అమావాస్యకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సభ్యుల సహకారంతో నిరుపేద మహిళలకు చీరలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు అందోల్ పోచయ్య, సురేష్ అశోక్ భాషయ్య నర్సింలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీ భూములను పరిరక్షించండి



సత్యమేవ జయతే - హనుమకొండ హనుమకొండ : కాకతీయ యూనివర్సిటీ భూములను పరిరక్షించాలని ఇందులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించవద్దని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.కాకతీయ యూనివర్సిటీలో పబ్లిక్ హియరింగ్‌కు వచ్చిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి కాకతీయ యూనివర్సిటీ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఫ్డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, డీఎస్ఏ రాష్ట్ర కో- కన్వీనర్ మున్నా గణేష్, ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, ఎస్ఎస్యూ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్, బీఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షుడు కమ్మర్పల్లి శివ, ఏఐడిఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్, బైరపాక ప్రశాంత్ మాట్లాడుతూ 1976లో ఏర్పడిన కాకతీయ యూనివర్సిటీకీ అప్పటి రెవెన్యూ అధికారులు 720 ఎకరాలను ప్రతిపాదించగా యూనివర్సిటీకి కేవలం 670 ఎకరాలను మాత్రమే అప్పగించారని, ఈ 670ఎకరాలలో ప్రభుత్వ అవసరాలకు 72 ఎకరాలను తీసుకుందన్నారు.ఇతరుల ఆధీనంలో 40 నుంచి 50 ఎకరాల వరకు కబ్జాలకు గురైందని, ప్రస్తుతం యూనివర్సిటీ మధ్యలో నుంచి వెళ్లిన కాకతీయ కెనాల్ పరిసర ప్రాంతాలు యూనివర్సిటీ అవసరాలైన భవనాలు, ఇతర అవసరాలకు అనుకూలంగా లేవన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇతర ప్రభుత్వ భూములలో నిర్మించాలని, విజిలెన్స్ అధికారులు చేపట్టిన సర్వే రిపోర్టును రిలీజ్ చేసి, యూనివర్సిటీకీ హద్దులు నిర్వహించి చుట్టు ప్రహరీగోడ నిర్మించాలన్నారు.యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులను భర్తీ చేయాలని, యూనివర్సిటీలో ఉన్న ఎస్ఎఫ్సీ కోర్సులను రెగ్యులర్ చేయాలన్నారు. యూనివర్సిటీలో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతిని కల్పించాలని, యూనివర్సిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.500 కోట్ల నిధులు కేటాయించాలని, విద్యార్థులకు సరిపడా నూతన హాస్టల్స్ నిర్మించాలని విన్నవించారు. ఏఐఎఫ్డిఎస్ నాయకులు పోలబోయిన రాజు, డీఎస్ఏ జిల్లా కన్వీనర్ ఉప్పల శివ ఉన్నారు.

# ఈ - పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు వేతనాలు మంజూరు చేయాలి



సత్యమేవ జయతే - నాగర్‌కర్నూల్

నాగర్‌కర్నూల్ : నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 50 మంది ఈ- పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు మూడు నెలల వేతనాలు చెల్లించాలని ఈ -పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాలుకు జిల్లా ఈ -పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ.. మూడు నెలల నుండి వేతనాలు అందరికి పోవడంతో కుటుంబ పోషణ భారంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వం ప్రతి నెల ఉద్యోగులకు వేతనాల అందజేస్తున్నామని పేర్కొంటున్నారు. కానీ, మాలాంటి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు సకాలంలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా స్థాయి అధికారులు మా వినతిని పరిశీలించి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేసి మా కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈ - కంప్యూటర్ ఆపరేటర్లు హసన్, స్వప్న, రాము, సురేష్ వివిధ మండలాల ఉద్యోగులు ఉన్నారు.

# భారీ బందోబస్తు నడుమ లతీఫ్‌సాబ్ ఘాట్‌రోడ్డు పనులు ప్రారంభం



సత్యమేవ జయతే - నీలగిరి నీలగిరి : నల్లగొండ పట్టణంలోని లతీఫ్‌సాబ్ ఘాట్‌రోడ్డు పనులను అధికారులు గురువారం భారీ బందోబస్తు నడుమ ప్రారంభించారు. లతీఫ్‌సాబ్ దర్గాకు, బ్రహ్మంగారి గుట్ట ప్రాంతాలకు మునుగోడు బైపాస్ 3 కిలోమీటర్ల దూరం ఘాట్ రోడ్డు నిర్మాణానికి రూ.149 కోట్లు కేటాయించారు. ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన భూమిలో నిర్మాణం చేయాల్సి ఉంది. కానీ ఇందుకు సంబంధించి ఆర్అండ్‌బీ అధికారులు ఎలాంటి అనుమతులు లేకుండానే టెండర్ల పూర్తి చేశారు. దీంతో ఆగ్రహించిన పట్టణంలోని పలు ముస్లిం సంఘాలు నిరసనలు తెలిపి, ఫిర్యాదులు చేశాయి.

తాము ఏలాంటి అనుమతులు ఇవ్వలేదని, వక్ఫ్ బోర్డు భూముల్లో ఎలాంటి రోడ్ల నిర్మాణం చేయొద్దని, అందుకు తాము ఎన్టీసీ ఇవ్వలేమంటూ వక్ఫ్‌బోర్డు సీఈఓ ఆర్అండ్‌బీ అధికారులకు లేఖలు రాశారు. కాగా వక్ఫ్‌బోర్డు సీఈఓ లేఖలు రాసిన 15 రోజుల అనంతరం పనులను ప్రారంభించారు. అయితే ఎలాంటి ఆందోళనలు జరుగకుండా ఉండేందుకు పోలీస్ యంత్రాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. నల్లగొండ పట్టణంలోని ముగ్గురు సీఐలు, నలుగురు ఎస్ఐలు, ఏఎస్ఐ, మరో పది మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి పనులు జరుగుతున్నంత సేపు గస్తీ కాశారు.



# మొక్కలు నాటే సంస్కృతిని చిన్న నాటి నుండే అలవర్చుకోవాలి

సత్యమేవ జయతే - గజ్వేల్ అజ్వేల్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల పరిధిలోని అక్కారం ప్రాథమిక పాఠశాలలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్, హరితసేలో భాగంగా హరితసేన జిల్లా ఇంచార్జ్ చెప్యాల రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి 50 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హరిత సేన జిల్లా ఇన్ చార్జి చెప్యాల రాజేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రజా నాయకుగె, తెలంగాణ యువ కెరటం మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటడం చాలా ఆనందంగా ఉందన్నారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కేసీఆర్ హరితహారం చేపట్టి కొట్లాది మొక్కలు నాటడం వల్ల తెలంగాణలో పచ్చదనం శాతం పెరిగిందన్నారు.

విద్యార్థులు మొక్కలు నాటే సంస్కృతిని చిన్న నాటి నుండే అలవర్చుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటి



ప్రకృతిని కాపాడడంలో మన వంతు మనం పాత్ర పోషించాలన్నారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన ఇలాంటి కార్యక్రమంతో కోట్లాది మొక్కలు నాటి ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తున్మ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బాలచంద్రం, రాజు, గజ్వేల్ నియోజకవర్గం ఇన్ చార్జి అనిల్ మొగిలి, గజ్వేల్ మండల హరితసేన ఇంచార్జి రాచకొండ మహేష్, నాయకులు రమేష్ రెడ్డి, నరేష్, పంజా నరసింహులు, గొల్ల వెంకటేష్ పాల్గొన్నారు.

# తెలంగాణలో మరో ఐదురోజులు వానలు..

## హెచ్చరించిన వాతావరణశాఖ



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణలో ఈ నెల 29 వరకు వర్షాలు కొనసాగుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గురువారం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది.
ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లోనూ భారీ వర్షాలుపడే సూచనలున్నాయని చెప్పింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది.

## ఆధ్యాత్మిక భజన ప్రదర్శనకు వండర్ బుక్ ఆఫ్ రికార్డు

**- 10 జిల్లాలకు చెందిన 1000 మంది కళాకారులు, 10 గంటల ప్రదర్శన**



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : కరీంనగర్ నగరంలోని కళాభారతిలో ప్రవీణ్ సల్వాజి మ్యూజికల్ గ్రూప్, సల్వాజి ఈవెంట్స్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్, కళారవళి సోషియో కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక భజన ప్రదర్శనకు వండర్ బుక్ ఆఫ్ రికార్డు దక్కింది. ఉమ్మడి పది జిల్లాలకు చెందిన 1000 మంది కళాకారులు 10 గంటల పాటు నిర్విరామంగా భజనలు చేసి రికార్డు కైవసం చేసుకున్నారు.
ఈ మేరకు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ ఇండియా ప్రతినిధి బింగి నరేందర్ గౌడ్, డాక్టర్ వేణుకుమార్ రికార్డులో పేరు నమోదైనట్లు ప్రకటించి ధృవ పత్రాన్ని, జ్ఞాపికను నిర్వాహకులకు అందజేశారు. ఉదయం ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి హాజరయ్యారు. ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ సల్వాజి మ్యూజికల్ గ్రూప్ ఫౌండర్ సల్వాజి ప్రవీణ్, కళారవళి సోషియో కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ విష్ణుదాసు గోపాల్ రావు, రఘుకుల తిలక పాట సృష్టికర్త కొండల స్వామి తదితర పాల్గొన్నారు.

## మహిళా కౌలు రైతు ఆవేదనపై నమస్తే కథనం.. ఆర్థిక సాయం అందజేసిన కేటీఆర్



సత్యమేవ జయతే - వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : పుస్తెలతాడు తాకట్టుపెట్టి పెట్టుబడి పెడితే వేసిన పంట ఎండిపోయి నష్టపోగా. మాజీ మంత్రి కేటీఆర్ స్పందించి ఆర్థిక సాయం చేసి పెద్ద మనసు చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని గంధంపల్లికి చెందిన మహిళ కౌలు రైతు నాయిని నాగమణి ఆరెకరాలు కౌలుకు తీసుకొని మొక్కజొన్న సాగు చేసింది. వేసిన మక్క పంట సరిగ్గా పెరగకపోవడం, పెరిగిన కొద్ది పంట ఎండిపోవడంతో ఆవేదన చెందిన మహిళా రైతు పంట చేనులో కూర్చుని బోరున విలపించింది.
అప్పు తెచ్చి పెట్టుబడి పెడితే.. నకిలీ విత్తనాలు ఇచ్చి మోసం చేశారని.. అప్పు ఎలా తీర్చాలని, తమను ఆదుకోకుంటే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడమే..శరణ్యమని పంట చేన్లో కూర్చుని ఏడ్చింది.
ఈ ఘటనపై ఈనెల 23న 'పెట్టుబడికి పుస్తెలతాడు తాకట్టు' అనే కథనాన్ని నమస్తే తెలంగాణ ప్రచురించడంతో ఈ విషయంపై మాజీమంత్రి కేటీఆర్ ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, మండల అధ్యక్షుడు తాతా గణేష్ ద్వారా విషయంపై ఆరా తీశారు. రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని ఆదేశించడంతో రూ.50వేల ఆర్థిక సహాయాన్ని కౌలు రైతు కుటుంబానికి అందించారు. అయితే పుట్టినరోజు వేళ మహిళా రైతును ఆదుకున్న కేటీఆర్ పెద్ద మనసును పలువురు అభినందించారు.

# అమలుచేయని కులగణన ఆదర్శమా!

**- ప్రభుత్వ హడావుడిపై విమర్శలు**

**- గణాంకాలు.. నివేదికలన్నీ గోప్యం**

**- సర్వే చెల్లబోదని తేల్చిచెప్పిన కేంద్రం**

**- ఆర్డినెన్స్‌పై గవర్నర్‌దీ అదే తీరు**

**- అయినా ఆదర్శమంటూ ప్రగల్భాలు**

**- నేటితో ముగియనున్న హైకోర్టు విధించిన గడువు**

**- గతంలోనూ ఢిల్లీలో ధర్నా పేరిట కాంగ్రెస్ పార్టీ హడావుడి**



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంపు అంశం ఇంకా కాగితాలపైనే ఉన్నది. కార్యారూపమే దాల్చలేదు. అమల్లోకి వస్తాయా? రావా? అనేదానిపై సందిగ్ధత నెలకొన్నది. రాష్ట్రాలు చేపట్టే కుల సర్వేలు చెల్లబోవని కేంద్రం తేల్చిచెప్పింది. బిల్లుల ఆమోదానికీ కొర్రీలు పెడుతున్నది. ఆర్డినెన్స్ తీసుకొచ్చేందుకు గవర్నర్‌కు ప్రతిపాదనలు పంపినా అదీ ఎటూ తేలలేదు. కానీ, కాంగ్రెస్ మాత్రం అమలవుతున్నట్టుగానే భ్రమలు కల్పిస్తున్నది. తప్పుల తడకగా నిర్వహించిన కులగణననే దేశానికి ఆదర్శమంటూ ప్రచారం మొదలుపెట్టింది. ఢిల్లీ వేదికగా కులగణన అంశంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చేందుకు సిద్ధమైంది. కాంగ్రెస్ తీరుపై బీసీ సంఘాలు, మేధావులు, రాజకీయ పార్టీల నుంచి తీవ్ర విమర్శలొస్తున్నాయి.
- అంతా అడ్డదిడ్డం.. తప్పుల తడక!
కులగణన, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీలకు ప్రస్తుతం ఉన్న 23% రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామనేది కాంగ్రెస్ ఎన్నికల హామీ. అయితే, వీటిని అమల్లోకి తెచ్చే విషయంలో, బీసీ జనాభా గణాంకాలు తేల్చే విషయంలో రాష్ట్ర ప్రభు త్వం అనుసరించిన లోపభూయిష్ట విధానాలతో రిజర్వేషన్ల అంశమే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారిందనే విమర్శలొస్తున్నాయి. బీసీ జనాభా గణనకు పాటించాల్సిన నిబంధనలన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వం తిలోదకాలిచ్చింది. ఒకసారి బీసీ కమిషన్‌కు, మరోసారి ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ సర్వే నిర్వహిస్తుందని జీవోలు విడుదల చేసింది. హైకోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చిన తరువాత కానీ డెడికేటెడ్ కమిషన్‌ను ఏ ర్పాటుచేయలేదు.
ఇంటింటి సర్వేను సమగ్రం గా నిర్వహించలేదు. ఆ గణాంకాలనూ ప్రభు త్వం బహిర్గతపరచలేదు. క్యాటగిరీల వారీగా వివరాలను స్థూలంగానైనా ప్రకటించలేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ వర్గాల గణాంకాలను జిల్లాల వారీగా బహిర్గతం చేయలేదు. రాష్ట్ర స్థాయి గణాంకాలను మాత్రమే అసెంబ్లీలో వెల్లడించింది. ఆ గణాంకాలపై విమర్శలు రావడంతో మరోసారి 2025 ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రీ సర్వే నిర్వహించింది. ఆయా గణాంకాలను డెడికేటెడ్ కమిషన్‌కు అందజేసి, తదనుగుణంగా నివేదికలను తెప్పించుకుని, బీసీలకు విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో 42% రిజర్వేషన్లను కల్పిస్తూ ప్రభు త్వం గత అసెంబ్లీ సమావేశాల్లో రెండు బిల్లులను ప్రవేశపెట్టింది. బిల్ నంబర్ 3 ద్వారా విద్య, ఉపాధి రంగాల్లో, బిల్ నంబర్ 4 ద్వారా రాజకీయ రిజర్వేషన్లను పెంచుతున్న ట్టు ప్రకటించింది.
వాస్తవానికి విద్య, ఉద్యోగ రిజర్వేషన్లకు సంబంధించి బీసీ కమిషన్ నివేదిక, రాజకీయ రిజర్వేషన్లకు సంబంధించి డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా బిల్లులను రూపొందించాల్సి ఉన్నది. కానీ, అన్ని రిజర్వేషన్లకు డెడికేటెడ్ కమిషన్ నివేదికనే ప్రాతిపదికగా తీసుకోవడం రాష్ట్ర ప్రభుత్వ అనుసరించిన లోపభూయిష్టమైన విధానాలకు అద్దం పడుతున్నది. ఆ బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపింది. ఈ నేపథ్యంలో రాష్ట్రాలు నిర్వహించే సర్వేలు, సంబంధించిన గణాంకాలకు సాధికారత ఉండబోదని కేంద్రం ప్రకటించింది. ఇప్పటికీ వాటిని ఆమోదించలేదు. ఆ బిల్లులు అక్కడ ఉండగానే ఆర్డినెన్స్ ద్వారా అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. క్యాబినెట్‌లో ఆమోదించి ప్రతిపాదనలను గవర్నర్‌కు పంపించింది. గవర్నర్ సైతం వాటిని కోల్డ్ స్టోరేజీలో పెట్టినట్టు తెలుస్తున్నది. దీంతో 42% రిజర్వేషన్ల అమలుపై సందిగ్ధత నెలకొన్నది.
- అప్పుడు ధర్నా.. ఇప్పుడు ప్రజంటేషన్!
బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ పార్టీ రోజుకో డ్రామాకు తెరలేపుతున్నది. బీసీ బిల్లు ల ఆమోదానికి అవసరమైన న్యాయపరమైన ప్రక్రియను చేపట్టలేదు. కానీ, ఆ బిల్లులను కేంద్రం ఆమోదించి 9వ షెడ్యూల్ చేర్చాలని డిమాండ్ చేస్తున్నది. అనుకూల బీసీ సంఘాలను వెంటపెట్టుకుని పోయి మరీ ఢిల్లీలో గత మార్చిలో ధర్నా చేసింది. మళ్లీ మూడు నెలల వరకు ఆ ఊసెత్తలేదు. బిల్లుల ఆమోదానికి ఎలాంటి చర్యలూ చేపట్టలేదు. తాజాగా ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లను అమలుచేయాలని రాష్ట్ర క్యాబినెట్‌లో నిర్ణయించింది. ప్రస్తుతం గవర్నర్ వద్ద ఆర్డినెన్స్ ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయి. కానీ, కాంగ్రెస్ సర్కారు మళ్లీ ఢిల్లీలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ అంటూ హడావుడి ప్రారంభించింది. కులగణనలో దేశానికి తెలంగాణ ఆదర్శమంటూ ప్రచారానికి దిగింది. కాంగ్రెస్ తీరును బీసీ మేధావులు విమర్శిస్తున్నారు. రాజకీయం తప్ప, అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌లో ఏ కోశాన లేదని మండిపడుతున్నారు.
- రేపటితో ముగియనున్న కోర్టు గడువు
స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ల ఖరారుకు ప్రభుత్వానికి హైకోర్టు విధించిన గడువు శుక్రవారంతో ముగియనున్నది. సెప్టెంబర్ 30 నాటికి మొత్తంగా ఎన్నికల ప్రక్రియనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు గత నెల 25న ఉత్తర్వులు జారీ చేసింది. పాలకవర్గాల గడువు ముగిసిన తరువాత కూడా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదంటూ నల్లగొండ, నిర్మల్, జనగామ, కరీంనగర్ జిల్లాలకు చెందిన పలువురు తాజా మాజీ సర్పంచులు హైకోర్టులో ఆరు పిటిషన్లను దాఖలు చేశారు. వాటిపై హైకోర్టు విచారణ చేపట్టి గత నెల తీర్పును వెలువరించింది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలను రాష్ట్ర ప్రభుత్వం 30 రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించింది.
పంచాయతీల గ్రామ వార్డుల విభజన, సర్పంచులు, వార్డు సభ్యుల రిజర్వేషన్ల వర్గీకరణ వంటివి పూర్తి చేయాలని స్పష్టంచేసింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆ వివరాలను అందుకున్న 60 రోజుల్లోగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి సైతం హైకోర్టు స్పష్టమైన ఉత్తర్వులు జారీచేసింది. మొత్తంగా ఎన్నికల ప్రక్రియను సెప్టెంబర్ 30 నాటికి పూర్తి చేయాలని హైకోర్టు ఎనిమిది పేజీల తీర్పును వెలువరించింది. అంతేకాదు, ప్రతిసారీ వాయిదా కోరడమేమిటని ఈసందర్భంగానే రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు మొట్టికాయలు వేసిం ది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ల ఖరారు చేయడమే తమ ముందున్న అంశమని, 30 రోజుల గడువు కావాలని ప్రభు త్వం ఆ సందర్భంగా హైకోర్టును కోరింది. ఆ మేరకు కోర్టుకు తుది గడువు విధించింది. శుక్రవారంతో అది ముగియనున్నది. దీంతో ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది.

# మల్లాపూర్ బాలికల గురుకుల విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి లక్ష్మణ్ కుమార్

**- విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన మంత్రి**



సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని మల్లాపూర్ లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల విద్యాలయాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయంలో మౌలిక వసతులు గురించి అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన వసతుల గురించి తెలుసుకోవడానికి డైనింగ్ హాల్ ను ఆయన సందర్శించారు.
అనంతరం విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులతో మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడారు. పాఠశాలలో వసతులు, భోజనం,టాయిలెట్లు వంటి తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని, భోజన నాణ్యతగా ఉండాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఎక్కడ రాజీ పడవద్దు అని ఆయన సూచించారు. పాఠశాలలో నీటి సమస్య ఉందని బోధన సిబ్బంది ఆయన దృష్టికి తీసుకురాగా బోర్వెల్ వేయిస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు.
ప్రస్తుత వర్షాకాలంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నెలలో రెండుసార్లు వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని జరిగిందని లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా వివరించారు. ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్యను అనుసరించి డైనింగ్ హాల్ సౌలభ్యంగా లేదని బోధన సిబ్బంది ఆయన దృష్టికి తీసుకెళ్గా వీలైంత త్వరగా సమస్యను పరిష్కరిస్తానని పరిష్కరిస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

# జట్టు స్ఫూర్తితో ఏదైనా సాధించవచ్చు




**- జీఎం షాలెం రాజు**

సత్యమేవ జయతే - ఖమ్మం

ఖమ్మం : జట్టు స్ఫూర్తితో ఏదైనా సాధించవచ్చని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు అన్నారు. కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సిఓఏ క్లబ్ నందు బుధవారం రాత్రి వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యుపిఎస్ %ఃం జిఎ) వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాలెం రాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికుల్లో టీమ్ స్పిరిట్ పెంపొందించేందుకు క్రీడలు ఎంతో దోహద పడుతాయన్నారు. ఈ టీమ్ స్పిరిట్‌తో బొగ్గు ఉత్పత్తి, రక్షణలో కూడా మెరుగుదల ఉంటున్నారు. డిపార్ట్‌మెంటల్ క్రీడలను పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించినందుకు సంబంధిత అధికారులను అలాగే డబ్ల్యుపిఎస్ %ఃం జిఎ సభ్యులను జీఎం అభినందించారు.
అనంతరం కోల్ ఇండియాలో బాడీ బిల్డింగ్ విభాగంలో పాల్గొని గోల్డ్ మెడల్స్ సాధించి మిస్టర్ కోల్ ఇండియాగా ఎంపికైన ఎం.రామకృష్ణ, అసిస్టెంట్ చైర్మన్, జేవీఆర్ ఓ.సి.%××%, అలాగే ఈ.సుష్మా రాణి, జూనియర్ అసిస్టెంట్, ఎస్టేట్ డిపార్ట్‌మెంట్ 100 మీటర్స్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్ పోటీల్లో సిల్వర్ మెడల్స్ అలాగే 4ఠ100 రిలే పోటీల్లో కాంస్య మెడల్ కలిపి మొత్తం 4 మెడల్స్ సాధించినందుకు, అలాగే పబ్లిక్ సెక్టార్ నందు అథ్లెటిక్ విభాగంలో పాల్గొన్నందుకు వి.పవన్ కుమార్ ను శాలువాతో సత్కరించి చెక్కులను అందించారు.

# అత్యుత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలి..




## విద్యాశాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సత్యమేవ జయతే – కరీంనగర్

కరీంనగర్ : జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కావాల్సిన వసతులు, సదుపాయాలు కల్పిస్తున్నామని, జిల్లా యంత్రాంగం తరఫున ఎలాంటి సహకారమైనా అందిస్తామని, ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాల సాధించేలా కృషి చేయాలని కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం విద్యాశాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు వయసుకు మించిన బ్యాగుల భారం మోస్తున్నారని, గంగాధర మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న విధానం ద్వారా బ్యాగుల బరువు తగ్గించాలని సూచించారు.

పాఠశాలలో ఖాళీగా ఉన్న అన్ని గదులను ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న గదుల్లో డైనింగ్ హాల్, గ్రంథాలయం, కంప్యూటర్ గది, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ గది, సైన్స్ ప్రయోగశాల వంటివి ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రాలు, భవిత కేంద్రాలకు అదనంగా ఉన్న తరగతి గదులు కేటాయించాలని సూచించారు. జిల్లాలో విద్యా శాఖలో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల ద్వారా ప్రతీ విద్యార్థి విభిన్న రంగాల్లో రాణించేలా చూడాలని తెలిపారు. స్నేహిత, మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను నియమించాలని, ఇంగ్లీష్ క్లబ్ ప్రతీ స్కూల్లోనూ అమలు చేయాలని అన్నారు.

ప్రతీ పాఠశాలను సందర్శించి ల్యాబ్ తీరు పరిశీలించాలని జిల్లా సైన్స్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో విటమిన్ గార్డెన్ లపై దృష్టి పెట్టాలని అన్నారు. తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేస్తూ పిల్లల ప్రగతిని వారికి తెలియజేయాలని, బుధవారం బోధన కార్యక్రమం ద్వారా విద్యార్థులను చదివించాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఓపెన్ స్కూళ్లలో అడ్మిషన్లు పెంచాలని సూచించారు. ముఖ గుర్తింపు హాజరు శాతం పెంచాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కురి శ్రీనివాస్, ఆంజనేయులు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.



# 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు గారు మరియు ఎమ్మెల్యే టీ ఆర్ ఆర్..





.సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ జిల్లా గురువారం పరిగి మున్సిపల్ లోని తుంకులగడ్డలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి %ఃౚ% రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు,పరిగి ఎమ్మెల్యే %ఃౚ% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు కలిసి శంకుస్థాపన.చేశారు.

ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేరుస్తుందని తెలిపారు అదేవిధంగా పరిగి నియోజకవర్గంలో ఇప్పటివరకు ఇందిరమ్మ దశలో ఉన్నాయని అదే విధంగా రేషన్ కార్డులు మరియు రైతు భరోస లాంటి పథకాలను అందిస్తున్నామని తెలిపారు.

అదేవిధంగా వారికి నేర్చుకోండి సాగునీరు గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి దృష్టికి తీసుకొని వెళ్ళాలని జిల్లా ఇన్చార్జ్ మంత్రిగా మీరు కూడా సహకరించాలని తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ....

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు వేర్వేరు చోట్ల విద్యా బోధన వల్ల ఈ వ్యవస్థ మమ్మల్ని దూరం పెడుతుందన్న భావన విద్యార్థుల్లో కలిగే ప్రమాదం ఉంది.అలాంటి భావన సమాజానికి, దేశానికి మంచిది కాదు అనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పాతిక ఎకరాల్లో ఒకే క్యాంపస్‌లో అందరూ కలిసిమెలిసి ఒక సోదర భావంతో చదువుకుని రాణించాలన్న సంకల్పంతో ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మించాలని,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యనందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.అద్భుతమైన మేధస్సుతో సమాజానికి మానవ వనరులను అందించాలన్నదే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఉద్దేశమన్నారు.విద్యతో పాటు స్కిల్ డెవలప్మెంట్ పై మన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతుందని అన్నారు. ప్రైవేట్ సెక్టారు లో ఎలాంటి వసతులు ఉన్నాయో, అలాంటి వసతులు మన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉంటాయని అన్నారు.ఈ పాఠశాల్లో ఇంగ్లీష్ మీడియంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంతో పాటు విద్యార్థులకు క్రికెట్, ఫుట్బాల్ అవుట్ డోర్, ఇండోర్ ఆటలకు సంబంధించి క్రీడా ప్రాంగణాలు ఉండేలా దాదాపు 25 ఎకరాల్లో డిజైన్ చేశామని వివరించారు.స్టూడెంట్స్తో పాటు టీచింగ్ స్టాఫ్ ఉండేలా వసతి గృహాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.ఈ స్కూళు దేశానికి రోల్ మోడల్ గా నిలువనున్నాయన్నారు.

- ఏ మ్మెల్యే టీ ఆర్ ఆర్ మాకు సుపరిచితుడు.
- నియోజకవర్గాని మాకంటే మంచిగా పనిచేసే నాయకుడు ఎమ్మెల్యే
- పరిగి నియోజకవర్గానికి అభివృద్ధి ఎక్కువ ఇందిరమ్మ ఇండ్లు కావాలని, నిధులు కావాలని అభివృద్ధి పనుల కోసం తపించే పని చేసే నాయకుడు ఎమ్మెల్యే టీ ఆర్ ఆర్ అని తెలిపారు
- చదువులకు కులం మతం పేదరికం లాంటివి అడ్డు కావు అని కష్టపడి పనిచేస్తే అందరూ ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు.
- ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉండాలి అని సంకల్పిస్తూ ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణాలు 200 కోట్ల తో చేపడుతున్నామని తెలిపారు.
- ఎమ్మెల్యే గారి తపన ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు అందించాలని లక్ష్యంతో గత ప్రభుత్వంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాటం చేశారని ఇప్పుడు ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గారిపై మరియు ఆర్థిక శాఖ మంత్రులపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రాజెక్టుల సాధనకోసం పనిచేస్తున్నారని తెలిపారు..
- రామ్మోహన్ రెడ్డి గారు పరిగి నియోజకవర్గ ప్రజలకు సాగునీరు అందించాలని లక్ష్యానికి నేను కూడా తోడుగా ఉంటూ అతి త్వరలో ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వే పనుల కోసం %+శీ% విడుదల చేస్తామని త్వరలో ప్రభుత్వం రంగా రెడ్డి జిల్లాకు పరిగి నియోజకవర్గానికి సాగునీరు అందించే లక్ష్యంగా ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామని తెలిపారు.
- విద్యార్థులు ఆకాశమే హద్దుగా చదివి ఉన్నత స్థాయికి ఎదగడానికి జీవిత లక్ష్యంగా పెట్టుకొని పని చేయాలని తెలిపారు..
- ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు, ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు, 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా వేశామని, రుణమాఫీ చేశామని, ఇలాంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.
- ఈ కార్యక్రమంలో కలెక్టర్ , ఎస్ పి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉపాధి మార్గదర్శకుడు కేటీఆర్.

**మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్.**

**ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు**

**పార్టీ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు.**

**జన్మదిన వేడుకలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన బీఆర్ ఎస్ పార్టీ శ్రేణులు.**



సత్యమేవ జయతే జులై 24: టేక్మాల్:స్వరాష్ట్రంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంతో పాటు ఉపాధి రంగానికి మార్గదర్శకులుగా నిలిచిన గొప్ప మేధావి, ఉపాధి సృష్టికర్త మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కొనియాడారు. గురువారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలో బోడ్మట్ పల్లి లో నిర్వహించిన మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలో పాల్గొని పార్టీ కార్యకర్తలు పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ జన్మదిన సంబరాలను ఘనంగా జరుపుకోన్నారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ యువత ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండేదని, స్వరాష్ట్రం సాధించుకున్న అనంతరం, మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో మాజీ మంత్రి కేటీఆర్ ఎన్నో పరిశ్రమలకు పురుడు పోసి వేలాది మంది యువతకు ఉపాధిని కల్పించిన ఘనుడని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దేశంలోనే హైదరాబాద్ ఐటీ రంగంలో మొదటి స్థానంలో నిలిచిందంటే అందుకు ప్రధానకారకులు కేటీఆర్ అనే విషయం ప్రతి ఐటీ నిపుణుడికి తెలుసని చెప్పారు. పార్టీ శ్రేణులను సైతం ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ఎండగడుతూ ప్రజల పక్షాన నిలుస్తున్నారని చెప్పారు. కేటీఆర్ ఇలాంటి వ్యక్తి తెలంగాణ ప్రజలకు ఎంతో అవసరమని, ఆయన పనితీరు నేటితరం యువతకు, రాజకీయ నాయకులకు ఆదర్శనీయమని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల మధ్య కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు యశ్వంత్ రెడ్డి, సిద్దయ్య, యంఏ సలీం, భాస్కర్, షాపోద్దీన్, ఈశ్వరప్ప, రవి, సుధాకర్, నాగరాజు గౌడ్, విఠల్, దుర్గయ్య, సలావోద్దీన్, సాయిబాబా, గోవిందా చారి, శ్రీశైలం,శ్రీనివాస్ రెడ్డి, సాయి, నారాయణ మల్లేశం,మోహన్, మతీన్, అమీర్,దుర్గేష్, పార్టీశ్రేణులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## అమాయక ప్రజలపై మాజీ ఎంపిటిసి భర్త దౌర్జన్యం..!

**అమాయకుల పట్టా భూమిలో దౌర్జన్యంగా నిర్మాణం.**

**నష్కల్ ల్లో వెలుగుచూసిన అమానుష సంఘటన.**

**అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం.**

**ఉన్నోడికి ఒక న్యాయం లేనోడికి మరో న్యాయమా?**

**అధికారులు బాధితునికి న్యాయం చేస్తారా? అధికార పార్టీ నాయకునికి న్యాయం చేస్తారా? ప్రజల్లో ఉత్కంఠ..**





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా .... :పరిగి మున్సిపల్ పరిధిలో గల నస్కాల్ లో అధికార పార్టీలో ఉన్నాను, నా ఇష్టం వచ్చినట్లు చేసుకుంటా అన్ని నన్ను ఎవరు ఆపుతారు అంటూ నేను పైగా మాజీ ఎంపిటిసి భర్తను నన్ను ఆపేది ఎవరు అనేలా ప్రవర్తిస్తున్నాడు నష్కల్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి భర్త. బాధితుడు మిరియానం రాజు తెలిపిన వివరాల ప్రకారం పరిగి మండలం, నష్కల్ గ్రామా రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 107లో నస్కల్ నుండి పరిగి వెళ్ళే ప్రధాన రోడ్డు పక్కన గల తన భూమిలో మాజీ ఎంపిటిసి భర్త దౌర్జన్యంగా 84 గజాలలో ఇంటి నిర్మాణ పనులు చేస్తున్నాడని గత గురువారం 17 తేదీన పరిగి పోలీసులకు పిర్యాదు చేశాడు. పోలీసులకు పిర్యాదు చేసిన అధికార పార్టీలో ఉన్న సదురు నాయకుడు ఆపలేదు. సెలవు దినాల్లో రాత్రికి రాత్రే పిల్లర్లు నిర్మించాడు. దాంతో చేసేదిలేక పరిగి మున్సిపల్ ల్లో కూడా పిర్యాదు చేశాడు. ఎక్కడ పిర్యాదు చేసిన పనులు మాత్రం ఇప్పటికి ఆపడం లేదని, ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఈమద్యే నష్కల్ గ్రామం పరిగి మున్సిపల్ ల్లో విలీనం అయ్యింది. మున్సిపల్ నిబంధనల ప్రకారం సదురు ప్లాట్ కు రిజిస్ట్రేషన్ డాక్యుమెట్లు ఉంటేనే మున్సిపల్ నుండి అనుమతులు ఇవ్వాలి. కానీ ఇక్కడ ఎలాంటి రిజిస్ట్రేషన్ డాక్యుమెట్లు, మున్సిపల్ అధికారుల నుండి అనుమతులు లేకపోయినా నిర్మాణం జరుగుతుంది. అయినా కూడా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని అధికారుల తీరు పట్ల బాధితుడు రాజు అసహనం వ్యక్తం చేస్తున్నాడు.

**పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు : బాధితుడు రాజు**

నా పట్టా భూమిలో దౌర్జన్యంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నాడని మా గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి భర్త వెంకటేష్ పైన గత 17వ తేదీ గురువారం నాడు పరిగి పోలీసులకు పిర్యాదు చేయడం జరిగింది. అయినా కూడా పోలీసులు సరైన రీతిలో స్పందించలేదు. కనీసం పనులు ఆపే ప్రయత్నం కూడా చేయలేదు. దాంతో చేసేది లేక మున్సిపల్ కార్యాలయంలో పిర్యాదు చేయడం జరిగింది. అనుమతులు లేని అక్రమ నిర్మాణాన్ని ఆపాలని మున్సిపల్ కమిషనర్ కు మొరపెట్టుకున్నా ఎలాంటి ప్రయోజనం లేదు. గత ఆదివారం మరుసటి రోజు బోనాల పండుగ సందర్భంగా వరుసగా రెండు రోజులు ప్రభుత్వ సెలవులు రావడంతో రాత్రికి రాత్రే అక్రమంగా పిల్లర్లు నిర్మించారు. ఇప్పటికి కూడా పనులు కొనసుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. కావున ఇప్పటికైనా పుర్తి విచారణ చేసి నాకు న్యాయం చేయాలి.

**.అనుమతులు లేకుండా నిర్మాణం చేస్తే చర్యలు : కమిషనర్ వెంకటయ్య..**

నష్కల్ గ్రామం ప్రస్తుతం పరిగి మున్సిపల్ పరిధిలో ఉన్నది. కావున ఈ గ్రామంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన మున్సిపల్ అనుమతులు తప్పనిసరి. కావున అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాము. నష్కల్ ఇంటి నిర్మాణంపై పిర్యాదు అందింది. వెంటనే పనులు నిలిపివేయాలని తెలుపడం జరిగింది. అలా కాకుండా నిర్మాణం చేపడితే అవతల వ్యక్తి ఎవరైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి...




సత్యమే వ జయతే వికారాబాద్ జిల్లా... ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి గారు సీఎంవో అధికారులతో మాట్లాడారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెరువులు, కుంటలు నిండి వరద నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని చెప్పారు.

ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం జరక్కుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లతో పరిస్థితిని సమీక్షించాలని సూచించారు...

# భుజబలం కాపాడుకుందాం..!

# నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు తప్పవు..!!

**మనకు అండగా నిలిచే వ్యక్తిని 'కుడి భుజం' అంటాం. అంగబలానికి, అర్థబలానికి భుజబలం తోడైతే తిరుగేలేదని చెబుతాం. భుజం భుజం కలిపి.. అంటూ సమైక్యతను చాటుతాం. ఈ పద ప్రయోగాలు భుజానికి ఉన్న ప్రాధాన్యాన్ని తెలియజేస్తాయి. భుజం ఆరోగ్యంగా ఉన్నప్పుడే.. శరీరంలో చురుకైన కదలికలు ఉంటాయి. చిన్నాపెద్దా పనులు స్వతంత్రంగా చేసుకోగలం. కానీ చాలామంది భుజానికి సంబంధించిన సమస్యలను నిర్లక్ష్యం చేస్తుంటారు. దీనివల్ల భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు నిపుణులు. మనిషి తన పనులు తాను చేసుకోవాలన్నా.. ఉపాధి మార్గాలు వెతుక్కోవాలన్నా కాళ్లూ చేతులూ పనిచేయాలి. ఆ రెండు వ్యవస్థలూ సక్రమంగా ఉంటేనే మనుగడ. మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, వాతావరణ కాలుష్యం తదితర కారణాల వల్ల చిన్న వయసులోనే కీళ్లనొప్పుల బారిన పడుతున్నారు చాలామంది. ప్రత్యేకించి మోకాళ్ల నొప్పి, భుజం నొప్పితో బాధపడేవారి సంఖ్య మరింత పెరుగుతున్నది.**

మోకాళ్ల నొప్పి వయోధికులలో ఎక్కువగా కనిపిస్తుండగా, భుజానికి సంబంధించిన సమస్యలు మాత్రం అన్ని వయసుల వారినీ ఇబ్బంది పెడుతున్నాయి. అదనంగా.. పోషక విలువల లోపాలు, ప్రమాదాల్లో తీవ్ర గాయాలు కూడా భుజాలను శక్తిహీనం చేస్తున్నాయి.

### ప్రధాన సమస్యలు ఇవే..

చాలామంది భుజాల సమస్యలను ప్రారంభ దశలో పెద్దగా పట్టించుకోరు. కానీ ఓ దశకు వచ్చేసరికి.. ఓ మోస్తరు వస్తువులను కూడా పైకి లేపలేకపోతారు. చిన్నచిన్న పనులు కూడా చేసుకోలేకపోతారు. ప్రధానంగా నాలుగు రకాల రుగ్మతలు మనల్ని ఇబ్బందిపెడతాయి. అవి..

### ఫ్రోజెన్ షోల్డర్

ఈ సమస్య ప్రధానంగా మధుమేహ రోగుల్లో కనిపిస్తుంది. ఇతరులకూ రావచ్చు. కారణం ఏమైతేనేం, భుజం కీలు చుట్టూ ఉండే 'క్యాప్సుల్' పొర బిగుసుకుపోవడం వల్ల ఫ్రోజెన్ షోల్డర్ సమస్య తలెత్తుతుంది. ఈ ఇబ్బంది 40-60 ఏండ్ల వారిలో అధికం. ప్రమాదకరం కాకపోయినా, దీర్ఘకాలం బాధపెడుతుంది.

**లక్షణాలు**

భుజం బిగుసుకుపోవడం.
కదలికలు తగ్గిపోవడం.
నిద్రలో తీవ్రమైన భుజం నొప్పి.
బట్టలు వేసుకుంటున్నప్పుడు ఇబ్బంది.
చేతులు కదిలించలేని పరిస్థితి.
స్నానంలో వీపు రుద్దుకోలేకపోవడం.

నిర్ధారణ పద్ధతి

ఎక్స్‌రే ద్వారా గుర్తించలేం. రోగి లక్షణాలను బట్టి ఎంఆర్ఐ ద్వారా నిర్ధారించే వీలుంది.

**చికిత్సా విధానం**

ప్రారంభ దశలో గుర్తిస్తే చిన్నపాటి వ్యాయామాల ద్వారా నియంత్రణలోకి తీసుకురావచ్చు. ఇంటి దగ్గరే ఫిజియోథెరపీ చేసుకోవచ్చు. సమస్య తీవ్రంగా ఉన్నప్పుడు హైడ్రోడైలటేషన్ పద్ధతిలో ఇంజెక్షన్ సాయంతో ఉపశమనం కలిగించవచ్చు. ఏ పద్ధతులూ పనిచేయనప్పుడు షోల్డర్ ఆర్థోస్కోపీ విధానమే పరిష్కారం.

### షోల్డర్ డిస్‌లొకేషన్

షోల్డర్ డిస్‌లొకేషన్.. దీన్నే వాడుక భాషలో భుజం కీలు జారడం, భుజం జారడం అంటారు. ఈ సమస్య ఉన్న రోగులలో భుజంలోని బంతిని పోలిన ఓ భాగం.. దాని చుట్టూ ఉండే గూడులోంచి పక్కకు జరుగుతుంది. దీంతో భుజాన్ని కదిపినప్పుడు విపరీతమైన నొప్పి కలుగుతుంది. ఈ సమస్య ఎక్కువగా 15-40 ఏండ్ల వారిలో కనిపిస్తుంది. చేతిని పైకెత్తినప్పుడు, ఆటలు ఆడుతున్నప్పుడు, నిద్రలో బరువంతా ఒకేవైపు వేసినప్పుడు కీలు జారే ఆస్కారం ఉంది. దీనివల్ల అసౌకర్యంగానూ, నొప్పిగానూ ఉంటుంది.

నిర్ధారణ పద్ధతి

ఎంఆర్ఐ ద్వారా గుర్తించవచ్చు.

**లక్షణాలు**

భుజంలో తీవ్రమైన నొప్పి.
చెయ్యి పైకెత్తలేక పోవడం.
చేతిని కదపలేకపోవడం.
బరువులు లేపలేకపోవడం.
వ్యాయామం చేయలేకపోవడం.
ఆటలు ఆడలేకపోవడం.

**చికిత్సా విధానం**

సాధారణంగా 'ల్యాబ్రమ్' అనే పొర దెబ్బతినడం వల్ల భుజంలోని కీలు గూడు జారిపోతుంది. ఈ సమస్యకు షోల్డర్ ఆర్థోస్కోపీ పద్ధతి ద్వారా చికిత్స చేస్తారు. ఇక్కడ, సాధారణ సర్జరీలా పొడవైన కోత పెట్టకుండా చిన్నపాటి రంధ్రం చేసి కీలును సరిచేస్తారు. ఇది డే కేర్ సర్జరీ. దవాఖానాకు ఉదయం వెళ్లి సాయంత్రానికి డిశ్చార్జ్ అయిపోవచ్చు. ఈ చికిత్సలో కోత ఉండదు కాబట్టి, నొప్పి కూడా తక్కువే. రోగి త్వరగా కోలుకుంటారు. మూడు నాలుగు రోజుల్లోనే సొంతంగా పనులు చేసుకోవచ్చు. క్రీడాకారులు నెలల వ్యవధిలోనే మైదానంలో అడుగుపెట్టవచ్చు. నిక్షేపంగా వ్యాయామాలూ చేసుకోవచ్చు.

### షోల్డర్ ఆర్థరైటిస్

షోల్డర్ ఆర్థరైటిస్ లేదా భుజం కీళ్ల అరుగుదల కూడా తీవ్ర సమస్యే. మోకీళ్లు అరిగినట్టే, భుజం కీళ్లు కూడా అరుగు తాయనే విషయం చాలామందికి తెలియదు. అరవై నిండినవారిలో ఈ ఇబ్బంది అధికంగా కనిపిస్తుంది. షోల్డర్ ఆర్థరైటిస్‌కు వృద్ధాప్యమే తొలి శత్రువు.

**లక్షణాలు**

క్రమంగా భుజం నొప్పి పెరగడం.
కదలికలు తగ్గిపోవడం.
భుజం కదులుతున్నప్పుడు ఒక రకమైన శబ్దం.
రోజువారీ పనులకు ఇబ్బంది.
నిద్రలో భరించలేని నొప్పి.

**నిర్ధారణ పద్ధతి**

షోల్డర్ అర్థరైటిస్‌ను సాధారణ ఎక్స్‌రేతో నిర్ధారించవచ్చు. ఆ నివేదిక ఆధారంగా భుజంలోని కీళ్ల అరుగుదలను తెలుసుకోవచ్చు.

**చికిత్సా విధానం**

ప్రారంభదశలో కొన్నిరకాల వ్యాయామాల (ఫిజియోథెరపీ)తో పాటు మందుల ద్వారా ఉపశమనం కలిగించవచ్చు. సమస్య తీవ్రమైపోయి.. భుజం కీళ్లు ఎక్కువ అరుగుదలకు గురైనప్పుడు షోల్డర్ రీప్లేస్‌మెంట్ సర్జరీ తప్పదు. ఆ శస్త్ర చికిత్సతో రోగి సాధారణ స్థితికి వచ్చేస్తారు.



### రొటేటర్ కఫ్ టేర్స్ (భుజం కండరాల చీలిక)

షోల్డర్ రొటేటర్ కఫ్ టేర్స్ లేదా భుజం కండరాల చీలికలు అనేవి ప్రమాదాల్లో దెబ్బతగిలినప్పుడు ఏర్పడతాయి. వయసురీత్యా వచ్చే కండరాల బలహీనత వల్ల కూడా ఇలా జరుగుతుంది. ఈ సమస్య ఉన్నప్పుడు చేయి పైకెత్తినప్పుడు నొప్పిగా అనిపిస్తుంది. బరువులు మోయాలంటే విల విల్లాడి పోతారు.

**నిర్ధారణ పద్ధతి**

ఈ సమస్యను ఎక్స్‌రే ద్వారా గుర్తించలేం. ఎంఆర్ఐ స్కాన్ ద్వారానే కచ్చితంగా నిర్ధారించవచ్చు.

**చికిత్సా విధానం**

భుజం కండరాల్లో చీలిక చిన్నగా ఉన్నప్పుడు.. కొన్ని వ్యాయామాలు, ఇంజెక్షన్ల ద్వారా నయం చేయవచ్చు. సమస్య తీవ్రత పెరిగినప్పుడు.. షోల్డర్ ఆర్థోస్కోపీ పద్ధతిలో కండరాల చీలికను కలపడానికి కుట్టు వేయవచ్చు. లోకల్ అనస్థీషియా ద్వారా లోపాన్ని సరిచేయవచ్చు. ఈ చికిత్సా పద్ధతిలో రోగిని అదే రోజు సాయంత్రానికి డిశ్చార్జ్ చేస్తారు. కాబట్టి, భుజాలకు సంబంధించి ఏ సమస్య ఉన్నా.. ధైర్యంగా చికిత్స చేయించుకోవచ్చు. ఎంత త్వరగా వైద్యులను సంప్రదిస్తే అంత మంచిది. సరైన పోషకాహారం, రోగ్యకరమైన జీవనశైలి ద్వారా ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అన్నన్ని బరువులు మోసే భుజాన్ని రక్షించుకోవడం మన బాధ్యత.

**ఇవీ జాగ్రత్తలు**

రోజువారీ వ్యాయామాల్లో భుజాల కదలికలకు సంబంధించిన కసరత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలి. మరీ ముఖ్యంగా మధుమేహ రోగులు గుర్తుంచుకోవాల్సిన విషయం ఇది.

క్రీడాకారులు, వ్యాయామం చేసేవారు ప్రారంభంలో భుజాలకు సంబంధించిన వామప్ ఎక్సర్‌సైజులు చేయాలి.

వారాలతరబడి భుజం నొప్పి వెంటాడు తున్నప్పుడు నిర్లక్ష్యం చేయకుండా ఆర్థోపెడిక్ సర్జన్‌ను సంప్రదించడం ఉత్తమం.

ప్రత్యేకించి క్రీడాకారులు.. మైదానంలో ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలి.

ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక చికిత్సా పద్ధతుల్లో భుజం నొప్పులకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. చికిత్స కారణంగా భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయనే భయం వద్దు.

శస్త్ర చికిత్స భయంతో నాటు మందులు, అశాస్త్రీయ విధానాలు అనుసరిస్తే.. మొదటికే మోసం వస్తుంది.

## ముప్పై దాటితే..



మహిళ జీవితంలో ముప్పై ఓ మైలురాయి. ఆ అంకెను దాటితే నవ యవ్వనం నుంచి ప్రౌఢత్వం వైపు తొలి అడుగు పడినట్టే. ఇదే అదునుగా భావించి శరీర వ్యవస్థ తిరుగుబాటు చేస్తుంది. చర్మం తొలి ఫిరంగి పేలుస్తుంది. తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే.. వృద్ధాప్య ఛాయలూ మొదలవుతాయి. ఇప్పటి వరకూ రకరకాల స్నానపు సబ్బులు వాడే ఉంటారు. ఇక నుంచి అవన్నీ బంద్. వాటిలోని రసాయనాలు మీ చర్మంలోని మృదుత్వాన్ని లాగేసుకుంటాయి. ఫేస్‌వాష్‌తో ఆ స్థానాన్ని భర్తీ చేయండి. సంప్రదాయ లేపనాలూ మంచే చేస్తాయి. మునుపటి నిగారింపు తగ్గిపోతూ వస్తుంది. ఆందోళన పడాల్సిన విషయమే ఇది. అలా అని, భయపడాల్సిన అవసరం లేదు. శరీరాన్ని మరింత తేమగా ఉంచడం ద్వారా.. పాత మెరుపును నిలబెట్టుకోవచ్చు. పండ్ల రసాలు, నిమ్మరసం, కొబ్బరినీళ్లు, మజ్జిగ.. తరచూ తీసుకోండి. మొక్కుబడిగా తినడం కాదు. పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు ఆహారంలో భాగం చేసుకోండి. ప్రొటీన్స్‌కు ప్రాధాన్యం ఇవ్వండి. చక్కెర మోతాదుకు కోత తప్పదు. దురలవాట్లు ఉంటే వెంటనే వదిలించుకోండి. ఆఫీస్ డెడ్‌లైన్‌లు, కుటుంబ బాధ్యతలు, వెబ్‌సిరీస్‌లు.. కారణం ఏదైతేనేం నిద్ర వేళ బాగా తగ్గిపోతున్నది. మనం నిద్రలో ఉన్నప్పుడే చర్మం తనకు తాను మరమ్మతులు చేసుకుంటుంది. కాబట్టి, నిద్రకు తగినంత సమయం కేటాయించండి. బయటికి వెళ్తున్నప్పుడు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోండి. ఇవి అతినీల లోహిత కిరణాల నుంచి చర్మాన్ని కాపాడతాయి. పార్టీ నుంచో, ఫంక్షన్ నుంచో రావడం ఎంత ఆలస్యమైనా సరే.. మేకప్‌తో పడుకోకండి. దాంతోపాటే, మనసు మీద భారం పెంచుకోవద్దు.

## ఆహారంలో మార్పులు చేసుకోండి..

## మధుమేహానికి దూరంగా ఉండండి..



మన బంధుమిత్రుల్లో చాలామంది.. ప్రీడయాబెటిస్, డయాబెటిస్‌తో బాధపడటం గమనిస్తూ ఉంటాం. అనారోగ్యకరమైన ఆహారం, జీవన శైలిలో నాణ్యత లోపించడం వల్ల తలెత్తే వ్యాధి ఇది. రక్తంలో చక్కెరను నియంత్రించడమే లక్ష్యంగా.. ఆహారంలో మార్పులు చేసుకుంటే మధుమేహం పెద్దగా బాధించదు.

**సమతుల ఆహార**

డయాబెటిస్ లక్షణాలు కనిపించగానే చాలామంది కార్బొహైడ్రేట్లు తగ్గించుకోవడం మీద దృష్టిపెడతారు. అంతేకానీ, స్థూల పోషకాల గురించి ఏమాత్రం ఆలోచించరు. కార్బొహైడ్రేట్లు తగ్గించుకున్నా, దానికి తగినట్టు ఆహారంలో ప్రొటీన్లు, కొవ్వులు ఉండేలా చూసుకోవాలి. ఇన్సులిన్, థైరాక్సిన్ లాంటి హార్మోన్ల ఉత్పత్తికి కొవ్వులు చాలా అవసరం. కాబట్టి సరైన కొవ్వు పదార్థాలు తీసుకుంటేనే.. అవి చక్కెర స్థాయులను నియంత్రణలో ఉంచుతాయి. అదే సమయంలో రిఫైన్డ్ నూనెలు, జంక్‌ఫుడ్, ప్రాసెస్ చేసిన చిరుతిళ్ల లాంటి చెడు కొవ్వులను దూరం పెట్టాలి. వాటికి బదులుగా గింజలు, మొలకలు, గానుగ నూనెలు లాంటి మంచి కొవ్వులను భోజనంలో భాగం చేసుకోవాలి.

**అతిగా ఆరగించవద్దు**

అవసరమైన దానికంటే ఎక్కువ తినడం వల్ల శరీరం.. ప్రత్యేకించి క్లోమగ్రంథి ఎక్కువగా అలసిపోతుంది. ఫలితంగా ఎక్కువ మొత్తంలో ఇన్సులిన్‌ను విడుదల చేస్తుంది. ఇది ఇన్సులిన్ సంబంధ సమస్యల కు అంటుకడుతుంది. రక్తంలోని చక్కెర స్థాయులు అదుపులో ఉండాలంటే.. ఆహార పరిమాణం మీద నియంత్రణ తప్పదు.

**బాగా నమిలి మింగాలి**

తిండి పరిమాణాన్ని అదుపులో ఉంచుకోవాలంటే ఆహారాన్ని నెమ్మదిగా నమిలి మింగాలి. దీనివల్ల చక్కెర స్థాయులు తొందరగా పెరగవు. అరగని ఆహారాన్ని పొట్టలోకి నెట్టేస్తే.. దానిని పక్వం చేయడానికి జీర్ణాశయం మరిన్ని ఎంజైములు, ఆమ్లాలు, ఇన్సులిన్ లాంటివాటిని విడుదల చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

**వ్యాయామం**


చురుకుదనం లోపించిన జీవనశైలి చిన్న వయసులోనే డయాబెటిస్‌కు దారితీస్తుంది. అదే వ్యాయామం చేస్తే శరీరంలో రక్త సరఫరా మెరుగుపడుతుంది. మన శరీరంలోని కోట్లాది కణాలకు ఆక్సిజన్, పోషకాలు సరిగ్గా అందేలా చేస్తుంది.

ఉదయం నడక మొదలుకుని రోజూ కనీసం అరగంట వ్యాయామానికి కేటాయించాలి. ధనురాసనం, భుజంగాసనం లాంటి యోగ భంగిమలు డయాబెటిస్ నివారణలో ఉపయోగకరంగా ఉంటాయి.

**బాదంతో కలిపి..**

పండ్లు అదే పనిగా తింటే రక్తంలో చక్కెర స్థాయులు పెరుగుతాయి. రోజూ ఒక గిన్నె బొప్పడిపండు ముక్కలు కానీ, ఓ మోస్తరు యాపిల్ కానీ తీసుకోవాలి. వాటిని బాదం లాంటివాటితో కలిపి తింటే శరీరంలో ఫ్రక్టోజ్ విడుదలనూ నియంత్రిస్తాయి. అదే ఎక్కువ పండ్లు ఒకేసారి తీసుకుంటే శరీరం ఫ్రక్టోజ్‌ను శోషింపజేసుకోవడం ఇబ్బంది అవుతుంది. ఇది పొట్టకు సమస్యగా మారుతుంది. అంతిమంగా మధుమేహానికి దారితీస్తుంది.

## చేపతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలివే..!



చేప తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. మాంసాహారులు చేపను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని ప్రముఖ ఆయుర్వేద నిపుణులు డాక్టర్ అబ్రర్ ముల్తానీ పేర్కొన్నారు. చేప శరీరానికి అవసరమైన శక్తిని ఇవ్వడంతో పాటు హైక్వాలిటీ ప్రొటీన్‌ను అందిస్తుంది. సాల్మన్, ట్యూనా సార్డినెస్, ట్రూట్ వంటి చేపలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని చెబుతున్నారు. చేపల్లో ఉండే ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు శరీర ఎదుగుదల, ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుస్తాయి. నిత్యం చేపలను ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా శరీరానికి తక్షణ శక్తి సమకూరడంతో పాటు మెరుగైన ఆరోగ్యం సొంతమవుతుంది. మానవ మెదడు, కండ్ల ఆరోగ్యానికీ చేపను తీసుకోవడం మేలు చేస్తుంది. శారీరక శక్తిని ఇవ్వడంతో పాటు మానసిక ఆరోగ్యానికీ చేప చేవనిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఫిష్‌ను రెగ్యులర్‌గా తీసుకోవడం ద్వారా సమకూరే ఆరోగ్య ప్రయోజనాలు ఇవే..

- చేపలో ఒమెగా 3 ఆమ్లాలు
- మానసిక ఆరోగ్యం మెరుగుదల
- హై క్వాలిటీ ప్రొటీన్
- విటమిన్ డీ
- కంటి చూపు మెరుగుదల
- హృద్రోగాలకు చెక్
- ఒత్తైన జుట్టు

# నల్లమలలో జంగిల్ సఫారీ..

## అందమైన అడవులు, వన్యమృగాలు.. ఇంకెన్నో అద్భుతాలు






నల్లమల అడవి సుమారు 10 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో కృష్ణా -పెన్నా నదుల మధ్య ప్రాంతంలో విస్థరించి ఉంటుంది.తూర్పు కనుమలలో నల్లమల అడవులు ఒక భాగం. పల్నాడు జిల్లా లోని గుత్తికొండ నుండి నల్లమల అడవులు ప్రారంభమౌ తాయి. నల్లమల మధ్యభాగం లోని నాగార్జునసాగర్ - శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ దేశంలోనే రెండవ అతిపెద్ద పులుల అభ్యయారణ్యం. దీనిపరిధి సుమారు 3 వేల ఐదు వందల చదరపు కిలోమీటర్లు. ఇక్కడ దాదాపుగా 73 వరకు పులులు వందల సంఖ్యలో చిరుత పులులు,ఎలుగుబంట్లు ఉన్నాయని ఫారెస్ట్ అధికారులు తెలియజేశారు. నల్లమలమరోవైపు నల్లమల అభయారణ్యంలో జీవ వైవిధ్యంపై శాస్త్రవేత్తల పరిశోధనలు జరుపుతున్నారు. సున్నిపెంటలోని బయోడైవర్సిటీ కేంద్రంగా ఈ పరిశోధనలు సాగుతున్నాయి. గత కొంత కాలంగా నల్లమలలో వన్యప్రాణుల సంతతి పెరుగుతూ వస్తోంది. దట్టమైన అడవులు కూడా విస్తరిస్తున్నాయని రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచం లో మరెక్కడా లేనటువంటిది,కేవలం నల్లమల అడవులలో మాత్రమే కనిపించే అరుదైన మూషిక జింక నల్లమల అడవుల ప్రత్యేకం.ఇవి మూడు సెంటీమీటర్ల నుండి ఎనిమిది సెంటీమీటర్ల వరకు పెరుగుతాయి.రెండు నుండి మూడు కిలోలు మాత్రమే బరువు పెరుగుతాయి.వీటిని అధికారులు అంతరించిపోయిన జాతిగా నమోదు చేశారు.ఐతే అనూహ్యంగా గడచిన ఐదేళ్ళలో తొలిసారి మూషిక జింకలను మళ్ళీ గుర్తించారు.ఇంకా జింకలు ,కణితి లు, సాంబార్ డీర్ లు ,దుప్పులు ,కొండగొర్రెలు ఇక్కడ ఆవాసం ఏర్పరచుకొన్నాయి. నల్లమలలో అత్యంత అరుదైన శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, అరుదైన జాతికి చెందిన గద్ద లను ,వందలాది రకాల సాలీడు లను మరెన్నో రకాల అరుదైన కీటకాలను శాస్త్రవేత్తలు నల్లమల అభయారణ్యంలో కనుగొన్నారు.వీటిలో మెటోక్రొమాస్టిస్ నైగ్రోఫి యొరేటో, మారస్ శ్రీశైల యెన్సిస్(సాలీడు), నాగార్జునసాగర్ రేజర్(పాము), స్లెండర్ కోరల్ స్నేక్ (పాము), ఫ్రీనికస్ అంధ్రాయెన్సిస్(సాలీడు), పోయిసిలోథీరియా నల్లమలైయెన్సిస్(సాలీడు), సిరాప్టిరస్ లాటిప్స్ (కీటకాలు), డారిస్తీన్స్ రోస్ట్రాటస్(గొల్లభామ), శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, టు స్పాటెడ్‌బార్బ్ అనే అరుదైన చేప, నీటి పిల్లులు, కొండ గొర్రెలు ముఖ్యమైనవి. నల్లమలలో మొత్తం సుమారు 55 క్షీరద జాతులు,200 పైగా పక్షుల రకాలు, 18 రకాల ఉభయచర జీవులు, సరీసృపాలు, లక్షకు పైగా కీటక జాతులు ఉన్నాయి.ఇంతటి సుందరమైన నల్లమలలో విహరించి సందర్శకులకు అడవుల ప్రాముఖ్యత పర్యావరణ పరిరక్షణ గురించి తెలుసుకోవడం తో పాటు వారికి వినోదం , విజ్ఞానం కూడా అందించాలనే లక్ష్యంతో అటవీ శాఖ, ఆంధ్రప్రదేశ్ ఎకో టూరిజం సంయుక్తంగా ఏర్పాటు చేసిందే తుమ్మలబయలు లోని జంగిల్ సఫారీ. జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు. ఆరుగురికి కలిపి ప్యాకేజీ ధర రూ.2400గా ఉంది. సందర్శకులు ఆన్ లైన్ లో గానీ,ఆఫ్ లైన్ లో గానీ టికెట్లు పొందవచ్చు.

జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు.నల్లమల లో జంగిల్ సఫారి.అడవులు,అడవి జంతువుల గురించి వినడమే తప్ప ప్రత్యక్షంగా చూడాలని కలలు కనే వారి కోసం ఏ.పి ఫారెస్ట్ అండ్ ఏ.పి ఎకో టూరిజం శాఖలు సంయుక్తంగా దోర్నాల-శ్రీశైలం రోడ్డులోని తుమ్మలబయలు వద్ద జంగిల్ సఫారీని ప్రారంభించింది. రెండు గంటల పాటు సాగే ఈ సఫారీలో ఎన్నో మధురస్మృతులు మీ సొంతం చేసుకోవచ్చు.పెద్ద పులి మీ ప్రక్కనుండే వెళ్ళొచ్చు, చిరుత పులి మీ వాహనం పై దూకవచ్చు, ఎలుగు బంటి వెక్కిరించవచ్చు,మూషిక జింక మురిపించవచ్చు. అంతటి అద్భుత అవకాశాన్ని మీకు కల్పిస్తుంది తుమ్మలబయలు లోని నల్లమల అడవులు జీవవైవిధ్యానికి చిరునామ. ఎత్తైన కొండలు, పాతాళాన్ని తలపించే లోయలు ,మహావృక్షాలు, ఔషద మొక్కలు,పచ్చికబయళ్ళు, పారే శెలయేళ్ళు, వన్యప్రాణులు, కరమృగాలు, పక్షులు ,కీటకాల తో పాటు వేలాది జీవజాతులతో అలరారే అందమైన అడవి.

## మెదక్ కోట చరిత్ర ప్రసిద్ధమైనవి



మెదక్ కోట ఒక వారసత్వ నిర్మాణం మరియు మెదక్ పట్టణం యొక్క ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణ. ఈ కోట తెలంగాణ ప్రాంతంలో చారిత్రక మరియు నిర్మాణ ప్రాముఖ్యతను కలిగి ఉంది. మెదక్ కోట ఒక కొండ పైభాగంలో గూడు కట్టుకునే భారీ నిర్మాణం.ఈ అపారమైన కోట సుమారు 800 సంవత్సరాల క్రితం మెదక్ లో నిర్మించబడింది, ఇది అప్పటి జిల్లాకు ప్రధాన కార్యాలయంగా ఉంది. ఈ కోట దాని విలక్షణ నిర్మాణంతో ఒకరి దృష్టిని కలిగి ఉంది .12 వ శతాబ్దంలో కాకతీయ పాలకుడు ప్రతాపా రుద్ర హయాంలో ఈ కోట నిర్మించబడింది మరియు దీనిని మొదట తెలుగులో 'మెతుకుదుర్గం' అని పిలిచేవారు. ఇది కాకతీయులకు మరియు తరువాత కుతుబ్ షాహిలకు కమాండ్ పోస్టుగా పనిచేసింది. ఈ కోటలో కుతుబ్ షాహిస్ నిర్మించిన ప్రాంగణంలో 17 వ శతాబ్దపు మసీదు, అలాగే ధాన్యాగారాలు ఉన్నాయి.

### ముఖ్యాంశాలు

మీరు ఈ అందమైన కోట పైభాగానికి చేరుకోవాలనుకుంటే, 500 కంటే ఎక్కువ మెట్లు మీ కోసం ఎదురుచూస్తున్నందున మీరు మీ శక్తిని పెంచుకోవాలి. ఇది భూమట్టం నుండి సుమారు 90 మీటర్ల ఎత్తులో మరియు కొండ ప్రాంతంలో 100 ఎకరాలలో విస్తరించి ఉంది.మెదక్ కోటలో మూడు ప్రధాన ద్వారాలు ఉన్నాయి, అవి "ప్రథమ ద్వారం", "సింహా ద్వారం", ఈ ప్రవేశ ద్వారాల పైభాగంలో రెండు స్నార్లింగ్ సింహాలను కలిగి ఉంది, అయితే "గజద్వరం" లేదా ఎలిఫెంట్స్ ప్రవేశంలో రెండు ఏనుగులు గంభీరంగా ఇంటర్‌లాక్ చేయబడిన శిల్పం ఉన్నాయి.

ప్రధాన ద్వారం గొప్ప పాలకుడు శ్రీకృష్ణ దేవరాయ నిర్మించిన విజయనగర సామ్రాజ్యం యొక్క చిహ్నం అయిన డబుల్ హెడ్ "గండభేరుండం" ను కలిగి ఉంది. ఇక్కడ, ఒక 17 వ శతాబ్దపు ఫిరంగిని గుర్తించవచ్చు, ఇది 3.2 మీటర్ల పొడవు, దానిపై త్రిశూలం చెక్కబడి ఉంటుంది.ఈ కోట సహజ స్థలాకృతిని ఉపయోగించుకుంటుంది, ఎందుకంటే రాతి ఉపరితలం సహజ రక్షణను అందిస్తుంది. పురాతన మెదక్ కోటలో ఒక చిన్న సరస్సు, బారక్(సిపాయిలు ఉండే శాల)మరియు గిడ్డంగి కూడా ఉన్నాయి.

### ఎలా చేరుకోవాలి

మెదక్ కోట మెదక్ పట్టణంలో ఉంది, ఇది హైదరాబాద్ నుండి రహదారి ద్వారా చేరుకోవచ్చు, ఇది దాదాపు 96 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది హైదరాబాద్ నగరం నుండి ఒకటిన్నర గంటల ప్రయాణంలో చేరుకోవచ్చు.

### ఎక్కడ ఉండాలి

మెదక్ వద్ద హరితా వసతి గదులు మెదక్ కోట గోడలకు దగ్గరగా నిర్మించబడ్డాయి, అద్భుతమైన వారసత్వ నేపథ్యం మధ్య అసమానమైన వాతావరణాన్ని అందిస్తున్నాయి. ఇక్కడ చక్కగా నిర్వహించబడుతున్న హరితా హెరిటేజ్ హెూటల్ సూట్లు వసతి కోసం ఈ హెూటల్‌ను ఎంచుకునే పర్యాటకులకు గరిష్ట సౌకర్యాన్ని అందిస్తాయి.


## హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే..

# ఈ అందమైన దేశాలున్నాయి కదా..!









కొత్తగా పెళ్లైన జంటలు సమ్మర్లో హనీమూన్ వెళ్లాలనుకుంటున్నారా? విదేశాల్లో విహరించాలని ప్లాన్ చేస్తున్నారా.. అయితే ప్రపంచంలోనే ఈ సుందర ప్రదేశాల్లో మీకు నచ్చిన వాటిని సెలెక్ట్ చేసుకోండి.. మీ పార్ట్నర్‌తో రిలేషన్‌ను మరింత స్ట్రాంగ్‌గా మార్చుకోండి..

వేసవిలో హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే.. ఈ అందమైన దేశాలున్నాయి కదా..!

నూతన వధూవరులు లేదా జంటలు వేసవిలో విదేశీ టూర్ ప్లాన్ చేస్తున్నట్లయితే ఇక్కడ పేర్కొన్న దేశాలను ఒకసారి పరిశీలించండి. ఈ దేశాల్లో మీ ఏకాంతానికి లోటుండదు. అలాగే అవి మీ ప్రియమైనవారితో పాటు మిమ్మల్నీ మంత్రముగ్ధులను చేస్తాయనడంలో సందేహం లేదు. అక్కడి సందర్శనా స్థలాలు, ఉత్కంఠభరితమైన సహజ దృశ్యాలు, రోమన్ ఆర్కిటెక్చర్, శృంగారభరితమైన ప్రదేశాలు మిమ్మల్ని మరింత రెచ్చగొడతాయి. ఆ దేశాలేవో ఇక్కడ చూద్దాంపదండి.

ఇటలీ..ప్రపంచంలోని అత్యంత శృంగారభరితమైన గమ్యస్థానాల్లో ఇటలీ ఒకటి. ఇది ఐరోపాలోని అద్భుతమైన దేశం కూడా. ఇది నూతన జంటల ఏకాంతానికి తగిన ప్రదేశంగా చెప్పవచ్చు. ఇటలీలోని వెనిస్, మిలన్, ఫ్లోరెన్స్ వంటి అద్భుతమైన నగరాలు శృంగారభరితమైన గమ్యస్థానాలను కలిగి ఉంది.

మీరు భారతదేశం వెలుపల హనీమూన్ గురించి ఆలోచిస్తుంటే తప్పకుండా ఇటలీని ఎంచుకోవచ్చు. అలాగే, మే నుండి సెప్టెంబర్ వరకు ఇటలీని సందర్శించడానికి ఉత్తమ సమయం. దిల్లీ లేదా ముంబై నుండి ఇటలీకి నేరుగా వెళ్లొచ్చు.

గ్రీస్..గ్రీస్..గ్రీస్‌లో సుమారు 6 వేల వరకు అద్భుతమైన దీవులు ఉన్నాయి. వాటిల్లో 227 మాత్రమే నివాసయోగ్యమైనవి. అక్కడి క్రిస్టల్ క్లియర్ బీచ్‌లు, ఎత్తైన పర్వతాలు, బహుసుందరమైన రిసార్టులు, పురాతన శిథిలాలు తప్పకుండా ఆకట్టుకుంటాయి.

దీంతో ఈ ప్రదేశం కొత్త దంపతులకు విహరించడానికి చెప్పుకోదగ్గ విధంగా ఉంటుంది. ఇక్కడ ప్రైవసీ కోరుకునేవారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఇది కూడా మే నుండి సెప్టెంబర్ వరకు సందర్శించడానికి ఉత్తమంగా ఉంటుంది. అక్కడ ఏథెన్స్, పార్థినాన్, మెటియోరా, మ్యూజియాలు, ప్లాకా, టెంపుల్ ఆఫ్ హెఫెస్టస్ ప్రధాన ఆకర్షణలు.

### స్పెయిన్..

స్పెయిన్..స్పెయిన్ అన్యదేశ బీచ్‌లు, మంచు పర్వతాలు, ఆహ్లాదకరమైన రాత్రులకు ప్రసిద్ధి చెందింది. అక్కడ అనేక సందర్శనీయ ప్రదేశాలను చూడొచ్చు. స్పెయిన్‌లో మీ ప్రియమైనవారితో కలిసి లగ్జరీ హెూటళ్లు లేదా రిసార్ట్‌ల్లో విడిది చేస్తే జీవితాంతం గుర్తుండిపోయే మధురక్షణాలు సొంతం చేసుకోవచ్చు. అవి జంటల విడిదికి సరైనవి. స్పెయిన్‌లోని ప్రతి టూరిస్ట్ స్పాట్ అద్భుతమైన డిజైన్, ఆర్కిటెక్చర్‌లు కలిగి ఉంటాయి. ఇది మే నుండి జూలై వరకు సందర్శించవచ్చు. అక్కడ టెనెరిఫే, కానరీ ఐలాండ్, మాడ్రిడ్, టోలెడో, కోస్టా గలీసియా, అలికాంటే ప్రధాన ఆకర్షణలుగా ఉన్నాయి. వాటిని తప్పక సందర్శించండి. (

### స్విట్జర్లాండ్..

స్విట్జర్లాండ్..ప్రపంచంలోని అత్యంత ఆకర్షణీయమైన విదేశీ గమ్యస్థానాల్లో స్విట్జర్లాండ్ ముందువరుసలో ఉంటుంది. అది అద్భుతమైన ప్రకృతి దృశ్యాలకు, మైమరపించే హిమాలయ పర్వతాలకు ప్రసిద్ధి చెందింది. దీంతో ఇక్కడ హనీమూన్ చేసుకోవాలనుకునే జంటలు చాలా మంది ఉంటారు. అలాగే స్విట్జర్లాండ్ అద్భుతమైన సాహసయాత్రలకు కూడా పేరుగాంచింది. అక్కడ ట్రెక్కింగ్, మౌంటెనింగ్, బైకింగ్ వంటి సాహసాలు చేయొచ్చు.ఇది జూన్ నుండి సెప్టెంబర్ వరకు గొప్ప వీక్షణలను కలిగి ఉంటుంది. చూడాల్సినవాటిల్లో లూసర్న్ మ్యూజిక్ ఫెస్టివల్, జెనీవా, జ్యూరిచ్, లౌసాన్‌ను అస్సలు మిస్ చేసుకోవద్దు.

### లండన్..

లండన్..ఇంగ్లండ్ రాజధాని లండన్ కొత్త దంపతులకే కాకుండా ఎవరికైనా ఇట్టే నచ్చుతుంది. ఈ నగరం ప్రధానంగా అనేక రోమన్ శైలి భవనాలను కలిగి ఉండటంతో చూడముచ్చటగా ఉంటుంది. ఇది ఏటా 15.3 మిలియన్ల అంతర్జాతీయ సందర్శకులను ఆకర్షిస్తుంది. దీంతో ఇది విదేశీ గమ్యస్థానాల్లో ఎలా ఉంటుందో మీరే అర్థం చేసుకోవచ్చు. లండన్‌ను సందర్శించడానికి మే నుండి అక్టోబర్ వరకు బాగుంటుంది. లండన్‌ను సందర్శించినప్పుడు లండన్ ఐ, టవర్ ఆఫ్ లండన్, బ్రిటిష్ మ్యూజియం, క్రిస్టల్ పార్క్, గోల్డర్స్ హిల్స్ పార్క్ వంటివి చూసి తీరాల్సిందే. ఇవన్నీ కొత్త జంటలకు మంచి వెకేషన్ అందించడమే కాకుండా వారు ఏకాంతంగా గడపడానికి గొప్ప పర్యాటక ప్రదేశాలుగా నిలుస్తాయి

# మనవడు చెప్పిన కిటుకు



'గృహప్రవేశానికి రేపు తాతగారింటికి వెళ్తున్నావు. మామయ్య సాయంత్రం వస్తానని చెప్పాడు. పాఠశాలలో రెండు రోజుల సెలవు అడుగు' తల్లి చెప్పగానే పన్నెండేళ్ళ ప్రశాంత్ ఆనందానికి అవధులు లేకుండా పోయింది. గబగబా పాఠశాలకు బయలుదేరాడు. పాఠశాలకు చేరినప్పటి నుండి పల్లె ప్రయాణం గురించి మిత్రులతో చర్చించడం మొదలు పెట్టాడు. పల్లె అందాలు, పల్లె బంధుత్వాల గురించి వివరించాడు. మిత్రులు కూడా ఆసక్తిగా వినసాగారు. ప్రధానోపాధ్యాయుడితో సెలవు మంజూరు చేయించుకున్నాడు. ఇంటికి వెళ్ళటంతోనే మామయ్య కనిపించేసరికి ప్రశాంత్‌లో మరీ జోష్ పెరిగింది. పరిగెత్తుకుంటూ వెళ్ళి మామయ్య చేతుల మధ్య ఒదిగిపోయాడు. భోజనాలు పూర్తయ్యాయి. మామయ్య పక్కన చేరిన ప్రశాంత్ కబుర్లు చెబుతూనే నిద్రలోకి జారుకున్నాడు. పక్షుల అరుపులతో మేల్కొన్నాడు ప్రశాంత్. అప్పటికే మామయ్య స్నానం చేసివచ్చాడు. ప్రశాంత్ మామయ్యతోపాటు ఫస్ట్ బస్సు ఎక్కేసాడు.

రెండు గంటల ప్రయాణం తరువాత ఇద్దరూ పల్లె చేరుకున్నారు. ప్రశాంత్‌కి అందరూ పలకరింపుల స్వాగతం పలికారు. తరువాత మేడపైకి వెళ్ళాడు. చుట్టూ పొలాలు, పచ్చని పైరు చూడముచ్చటగా కనిపించింది. మనస్సుకు తెలియని ఆనందం కలిగింది. పల్లె ఎంత బాగుంది! అనుకున్నాడు. ఇంతలో పాము, పాము అంటూ గోల వినిపించింది. ఆతృతతో కిందకు దిగిన ప్రశాంత్ అటువైపు వెళ్ళాడు. ఒకతను కర్రతో పామును చంపడానికి వచ్చాడు. ప్రశాంత్ తాతగారు అడ్డుకున్నారు. శుభమా అని గృహ ప్రవేశం చేస్తున్నాం. పాముని చంపొద్దు వారించాడు. అలాగైతే ఎలా? ఇది విషజంతువు. ఇప్పుడు దారి మళ్లించినా ఏదో ఒక రోజు ప్రమాదమే చెప్పాడు కర్ర తెచ్చిన వ్యక్తి. అవి మన నివాసాలపై పడితే మనం ఊరుకోవాలా? వెనుక నుంచి మరో మనిషి వకాల్తా పుచ్చుకుని మాట్లాడాడు. ప్రశాంత్ కల్పించుకుని అవి మన నివాసాల దగ్గరకు రాలేదు. మనమే వాటి నివాసాల దగ్గర ఇల్లు కట్టుకున్నాం. పొలాలన్నీ విషపూరితం చేశాం. అందుకే ఇలా వస్తున్నాయి చెప్పాడు ప్రశాంత్. ఇలా పాములు ఇళ్ళల్లోకి రాకుండా ఉండాలంటే నా దగ్గర ఓ కిటుకు ఉంది ఊరించినట్టు అన్నాడు ప్రశాంత్అందరూ ఏమిటి? అంటూ ముక్తకంఠంతో అడిగారు. సాయంత్రం చెబుతాను అన్నాడు ప్రశాంత్. గృహ ప్రవేశం పూజలు పూర్తయ్యాయి, మరో పక్క భోజనాలు పూర్తయ్యాయి. ఓ పట్నం పిల్లోడా! కిటుకంటూ ఊరించావు, చెప్పకుండా తిరుగుతున్నావు అని అక్కడకొచ్చిన పెద్దలు అడిగారు. మీరందరూ ఆచరిస్తానని మాట ఇస్తే చెబుతాను షరతు పెట్టాడు ప్రశాంత్. నువ్వు చెప్పేది ఆచరించాక ఫలితం రాకపోతే గడుసుగా అడిగాడు అందులో ఒకరు. మీరంతా రైతులు. అందరి ఆకలి తీర్చే నిస్వార్థ పరులు. సంకల్పబలంతో దేనినైనా సాధించగలరు అంటూ ఆచరించవలసిన విధానాన్ని చెప్పాడు ప్రశాంత్. ఇంతేనా... అంటూ తేలిగ్గా అనేశారు పెద్దలు. ఇది చిత్తశుద్ధితో ఆచరించండి. సంవత్సరం పోయాక నేను ఇక్కడకు వస్తాను. పాముల బెడద తగ్గిందని మీరే చెబుతారు. నమ్మకంగా చెప్పాడు ప్రశాంత్. అలాగే అన్నారు. ఆరు మాసాలు గడిచాక తాతగారి నుండి ఓ ఉత్తరం వచ్చింది. ప్రియమైన మనవడికి, ఆశీస్సులు. నువ్వు పాముల నిరోధానికి వేసిన మంత్రం ఫలించింది. ఇప్పుడు ఇళ్ళల్లోకి వచ్చే పాముల బెడద తగ్గింది. నీ రాక గురించి గ్రామ పెద్దలు ఎదురు చూస్తున్నారు.

# మతిమరపు తాబేలు

ఒక తాబేలు ఆయాసంతో నడుస్తోంది. దారిలో దానికి నక్క కనిపించింది.
'ఏంటి మిత్రమా! ఎక్కడికి వెళుతున్నావు ?' అని అడిగింది నక్క.
'నా పిల్లల్ని చూసుకోవడానికి వెళుతున్నాను' అంది తాబేలు. 'నీకు పిల్లలు ఎక్కడున్నారూ? మతిమరపుకానీ రాలేదు కదా?!' ఆశ్చర్యపోయింది నక్క.
'నిజమే! నాకు ఇంతవరకూ పిల్లలు లేరు. కానీ చెరువుగట్టు మీద ఇసుక లోపల నేను గుడ్లు పెట్టాను. దాదాపు రెండు నెలల పది రోజులు అయ్యింది. అవి ఇప్పుడు పిల్లలు అవుతాయి' అంది తాబేలు.
'అవునా! కానీ నేనెప్పుడూ చెరువు ఒడ్డున గుడ్లు చూడనేలేదే..! అయినా ఇప్పటివరకూ ఉంటాయా?' అని ఆశ్చర్యపోయింది నక్క.
ఆ మాటకు తాబేలు 'నేను గుడ్లు పెట్టి, వాటిపై ఇసుక కప్పాను' అని చెప్పింది.
'అలాగా! అయితే నేనూ వస్తాను. నీ పిల్లల్ని చూస్తాను!' అంది నక్క.
తాబేలు, నక్క అలా నడుచుకుంటూ, నడుచుకుంటూ.. పోతూ ఉండగా దార్లో వాటికి కోతి కనిపించింది.
'నక్కబావా! మీరిద్దరూ ఎక్కడికి వెళుతున్నారు?' అని అడిగింది కోతి.
విషయం చెప్పింది తాబేలు.
'ఎప్పుడో గుడ్లు పెట్టావు. ఇప్పటి దాకా పొదిగాయో లేదో చూడలేదు.. అసలు పట్టించుకోలేదు.. అవి ఎప్పుడో కుళ్ళిపోయుంటాయి. నీకు ఇంత మతిమరపు అయితే ఎలా?' అంటూ వాటి వెంట చూడటానికి వెళ్ళింది కోతి.
ఆ మూడూ నడుచుకుంటూ చెరువు వైపు పోసాగాయి. కొద్ది దూరం పోయేసరికి వాటికి కుందేలు కనిపించింది.
'ఎక్కడికి వెళుతున్నారు?' అని అడిగింది కుందేలు. విషయం చెప్పింది తాబేలు.
'నీకున్నంత బద్ధకం, మతిమరపు ఎవరికీ ఉండదు. ఇన్నిరోజులు గుడ్లని మరిచిపోయి ఎలా ఉన్నావు. పైగా ఈ రోజే గుడ్ల నుంచి పిల్లలు పుడతాయని జోశ్యం చెపుతున్నావు. నీ మతిమరపుకు గుడ్లు ఎప్పుడో మురిగిపోయి ఉంటాయి' అంది కుందేలు.
అవి నాలుగూ నడుచుకుంటూ చెరువుకు చేరాయి. 'నువ్వు గుడ్లు ఎక్కడ పెట్టావో అదైనా గుర్తుందా?' ఎగతాళిగా అంది నక్క.
'అదిగో ! ఆ ఉత్తరం వైపు ఉన్న బండరాయి పక్కనే ఇసుకలో గుడ్లు పెట్టాను' అంది తాబేలు. అవి నాలుగు వేగంగా బండరాయి వద్దకు చేరాయి. తన పదునైన గోర్లతో ఇసుకను తవ్వింది తాబేలు. అప్పుడే గుడ్ల నుంచి విచ్చుకున్న బుజ్జి బుజ్జి తాబేలు పిల్లలు ఇసుకలో నుంచి బయటికి వచ్చాయి. బుజ్జి తాబేళ్లని చూసి ముచ్చటపడింది తల్లి తాబేలు. వాటిని ముద్దాడింది. అవి తల్లిని చూసి ఆనందపడ్డాయి. ఇదంతా గమనిస్తున్న నక్క, కోతి, కుందేలు ఆశ్చర్యపోయాయి.



తాబేలును అనవసరంగా ఏదేదో అన్నామని పశ్చాత్తాపం చెందాయి. తాబేలుకు మతిమరుపు లేదని, గుడ్లు ఎక్కడ పెట్టిందో కచ్చితంగా గుర్తుంచుకుందని.. పైగా అవి పొదిగే కచ్చితమైన సమయం తాబేలుకు తెలుసుననీ.. మనకే తన గురించి తెలియదని సిగ్గుపడ్డాయి.
అప్పుడు తాబేలు 'గుడ్లు మేము పొదగము. పొదిగేందుకు కావలసిన వెచ్చదనం, రక్షణ కోసం వాటిని ఇసుక లోపల దాచిపెడతాం. ఇక అవి పక్వదశకు రావడం మాకు మానసికంగా తెలుస్తుంది. అప్పుడే అవి పిల్లలై, బయటికి వస్తాయి' అంది తాబేలు.
శాస్త్రానికి అందని విషయమేదో తెలుసుకున్నామన్న భావన కలిగింది నక్క, కోతి, కుందేలుకు.
వెంటనే 'మిత్రమా! నువ్వు సృష్టిలో ఓ ప్రత్యేక జీవివి. నీకు మతిమరపు లేదు. మంచి అవగాహనతోనే ఉన్నావు. నీ గురించి మేమే పొరపాటు పడ్డాం. ఏమీ అనుకోకు' అన్నాయి.
'ఫర్వాలేదు. తెలియకే కదా మీరన్నది. సరే.. ఉంటాను' అని వాటి దగ్గర సెలవు తీసుకుని తాబేలు తన బుజ్జి పిల్లలతో చెరువులోకి వెళ్ళిపోయింది.

# సముద్రంలో రహస్యమందిరం

విక్రమార్క చక్రవర్తి కుమారుడు కీర్తికేతుడు పరమలోభి. అతడి కుమారుడు విజయభాస్కరుడు తాతలా దయాపరుడు. తండ్రి విధించిన మరణశిక్ష నుంచి తప్పించుకుని, తల్లితో కలిసి వెళ్తూ దారిమధ్యలో కలభాషిణి అనే రాచకన్యను రక్షించాడు. యశస్కరుడనే రాజు కొలువులో చేరాడు. చేయని నేరానికి ద్వీపాంతర వాస శిక్షకు గురయ్యాడు.
విజయభాస్కరుణ్ని బందీగా తీసుకెళ్తున్న ఓడ.. శోభావతికి సమీపంలోని ద్వీపం వైపుగా ప్రయాణిస్తున్నది. రెండురోజుల ప్రయాణం ముగిసేసరికి.. అకస్మాత్తుగా సముద్ర తుఫాను చెలరేగింది. ఓడ మునిగిపోతుందేమోననే భయంతో అందులో ఉన్నవారంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్నారు.
ఆ సమయంలో.. దూరంగా సముద్రం మధ్యనుంచి ఒక ఇనుప స్తంభం గాల్లోకి లేచి నిలబడింది.
"ఆ స్తంభాన్ని చూశారా? అది నరబలి కోరుతున్నది. ఓడతోపాటు మనల్నందరినీ తనలోనికి లాగిపారేస్తుంది. అలా జరిగేలోపుగా దానికి మనలో ఎవరైనా స్వచ్ఛందంగా బలి కాగలిగితే.. మిగిలినవారందరూ ప్రాణాలతో బయటపడవచ్చు. ఎవరినీ బలవంతంగా ఒప్పించకూడదు. తోసేయకూడదు. ఈ విషయాన్ని ఓడలో ఉన్న అందరికీ చెప్పండి" అన్నాడు సరంగు.



"నేను ఎలాగూ శిక్షపడ్డవాణ్ని. ద్వీపంలో ఒంటరిగా చనిపోయే బదులు ఇప్పుడే మరణిస్తాను. నావల్ల మీరందరూ బతికితే అంతేచాలు" అని ముందుకొచ్చాడు విజయభాస్కరుడు. అంటూనే ఒక్క ఉదుటన ఎగిరి, సముద్రంలో దూకాడు. ఓడకంటే ముందుగా ఈదుకుంటూ ఆ ఇనుపస్తంభం వద్దకు చేరుకున్నాడు. అతడు పట్టుకోగానే ఆ స్తంభం.. ఎలాగైతే పైకి లేచిందో, అలాగే సముద్రంలోకి దిగబడి పోయింది. విజయభాస్కరుడు తన ప్రాణాలు పోయాయనే అనుకున్నాడు. కళ్లు తెరిచి చూసేసరికి.. ఎటుచూసినా రత్నమాణిక్యాలు, బంగారు తాపడాలతో అక్కడంతా దేదీప్యమానంగా ఉంది.
'ఓహో! నేను చనిపోయి స్వర్గానికి వచ్చాను కాబోలు' అనుకున్నాడు విజయభాస్కరుడు. అంతలో పెద్దపెద్ద కోరలతో, వికృతమైన ముఖం, పెద్దగుహలాంటి నోటితో ఒక భయంకరమైన రాక్షసి తానున్న వైపే రాసాగింది. 'అయితే ఇది స్వర్గం కాదు.. నరకం కాబోలు' అనుకున్నాడు విజయభాస్కరుడు. దాని కంటబడకుండా ఓ మూలగా దాక్కున్నాడు. ఆ రాక్షసి అక్కడంతా వెతికి కొన్ని వంటకాలను పెద్దపెద్ద పళ్లేల్లో నింపుకొని అక్కడినుంచి బయల్దేరింది. విజయభాస్కరుడు ఆ రాక్షసిని అనుసరించాడు. అక్కడినుంచి ఆ రాక్షసి వేరొక మందిరంలో ప్రవేశించింది. అక్కడ కొండంత ఎత్తులో ఈమెకంటే భయంకరమైన ఆకారంతో మరో రాక్షసి కూర్చుని ఉంది.
"ఏమే అయోముఖీ! ఇంతాలస్యం చేశావేం?! భోజనం సిద్ధం చేశావా?" అని అడిగింది.
"ఇదిగోనమ్మా!" అంటూ పళ్లేలు రెండూ ఆమె ముందు పెట్టింది అయోముఖి.
ఆ పెద్దరాక్షసి.. పళ్లేల కేసి ఒకసారి ఆకలిగా చూసి..
"నరమాంసం ఏది?! ఈవేళ సముద్రంమీదికి లోహస్తంభాన్ని విడిచిపెట్టలేదా?" అని అడిగింది.
"విడిచిపెట్టానమ్మా! కానీ నరమాంసం రాలేదు. ఇదిగో ఇవే వచ్చాయి" అని సమాధానం ఇచ్చింది అయోముఖి.
పెద్దరాక్షసి గుండెలు బాదుకుంది.
"ఏదో చేటుకాలం దాపురించింది. ఈ జ్వాలాముఖి ఆయుర్దాయం తీరిపోయినట్లుంది. నిండా మూడువేల ఏళ్లు కూడా దాటకుండానే నేను చావాలి కాబోలు" అన్నది ఆందోళనగా.
"ఏమిటమ్మా! ఎందుకీ అర్థం లేని ఆందోళన. మీలాంటి అసహాయ శూరురాలిని ఎవరేం చేయగలరు?!" అన్నది అయోముఖి ధైర్యం చెప్పే ఉద్దేశంతో. అతి ప్రయత్నంమీద ఆమెను ఊరుకోబెట్టి.."ఎవడైనా లోహస్తంభానికి తగులుకుని వస్తేనే కదా.. ఈవేళ ఎవరూ రానేలేదమ్మా!" అన్నది అయోముఖి. "నువ్వు సరిగా చూశావా?" ఆత్రుతగా అడిగింది జ్వాలాముఖి. "చూశానమ్మా! ఎవరూ రాలేదు. ఇప్పటివరకు చేపలైనా, మనుషులైనా ప్రాణం పోయిన తరువాతనే కదా మన కూరల తట్టలో పడేది. ఇదంతా జరిగేది కాదు.. పెట్టేది కాదు. అసంభవమైన జాతకాన్ని రాసి, నిన్ను మయబ్రహ్మ చిరంజీవిని చేశాడు. మరేమీ భయపడకు. హాయిగా భోజనం చేయి" అన్నది అయోముఖి. ఆ మాటలు విని కొంత ధైర్యం తెచ్చుకుని, భోజనానికి ఉపక్రమించింది జ్వాలాముఖి. తింటున్నంతసేపూ తానెంతమంది మానవులను ఎన్నెన్నిరకాలుగా విరుచుకు తిన్నదో కథలు కథలుగా చెప్పసాగింది. అదంతా వింటున్న విజయభాస్కరుడు.. 'ఇంత హింసకు పాల్పడిన రాక్షసి కూడా తన ప్రాణాల మీదికి వస్తున్నదంటే ఎంత చిత్రంగా ఏడ్చింది?!' అని మనసులో అనుకున్నాడు. "ఇంతకూ మా హేమప్రభ ఏం చేస్తున్నదే?!" అడిగింది.. బ్రేవ్ మంటూ తేన్చి, మూతి తుడుచుకుంటూ జ్వాలాముఖి.
"చెలికత్తెతో కలిసి బొమ్మల పెళ్లి చేస్తున్నది. పిల్లలు చక్కగా ఆడుకుంటున్నారు" చెప్పింది అయోముఖి. సంతోషం కొద్దీ జ్వాలాముఖి మందహాసం చేసింది. ఆ చప్పుడు భరించలేక విజయభాస్కరుడు చెవులు మూసుకున్నాడు. కొద్దిసేపటికి అయోముఖి అక్కడినుంచి వెళ్లిపోయింది. జ్వాలాముఖి నిద్రకు ఉపక్రమించింది. విజయభాస్కరుడు మెల్లిగా ఆమె మంచం వద్దకు వెళ్లి, ఒరనుంచి సర్రున కత్తిని లాగాడు. జ్వాలాముఖిని తట్టి లేపాడు. నిద్రమత్తులో కళ్లు సరిగ్గా తెరవకుండానే విజయభాస్కరుణ్ని గమనించి.. "ఎవడవురా నువ్వు?" అని హుంకరించింది రాక్షసి.
మరొక్క క్షణంకూడా ఆలస్యం చేయకుండా, దాని తలకాయను ఆనపకాయ తరిగినట్లు తరిగేశాడు భాస్కరుడు. కొండంత దేహం కలిగిన ఆ రాకాసి కించిత్తు శబ్దం చేయకుండా కన్ను మూసింది. ఆ తరువాత అయోముఖి వద్దకు వెళ్లి, ఆమె చేత కూడా పరలోకయాత్ర చేయించాడు.
లోకకంటకులైన రాక్షసులను చంపాననే తృప్తి కలిగింది కానీ, అక్కడినుంచి బయటికి ఎలా వెళ్లాలో తెలియలేదు. ఏదైనా ఆధారం దొరుకుతుందేమోనని ఆ మందిరంలోనే తిరగసాగాడు. సముద్రం మధ్యలోని ఆ రహస్యమందిరానికి అనుబంధంగా అనేక భవంతులు, ఉద్యానవనాలు ఉన్నాయి.
ఒకచోట బొమ్మల పెళ్లిళ్లు చేస్తున్న హేమప్రభ కనిపించింది. అతిలోక సౌందర్యవతి అయిన ఆమెను చాలాసేపు కన్నార్పకుండా చూడసాగాడు విజయభాస్కరుడు. "అమ్మా గౌరీదేవీ! ఈవేళ నీ పెళ్లి చేసినందుకు మా చెలికి త్వరలోనే మంచి పెళ్లికొడుకు దొరికేలా చూడు" అన్నది హేమప్రభ సఖురాలు. ఆ మాటలతో సిగ్గు ముంచుకువచ్చి, చిరుకోపంగా మారగా.. "పోవే పిచ్చిమాటలూ నువ్వూనూ!" అంటూ ఆమెను మెల్లగా తట్టింది హేమప్రభ.
ఉద్యానంలో విహరిస్తుండగా వారి చూపులు విజయభాస్కరునిపై పడ్డాయి. తొలిచూపులోనే అతణ్ని తన మనోహరునిగా ఎంచుకుంది హేమప్రభ. ఆమె చెలికత్తె చొరవ తీసుకుని రాయబారం నడిపింది. విజయభాస్కరుడు స్వయంగా విక్రమార్కుని మనుమడని తెలుసుకుని ఎంతో సంతోషించింది.
"రాకుమారా! ఈమె విద్యాధర చక్రవర్తి విశ్వావసుని మనుమరాలు. దేవవ్రతుని కూతురు. ఈమె తల్లి రాక్షసి అయినా, ఈమెలో ఆ లక్షణాలు లేవు. నీకు తగినది" అన్నది చెలికత్తె.
హేమప్రభకు విజయభాస్కరునికి అప్పుడే గాంధర్వ వివాహం జరిగింది. దంపతులిద్దరూ ఆ రాత్రి అమరసుఖాలలో తేలారు. తెల్లవారుతూనే హేమప్రభ సఖురాలు గది తలుపులు దబదబా బాదింది.
"మీ అమ్మమ్మను, అయోముఖిని ఎవరో చంపేశారు" అని దుర్వార్త వినిపించింది.
హేమప్రభ దుఃఖిస్తూ అమ్మమ్మను చూడబోయింది. విజయభాస్కరుడు ఆమెను అనుసరించాడు.
"ఈమె లోకకంటకురాలు. చెప్పలేనంత హింసకు పాల్పడింది. అందుకని నేనే చంపాను" అని చెప్పాడు విజయభాస్కరుడు.
హేమప్రభ కళ్లు తుడుచుకుని..
"దీనికి ఇలాంటి చావు రావడం సమంజసమే! కానీ ఎంతైనా అమ్మమ్మ కదా అందువల్ల వద్దనుకున్నా దుఃఖం ఆగడంలేదు" అన్నది. ఆ తరువాత రాక్షస స్త్రీలిద్దరినీ ఖననం చేశారు.
చెలికత్తె తప్ప మరో నరమానవుడు లేని ఏకాంత లోకంలో కొత్తదంపతులు కొంతకాలం హాయిగా సుఖించారు. ఒకనాడు విజయభాస్కరుడు తన తల్లిని కలుసుకుని, త్వరలోనే తిరిగి వస్తానని.. వెళ్లడానికి మార్గం చూపమని కోరాడు.

"నిన్ను చూడకుండా ఒక్కక్షణమైనా నిలువలేను" అంటూ చాలాసార్లు అతని అభ్యర్థనను తోసిపుచ్చింది హేమప్రభ.
చివరికి.. "ఒక్కవారం రోజులు సమయం ఇస్తున్నాను. ఆలోపుగా తిరిగి రావాలి. ఇదిగో ఈ కంకణాన్ని చేతికి ధరించి, ఎదురుగా ఉన్న తటాకంలో మునిగావంటే.. నువ్వు కోరుకున్న చోటికి వెళ్లగలవు. మళ్లీ ఏదైనా తటాకంలో మునిగినప్పుడు నన్ను స్మరిస్తే ఇక్కడికే వచ్చేస్తావు" అని చెప్పింది.
ఆమె ఇచ్చిన కంకణం సహాయంతో విజయభాస్కరుడు శోభావతి పట్టణానికి వెళ్లాడు. తన తల్లిని గురించి ఆరా తీస్తే.. "కుమారుడు మరణించాడన్న వార్త విని, తీర్థయాత్రలు చేస్తూ ఈ దేశాన్ని విడిచిపెట్టి పోయింది" అని చెప్పారు. రాజైన యశస్కరుడు ఎలా ఉన్నాడని అడిగితే.. "అమాయకుడైన విజయభాస్కరుడి చావుకు కారణం అయ్యాడన్న బాధ.. ఆయనకు వైరాగ్యం కలిగించింది. రాజ్యాన్ని మంత్రులకు విడిచిపెట్టి ఆయన కూడా తీర్థయాత్రలకు వెళ్లిపోయాడు" అంటూ చెప్పారెవరో.
విజయభాస్కరుడు తన తల్లిని వెతుక్కుంటూ అనేక క్షేత్రాలు సందర్శించసాగాడు. చివరికి ఒక శివరాత్రి రోజున శ్రీశైలానికి వెళ్లాడు. ఉపవాస, జాగరాలతో మల్లికార్జునుణ్ని సేవించాడు. మరునాడు తెల్లవారుజామున స్నానానికి వెళ్తుండగా.. కోటితీర్థమనే బావిలో ఎవరో పడ్డ చప్పుడు వినిపించింది.
వెంటనే విజయభాస్కరుడు కూడా బావిలో దూకాడు. అందులో పడ్డది ఎవరో కాదు.. చారుమతి. 'మరణము అకాలమున రాదు మహిని ఎవ్వనికిన్'.. అంటూ తాను చెప్పిన మాటలనే ఆమె కలవరిస్తున్నది. ఆమెకు ఉపచారాలు చేసి పూర్తిగా స్పృహ వచ్చేలా చేశాడు విజయభాస్కరుడు. అంతలో అక్కడికి యశస్కరుడు వచ్చాడు.
"నీ ఎడబాటుకు గురైన తల్లిని నేను స్వయంగా రక్షిస్తున్నాను" అని చెప్పాడు. "నేను చేసిన తప్పునకు పరిహారంగా నా రాజ్యాన్ని నీకు అర్పిస్తున్నాను. స్వీకరించు" అన్నాడు.
అలాకాదని అతడికేదో సర్ది చెబుతుండగా.. ఓ అందమైన అమ్మాయి పరుగెత్తుకుంటూ వచ్చింది.
వేషం చూస్తే జోగినిలా ఉంది కానీ, లక్షణాలను బట్టి చూస్తే రాచకన్య. చారుమతి చేయి పట్టుకుని.. "అత్తా! చెప్పకుండా ఎందుకు వచ్చావు? నువ్వేమైపోయావో అని ఎంత కంగారు పడ్డానో తెలుసా?!" అన్నది.. తన ఆదుర్దాను మాటల్లో కనబరుస్తూ.
విజయభాస్కరుడు అయోమయంగా చూశాడు. చారుమతీదేవి నవ్వుతూ.. "ఆనాడు దొంగలబారినుంచి కాపాడావు కదా.. కలభాషిణి నువ్వే పతివి కావాలని పట్టుబట్టి కూర్చుందట. నువ్వు చనిపోయావని తెలిసి, తండ్రి వేరొక పెళ్లి చేయడానికి నిశ్చయిస్తే.. ఇంట్లోనుంచి పారిపోయి వచ్చింది. నన్ను కంటికి రెప్పలా కాపాడుతున్నది" అన్నది.
విజయభాస్కరుడు బతికే ఉన్నాడనే సంగతి తెలిసి అందరూ ఆనందించారు. అందరూ కలిసి చంద్రప్రస్థ నగరానికి ప్రయాణమయ్యారు. అక్కడికి వెళ్లేసరికి రాజ్యకాంక్షతో కీర్తికేతుడు చంద్రప్రస్థంపై దండెత్తి వచ్చాడని, యుద్ధంలో ఓడిపోయి.. చంద్రగుప్తునికి బందీగా చిక్కాడని తెలియవచ్చింది.
విజయభాస్కరుడు మామగారిని కలుసుకుని, తండ్రిని విడిపించాడు. తప్పు తెలుసుకున్న కీర్తికేతుడు తిరిగి భార్యను, కొడుకును చేరదీశాడు. ఉజ్జయినికి వెళ్లేదారిలో ఆనాడు కలభాషిణిని ఎత్తుకుపోయిన దొంగల స్థావరాన్ని ముట్టడించి.. ఆ దొంగలందర్నీ బంధించాడు విజయభాస్కరుడు. వారు కూడబెట్టిన అపార ధనరాశులను తనతోపాటు తీసుకువెళ్లాడు.
మరికొంతకాలానికి విజయభాస్కరునికి పట్టాభిషేకం జరిగింది. కలభాషిణి, హేమప్రభలతో చాలాకాలం అతడు చిరంజీవిగా వర్ధిల్లాడు.

# బ్రకోలి సాగులో మెళుకువలు..!



వీటి అన్నింటిలో పోషక విలువల పంటది మొదటిస్థానం. ఈ బ్రకోలి చూడటానికి కాలీ ఫ్లవర్ లాగే ఉంది, పువ్వు ఆకుపచ్చ రంగులో ఉంటుంది. భారతదేశంలో బ్రకోలిని అధికంగా అత్యల్ప ఉష్ణోగ్రతలున్న రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, నీలగిరికొండలు, చదును ప్రాంతాల్లో పండిస్తున్నారు. ఈ బ్రకోలి పంటకు అల్ప ఉష్ణోగ్రతలు అయిన 18-25 డిగ్రీ సెం.గ్రే. వరకూ అవసరం. దక్షిణ భారతదేశంలో బ్రకోలి చాలా తక్కువగా ఉంది. ఇందుకు ప్రధాన కారణం రైతులకు సరైన అవగాహన లేకపోవడమే. బ్రకోలి పంటను షేడేటలో బయట పొలాల్లో కూడా పండించవచ్చని శాస్త్రీయంగా నిరూ పితమైంది.

పోషక విలువలు:బ్రకోలి పువ్వులో ఫోలిక్ ఆమ్లం, విట మిన్-ఎ, విటమిన్-సి, బీటాకెరోటిన్స్, ఖనిజలవణాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో క్యాన్సర్ వ్యాధిని నిరోధించే సల్ఫరోఫెన్ మెండుగా ఉండి, క్యాన్సర్ని మన దరిచేరకుండా కాపాడుతుంది. 100 గ్రా. బ్రకోలి పువ్వులో 2500 ఐ. యు. విటమిన్-ఎ, 113 మి.గ్రా. విట మిన్-సి, 3.6 గ్రా. మాంసకృత్తులు, 5.9 గ్రా. పిండిపదార్థాలు, 103 మి.గ్రా కాల్షియం, 1.1 మి.గ్రా. ఐరన్, 78 మి.గ్రా పాస్పరస్, 282 మి.గ్రా. పొటాషియం, 1.5 మి.గ్రా సోడియంలను కలిగి ఉంటుంది.

ఉష్ణోగ్రత, నేలలు: బ్రకోలి మూడు నెలల పంట. దీనికి 18-25 డిగ్రీల సెం.గ్రే. ఉష్ణోగ్రతలు చాలా అవసరం. 30 డిగ్రీ సెం.గ్రే. ఉష్ణోగ్రతలు ఎ దాటితే పువ్వు రాదు. కావున శీతాకాలంలో డిసెంబర్, జనవరి నెలలు ఆంధ్రప్రదేశ్కు మిక్కిలి అనుకూలం. బ్రకోలికి అన్ని రకాల నేలలు అనుకూలమే. మురుగునీరు ఇంకిపోవు వసతిగల ఎ సారవంతమైన ఎర్రనేలలు మిక్కిలి అనుకూలం.

బ్రకోలి నారుమొక్కలు ప్రధాన పొలంలో నాటడానికి ఒకనెల ముందు విత్తనాలు ప్రోట్రేస్ కొబ్బరి పొట్టు వేసి నారును తయారు చేసుకోవాలి. నెల వయస్సు ఉన్న నారుమొక్కల్ని డిసెం బర్ మొదటి వారంలో ప్రధాన పొలంలో 50 సెం.మీ. మొక్కల మధ్య 30 సెం.మీ. వరుసల మధ్య దూర ఉండేలా నాటుకుంటే మంచిది. 45-45 సెం.మీ., 80-45 సెం.మీ., కూడా పెట్టుకోవచ్చు.పొలం తయారు చేసేటపుడు ఎకరాకు 7.5 టన్నుల చివికిన పశువుల పేడను 4 కిలోల భాస్వరం, పొటా ష్ ను, 28 కిలోల నత్రజని (సగం మొత్తం) నేలలో వేసి తయారు చేయాలి.

నారుకుళ్ళు తెగుళ్ళు: నారు మొక్కల కాండపు మొదళ్ళు తయారై, కుళ్ళి, వడలిపోయి చనిపోతాయి.

దీని నివారణకు ఎత్తైన మడులపై లేదా ప్రోట్రేలలో నారును పెంచాలి. ఎక్కువ నీటితడులు ఇవ్వరాదు.

నివారణ: నారు మొలిచిన తర్వాత కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./ లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చెయ్యాలి

పంట కోత: బ్రకోలి పువ్వులోని మొగ్గలు ఆకుపచ్చగా ఉండి పూర్తిగా విచ్చుకోకముందే పంటను ఉదయం కాని, సాయంత్రం 3 గంటల తర్వాత కానీ కోసుకోవాలి. కోసిన బ్రకోలి పువ్వు బయట ఉష్ణోగ్ర తలో 2-3 రోజుల కంటే ఎక్కువ రోజులు ఉండలేవు. కావున పువ్వులన్నీ శీతలీకరణ గదిలో / ఫ్రిజ్లో 0 డిగ్రీ ల సెం.గ్రే. ఉష్ణోగ్రత వద్ద 95 శాతం తేమ ఉండేలా ఉంచితే వారం రోజుల రకు అవి తాజాగా ఉంటాయి.

# మినుము,పెసర పంటలలో సమగ్ర కలుపు యాజమాన్యం..!



రబీ పంటలుగా మినుము, పెసర విత్తుకోవటానికి అనుకూలమైన సమయం. తొలకరిలో ఏ పంటసాగు చేయకుండా నేలలు ఖాళీగా ఉన్న పరిస్థితులలో రైతులు ముందుస్తుగా రబీ మినుము, పెసర పంటలను సాగుచేసుకోవచ్చు. మినుము, పెసర పైర్లు సళ్ళ మధ్య దూరం కమ్ముకోవాడినికి సుమారుగా 35- 40రోజులు సమయం పడుతుంది ఈ దశ వరకు మినుము, పెసర పైర్లు లో కలుపు సమస్య లేకుండా యాజమాన్యం చేపట్టాలి. కలుపు నివారణ సక్రమంగా లేని దగ్గర, మినుము, పెసర పైర్లలో కలుపు లేకుండా యాజమాన్యం చేపట్టాలి. కలుపు నివారణ సక్రమంగా లేని దగ్గర మినుము, పెసర పంటలలో కలుపు తీవ్రతనుబట్టి దిగుబడులు 50-75 శాతం వరకు ˊగ్గిపోయే అవకాశముంది.కలుపు నివారణ: రైతులు ఈ మధ్యకాలంలో అనేక కారణాలు దృష్ట్యా పూర్తిగా కలుపు మందుల పైనే ఆధారపడే పరిస్థితి వచ్చింది. ఏ కలుపు మందు ద్వారా కూడ వందకి శాతం కలుపు నివారించే అవకాశం లేదు. కాబట్టి కలుపు నివారణలో మంచి ఫలితాలు సాధించటానికి సమగ్ర కలుపు యాజమాన్యం పాటించాలి.వితేముందు దుక్కి బాగా తయారుచేసుకోవటం పైరు విత్తే ముందు అవసరాన్ని బట్టి 2-4 సార్లు నేలను గొర్రు, గుంటకలతో దున్ని పొలంలో ఉన్న కలుపు మొక్కలు పూర్తిగా చనిపోయేటట్టు చేయాలి. అలాగే నేలపై పొరలలో ఉండే కలుపు విత్తనాలు మొలకెత్తేలా చేస్తే మినుము, పెసర విత్తినప్పుడు పైరుతోపాటుగా కలుపు మొక్కలు మొలకెత్తవు.పంట మొక్కలు మొలిచిన కొన్ని రోజుల తరువాత ఇచ్చే నీటి తడులకో లేక వర్షాలకో కలుపు ముందుగానే మొలిచి పెరుగుతాయి కాబట్టి, కలుపు సమస్య తక్కువగా ఉంటుంది. దుక్కి బాగా తయారు చేసుకొని పంట విత్తుకోవటం కలుపు నివారణలో మంచి ఫలితాలు ఇస్తుంది, పూర్వం రోజులలో ఎద్దుల అరకలతో దుక్కి తయారు చేసుకోవలిసి ఉండటంతో అధిక శ్రమ అధిక సమయం తీసుకునేది.కాని నేడు చిన్న కమతాల నుండి పెద్ద కమతాలకు అనువైన అనేక రకాలైన ట్రాక్టర్లు, ట్రాక్టర్లతో నడిచే రోటవేటరు, మల్చరు స్లాషార్, గొర్రులు, గుంటకాలు అందుబాటులోకి వచ్చాయి.ఇవి తక్కువ శ్రమతో, తక్కువ సమయంలో దుక్కి చేసుకోవటానికి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి కాబట్టి వీటిని ఉపయోగించుకొని రైతులు దుక్కి వీలైనంత బాగా తయారు చేసుకొని పైర్లు విత్తుకోవాలి.కలుపు నివారణలో మినుము, పెసర పైర్లలోనే కాక, ఇతర పంటలలోనూ దుక్కి బాగా తయారు చేసుకోవటం అనేది చాలా ముఖ్యమైన అంశం. మొక్కల సాంద్రత సరిపడా ఉండేలా విత్తుకోవాలి. పొలంలో సరైన మొక్కల సాంద్రత ఉన్నపుడు కలుపు సమస్య తక్కువగా ఉంటుంది. కాబట్టి పొలంలో పంట మొక్కల సాంద్రత సరిపడా ఉండేలా ఎకరానికి మినుము 7-8 కిలోలు, పెసర 6-7కిలోలు విత్తిన మోతాదుతో, సాలుకు సాలుకు మధ్య 12 అంగుళాలు దూరం ఉండేలా, విత్తనం 2ˍ-3 అంగూళాల లోతులో మంచి పదునులో విత్తుకోవాలి.

కూలీలతో కలుపు తీయటం: కూలీలు సరిపడా అందుబాటులో ఉన్నప్పుడు విత్తిన 15-20 రోజులకు మొదటిసారి, 30-35 రోజులకు రెండవసారి కలుపు తీయిచడం ద్వారా మినుము, పెసర కలుపు సమస్యను పూర్తిగా అధిగమించవచ్చు.

అంతర సేద్యం: అంతరసేద్యానికి అనువైన అరకలు, ఎద్దులు, అరకలతో సేద్యం చేసే నైపుణ్యంగల పనివారు అందుబాటులో ఉన్నపుడు విత్తిన 20 రోజులకు మొదటసారి, 30-35 రోజులకు రెండవసారి అంతరసేద్యం చేసి, ఆపైన పొలంలో మిగిలిన కలుపు మొక్కలకు కూలీలతో తీయించి. మినుము, పెసర కలుపు సమస్యను అధిగమించవచ్చు. ఈ మధ్యకాలంలో సేద్యానికి అనువైన డీజల్, పెట్రోలుతో నడిచే యంత్ర పరికరాలు కూడా అందుబాటులోకి వచ్చాయి. వాటిని కూడా ఉపయోగించి అంతరసేద్యం చేయవచ్చు. కూలీలు అందుబాటులో లేనప్పుడు అంతర సేద్యానికి వనరులు లేనప్పుడు కలుపు మందుల ద్వారా కలుపు నివారించుకోవచ్చు.

విత్తిన వెంటనే వాడే కలుపుముందులు: మినుము, పెసర విత్తిన వెంటనే లేక విత్తిన 1-2 రోజులలో పెండిమిథాలిన్ 30 శాతం (స్టాంపు, పెండిస్టర్ ) 1.0 లీటర్ లేక అల్లాక్లోర్ 50 శాతం 1.5 లీటర్లు 200 లీటర్లు నీటిలో కలిపి పిచికారి చేసినప్పుడు పంట మొక్కలను, పైరు తొలిదశలో మొలిచే కలుపు మొక్కలను చాలా వరకు నివారించవచ్చు. పెండి మిథాలిన్ కలుపు మందు వెడల్పుకు మరియు గడ్డిజాతికి చెందిన కలుపు మొక్కలను సమర్ధవంతంగా నివారిస్తుంది. ఈ కలుపు మందులు నేల పై పొరలో తగినంత తేమ ఉన్నప్పుడు మాత్రమే సమర్ధవంతంగా పనిచేస్తాయి.

# లక్షలు కురిపిస్తున్న అంజూరా సాగు..!



ఏళ్ల క్రితం మొదలైన పంట ప్రస్తుతం లక్షలు కురిపిస్తోంది. అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలం ధర్మాపురం గ్రామానికి చెందిన రమేశ్ నాయుడు తోటి రైతులకంటే వినూత్నంగా ఆలోచించి ఏడేళ్ల క్రితం అంజూరా సాగు మొదలుపెట్టారు. నాలుగు ఎకరాల్లో సాగు ప్రారంభించి.. తొమ్మిది ఎకరాలకు విస్తరించారు. పూర్తి వివరాలు రైతు మాటల్లోనే తెలుసుకుందాం.. 'ఎవ్వరి సలహాలు తీసుకోకుండా.. సొంతంగా మా ఆలోచనతోనే సాగు ప్రారంభించాం. ఇప్పటికీ స్థానికంగా అంజూరా పంటను కేవలం మేము మాత్రమే చేస్తున్నాం. అయితే ఇతర పండ్ల మొక్కలతో పోలిస్తే అంజూరా మొక్కను నాటుకున్న 8 నెలలకే కాపు మొదలవుతుంది. కాబట్టి, స్వల్ప వ్యవధిలోనే రైతు లాభాలు గడించే వీలుంటుంది. ప్రస్తుతం అంజూరాను పండ్లుగా మాత్రమే కాకుండా.. డ్రై ఫ్రూట్స్ మార్చి విక్రయిస్తున్నాం. కిలో డ్రై అంజూరా రూ.800 ధరకు అమ్ముతున్నాం. మార్కెటింగ్లో సైతం ఎలాంటి ఇబ్బందీ లేకుండా తోట వద్దే పండ్లను అమ్ముతున్నాం. అయితే పండ్ల కంటే డ్రై ఫ్రూట్స్తోనే రైతు అధిక లాభాలు గడించవచ్చు. ప్రస్తుతం వీటికే ఎక్కువ డిమాండ్ ఉంది. నేను సొంతంగా అంటు విధానంలో విత్తన మొక్కలను తయారుచేసి తోటి రైతులకు అందిస్తున్నాను.

డ్రై ఫ్రూట్ కే అధిక ధర: ఎకరా విస్తీర్ణంలో సాగు చేయడానికి పెట్టుబడి కూడా పెద్దగా అవసరం లేదు. మొక్కలకు రూ.16-20 వేలు ఖర్చవుతుంది. సబ్సిడీతో డ్రిప్ ఏర్పాటు చేసుకోవాలి. కాబట్టి, రైతుకు పెద్దగా భారం ఉండదు. ఇక కూలీలు, ఎరువులు ఇతర ఖర్చులన్నీ కలిపి మొత్తం పెట్టుబడి రూ. 40-50 వేల వరకు అవుతుంది. ఎకరా విస్తీర్ణంలో మొక్కల మధ్య 8 అడుగులు, సాళ్ల మధ్య 14 అడుగుల దూరంతో 520 మొక్కలు నాటుకోవాలి. ఒక్కో మొక్క ధర రూ.35-40 వరకు ఖర్చవుతుంది. అయితే మొక్క ఎదుగుదలలో వేగం కోసం సేంద్రియ ఎరువులు వాడటం ఉత్తమం.

ప్రస్తుతం ఎకరా విస్తీర్ణంలో డ్రై, పండ్లతో కలిపి 6-7 టన్నుల దిగుబడి వస్తోంది. కిలో పండ్లకు ధర రూ.100 పలుకుతోంది. డ్రై, పండ్లు కలిపి మొత్తం 4 ఎకరాల్లో రూ.14-16లక్షలు సంపాదిస్తున్నాను. అయితే ఎక్కువ ఉష్ణోగ్రత ఉంటే అధిక దిగుబడి పొందే అవకాశముంటుంది. ఈ పంటకు సీజన్ తో సంబంధం లేదు. మొక్కపై ఎప్పుడూ కాయలు ఉంటాయి. కాబట్టి, రైతు నిరంతరం దిగుబడి పొందవచ్చు. అయితే నవంబర్, డిసెంబర్ నెలల్లో కట్టింగ్ చేస్తే మార్చి నెల వరకు దిగుబడి అధికంగా పొందవచ్చు. కాబట్టి, రైతులు అంజూరా సాగు చేసి అధిక దిగుబడి పొందండి'.


# లక్షలు కురిపిస్తున్న అంజూరా సాగు..!


ఏళ్ల క్రితం మొదలైన పంట ప్రస్తుతం లక్షలు కురిపిస్తోంది. అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలం ధర్మాపురం గ్రామానికి చెందిన రమేశ్ నాయుడు తోటి రైతులకంటే వినూత్నంగా ఆలోచించి ఏడేళ్ల క్రితం అంజూరా సాగు మొదలుపెట్టారు. నాలుగు ఎకరాల్లో సాగు ప్రారంభించి.. తొమ్మిది ఎకరాలకు విస్తరించారు. పూర్తి వివరాలు రైతు మాటల్లోనే తెలుసుకుందాం.. 'ఎవ్వరి సలహాలు తీసుకోకుండా.. సొంతంగా మా ఆలోచనతోనే సాగు ప్రారంభించాం. ఇప్పటికీ స్థానికంగా అంజూరా పంటను కేవలం మేము మాత్రమే చేస్తున్నాం.అయితే ఇతర పండ్ల మొక్కలతో పోలిస్తే అంజూరా మొక్కను నాటుకున్న 8 నెలలకే కాపు మొదలవుతుంది. కాబట్టి, స్వల్ప వ్యవధిలోనే రైతు లాభాలు గడించే వీలుంటుంది. ప్రస్తుతం అంజూరాను పండ్లుగా మాత్రమే కాకుండా.. డ్రై ఫ్రూట్స్ మార్చి విక్రయిస్తున్నాం. కిలో డ్రై అంజూరా రూ.800 ధరకు అమ్ముతున్నాం. మార్కెటింగ్లో సైతం ఎలాంటి ఇబ్బందీ లేకుండా తోట వద్దే పండ్లను అమ్ముతున్నాం. అయితే పండ్ల కంటే డ్రై ఫ్రూట్స్తోనే రైతు అధిక లాభాలు గడించవచ్చు. ప్రస్తుతం వీటికే ఎక్కువ డిమాండ్ ఉంది. నేను సొంతంగా అంటు విధానంలో విత్తన మొక్కలను తయారుచేసి తోటి రైతులకు అందిస్తున్నాను. డ్రై ఫ్రూట్ కే అధిక ధర: ˊరా విస్తీర్ణంలో సాగు చేయడానికి పెట్టుబడి కూడా పెద్దగా అవసరం లేదు. మొక్కలకు రూ.16-20 వేలు ఖర్చవుతుంది. సబ్సిడీతో డ్రిప్ ఏర్పాటు చేసుకోవాలి. కాబట్టి, రైతుకు పెద్దగా



భారం ఉండదు. ఇక కూలీలు, ఎరువులు ఇతర ఖర్చులన్నీ కలిపి మొత్తం పెట్టుబడి రూ. 40-50 వేల వరకు అవుతుంది. ఎకరా విస్తీర్ణంలో మొక్కల మధ్య 8 అడుగులు, సాళ్ల మధ్య 14 అడుగుల దూరంతో 520 మొక్కలు నాటుకోవాలి.

ఒక్కో మొక్క ధర రూ.35-40 వరకు ఖర్చవుతుంది. అయితే మొక్క ఎదుగుదలలో వేగం కోసం సేంద్రియ ఎరువులు వాడటం ఉత్తమం. ప్రస్తుతం ఎకరా విస్తీర్ణంలో డ్రై, పండ్లతో కలిపి 6-7 టన్నుల దిగుబడి వస్తోంది. కిలో పండ్లకు ధర రూ.100 పలుకుతోంది. డ్రై, పండ్లు కలిపి మొత్తం 4 ఎకరాల్లో రూ.14-16లక్షలు సంపాదిస్తున్నాను. అయితే ఎక్కువ ఉష్ణోగ్రత ఉంటే అధిక దిగుబడి పొందే అవకాశముంటుంది. ఈ పంటకు సీజన్ తో సంబంధం లేదు. మొక్కపై ఎప్పుడూ కాయలు ఉంటాయి. కాబట్టి, రైతు నిరంతరం దిగుబడి పొందవచ్చు. అయితే నవంబర్, డిసెంబర్ నెలల్లో కట్టింగ్ చేస్తే మార్చి నెల వరకు దిగుబడి అధికంగా పొందవచ్చు. కాబట్టి, రైతులు అంజూరా సాగు చేసి అధిక దిగుబడి పొందండి'.


# లెమన్ గ్రాస్ పెంచండి ఆదాయం పెంచుకోండి..!



లెమన్ గ్రాస్ అంటే నిమ్మగడ్డి. లెమన్ గ్రాస్ అనేది నిమ్మ చెట్లకి ఎలాంటి సంబంధం లేదు. అనేక ప్రయోజనాలు ఉన్న ఈ నిమ్మగడ్డి మంచి సువాసన, అందం, ఆరోగ్యాన్ని ఇస్తుంది. ఈ నిమ్మగడ్డి ఎలాంటి వాతావరణంలో అయిన పెరుగుతుంది. ఈ నిమ్మగడ్డి వంటలో కూడా వాడుతారు. ప్రకృతిసిద్ధగా పెరిగే పంటలో లెమన్ గ్రాస్ ఒకటి. నిమ్మగడ్డిని మొదటిలో భూటాన్లో పండించే వాళ్ళు, దీనిలో అనేక ఉపయోగాలు చూసి ఇపుడు మన దగ్గర కూడా పండిస్తున్నారు.లెమన్ గ్రాస్ సన్నగా, 3 నుంచి 4 అడుగుల ఎత్తు వరకు పెరుగుతుంది. ఫిబ్రవరి నుంచి జూలై నెలలో లెమన్ గ్రాస్ పంట వేస్తారు. ఈ పంట ఒక సంవత్సరంలో 2 నుంచి 3 కోతలు వరకు పండించుకోవచ్చు. పంట వేసిన నాలుగు నెలల తర్వాత పంట కోస్తారు. పంటకు వచ్చిందని తెలుసుకోనికి దానిని కట్ చేసి వాసన చూడాలి. వాసన మచిగా వస్తే పంట బాగా వస్తుంది. లెమన్ గ్రాస్ రుచి చాలా ఘాటుగా ఉంటుంది.లెమన్ గ్రాస్ పంటతో చాలా లాభాలు ఉంటాయి. ఒక మొక్క ధర రెండు రూపాయలు, ఒక ఎకరంలో 5వేల మొక్కలు నాటవచ్చు. ఒక ఎకరంకి 15 వేల ఖర్చు అవుతుంది. ఒకసారి నాటితే 6 నుంచి 7 సంవత్సరాల వరకు ఉంటాయి. ఒక సంవత్సరం పెట్టుబడి పెడితే మళ్ళి పెట్టుబడి పెట్టె అవసరం ఉండదు. ఒక ఎకరాకు ఏటా రూ.50వేల వరకు ఆదాయం వస్తుంది.లెమన్ గ్రాస్ నుంచి ఆయిల్, కాస్మొటిక్స్, సోప్స్, ఆయిల్స్, మెడిసిన్స్, పర్ఫ్యూమ్స్, రూమ్ ఫ్రెష్నర్స్, డియోడరెంట్ తయారు చేస్తారు. లెమన్ గ్రాస్ ఆయిల్కు మార్కెట్లో చాల డిమాండ్ ఉంది కిలోకు రూ.1500 ఉంటుంది. లెమన్ గ్రాస్ లో సీ, డీ, ఈ విటమిన్లు ఉండటంతో రోగ నిరోధక శక్తి పెరగడంలో సహాయపడుతుంది.లెమన్ గ్రాస్ ఔషధాలు తయారీలో కూడా ఉపయోగిస్తారు. ఈ మొక్క నొప్పి, వాపు నుంచి ఉపశమనం కలిగిస్తుంది. దీనిలో అనేక యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఈ మొక్కలను ఆర్థరైటీస్ వ్యాధికి ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. ఒత్తిడి, ఆందోళనకు గురైనప్పుడు లెమన్ గ్రాస్ టీ తాగితే ఒత్తిడిని తగ్గిస్తుంది. దీని వాసన పీల్చడం వల్ల మనస్సుకు ప్రశాంతత అనిపిస్తుంది. నిమ్మ గడ్డి అజీర్ణం, మలబద్ధకం, జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది.

# దైవలీలలను ఛేదించతరమా

భారతదేశం అంటేనే అంతుచిక్కని మిస్టరీలకు పెట్టింది పేరు. భారతదేశం ఆధ్యాత్మికానికి నిలయం. దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా అద్భుతమైన దేవాలయాలు దర్శనమిస్తూనే వుంటాయి. అయితే వీటిలో కొన్ని మిస్టరీతో మిళితమై ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. అలాంటి మిస్టరీలు ఇప్పటివరకూ వీడనే లేదు. పరిశోధకుల కన్నుకు కూడా వాటి అంతుచిక్కలేదు. మన దేశంలో ఎన్నెన్నో మిస్టరీలున్న దేవాలయాలు అనేకం వున్నాయి. వాటన్నిటికీ ఒక్కొక్క దేవాలయానికి ఒక్కొక్క ప్రత్యేకత కలిగివుంది. వాటి అద్భుతాలను తెలుసుకుందాం మహారాష్ట్రలో వున్న ఒక చిన్న గ్రామం. ఈ వూరిలోని ఏ ఒక్క ఇంటికి కూడా తలుపులుండవు. అయితే ఇక్కడ దొంగ తనాలు జరిగిన సంఘటన ఒకటి కూడా లేవు.

ఒకవేళ దొంగత నం చేస్తే అక్కడ వుండే శనిదేవుడు.. శని రూపంలో శిక్షిస్తాడని భక్తుల నమ్మకం. మరో విశేషం ఏంటంటే డబ్బులు దాచిపెట్టే బ్యాంకులకు కూడా ఇక్కడ వారు తాళాలు వేయరు.



**యాగంటి నందీశ్వరుడు**

ఆంధ్రప్రదేశ్‌లో ఇది ప్రసిద్ధిచెందిన క్షేత్రం. ఇక్కడ వున్న నంది విగ్రచహం మిస్టరీ ఇప్పటివరకూ వీడనేలేదు. మొదట్లో చిన్నగావున్న నంది విగ్రచహం రాను రాను పెరుగుతూ వచ్చి ఆలయప్రాంగణాన్ని ఆక్రమించుకుందని స్థానికులు చెబు తూంటారు. దీనికి సైంటిస్టులు చెప్పే మాట ఏమిటంటే.. ఆ రాయి పెరిగే స్వభావ గుణాన్ని కలిగివుందని, అందుకే ప్రతి 20 ఏళ్ళకు ఒక ఇంచి చొప్పున పెరుగుతూ ఉంటుందని అంటుం టారు. అయితే భక్తుల నమ్మకం మాత్రం అది కాదు. యుగాంతంలో ఆ నంది పైకి లేచి రంకె వేస్తుందని అక్కడి భక్తులందరూ నమ్ముతూవుంటారు..

**గాలిలో తేలే లేపాక్షిలో స్థంభం**

ఆంధ్రప్రదేశ్‌లోని ఆనంతపురం జిల్లాలో లేపాక్షి వుంది. ఇక్కడవున్న స్థం భాలు చాలా మిస్టరీగా మిగిలిపోయాయి. ఈ ఆలయాన్ని 16వ శతాబ్దంలో నిర్మించారు. ఈ స్థంభం క్రింద పేపర్‌కానీ, క్లాత్‌కానీ ఈజీగా పట్టిం చేయొచ్చు. అంటే స్థంభానికి ఫ్ల%అ%ోర్‌కి మధ్య గ్యాప్ ఉంటుందన్నమాట. స్థంభం క్రింద ఫ్ల%అ%ోర్ ఏ సపోర్ట్ లేకుండా ఆలయాన్ని మోస్తుందని అర్థం. స్థంభం నేలని తాకకుండా ఆలయాన్ని ఎలా మోస్తుందో, ఇంతవరకు ఎవ్వరూ చెప్పలేకపోయారు..

**తంజావూరులో మిస్టరీ**

తంజావూరులోని బృచహదీశ్వరాలయం ఇప్పటికి ఒక మిస్టరీగానే వుంది. దీనిని రాజరాజచోళుడు 11వ శతాబ్దంలో నిర్మించాడు. ఈ ఆలయంలో రచహ స్యం దాగి వుంది. ఈ ఆలయంలో దాగిన రచహస్యం నీడ. ఈ ఆలయపు నీడలు ఎవరికి కనిపించవు. సంవత్సరం పొడుగునా ఏ రోజు చూసినా.. సాయంత్రంవేళ ఆ దేవాలయం నీడలు భూమి మీద పడకపోవడంతో ఇది ఎవరికీ అంతుచిక్కని రచహస్యంగా మిగిలిపోయింది. అలాగే ఆ ఆలయానికి ఉపయోగించిన గ్రానైట్‌ను కూడా ఎక్కడ నుండి తీసుకోచ్చారనేది కూడా తెలియదు.

**పూరీజగన్నాథ్ ఆలయం**

పూరీజగన్నాథ్ ఆలయంలో నీడ ఎలాంటి సమయంలో కూడా కనిపించ దు. అంతేకాదు పూరీక్షేత్రానికి సమీపంలో బంగాళాఖాతం సముద్రం వుంది. ఆ సముద్రపు శబ్దం కూడా ఈ ఆలయంలోకి వినిపించదు. ఆలయ సించహద్వారం వరకూ సముద్రఘోష వినిపిస్తుంది. అది దాటి లోపలికి వెళ్తే శబ్దం అనేదే వుండ దు. మరి ఆ టెక్నాలజీ ఏంటో కూడా అంతుచిక్కలేదు

**ప్రతీ ఇంట్లో పాములకు**

మహారాష్ట్రలోని షోలాపూర్ మ నం రోజూ ఉపయోగించే బెడ్ షీట్‌ల కు పెట్టిందిపేరు. ఇక్కడ ఒక వింత గ్రామం వుంది పేరు షెత్పల్.. ఈ గ్రామంలో పాములకు పూజ చేయ టం ఆనవాయితీ. ఈ గ్రామంలో ప్ర తి ఇంట్లో పాములకు కూడా ఒక గది వుంటుంది. ప్రతి ఇంట్లో మనుష్య లు తిరిగినట్టే పాములు కూడా తిరు గుతూవుంటాయి. కాని ఇంతవరకూ ఆ గ్రామంలో ఏ పాము ఎవరినీ కరి చినట్టు కంప్లైంట్స్ కూడా లేవు. ఏమై నా పాము తిరుగుతోంది.. అంటేనే భయమేస్తోంది కదూ!

**తేళ్ళే కాపలా కాసే అమ్రోహా**


ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహా అనే పుణ్యక్షేత్రం చుట్టూ కాపలాగా ఎవరుంటా రో తెలుసా, తేళ్ళు!! అవును.. ఇక్కడ ఆలయం లోపల.. చుట్టూ తేళ్ళు తిరుగుతూ నే వుంటాయి. ఒకటి కాదు, రెండు కాదు వేల సంఖ్యలో. అయితే ఇవి అక్కడకు వచ్చే భక్తులను కుట్టవు. వారు వాటిని పట్టుకుంటారు కూడా. తూర్పు గోదావరి జిల్లాలోని దివిలి గ్రామంలో తిరుపతి అనే ఊరు ఉంది అక్కడ వేంకటేశ్వర ఆలయం ఉంది అది ఎవరు ఎంత ఎత్తులో ఉంటే అంతే ఎత్తు లో కనిపిస్తుంది. ఇలాంటి ఎన్నో మిస్టరీలు మనదేశంలో ఉన్నాయి. వీటి రచహస్యా లు ఏంటి అన్నది మన శాస్త్రవేత్తలకు ఇంతవరకు అర్థం కాలేదు. ఇప్పటికి అవి మిస్టరీగానే ఉండిపోయాయి.

# రాధాకృష్ణుల సేవాభాగ్యం



రాధాకృష్ణులు వేర్వేరు కాదని, శ్రీకృష్ణుని అంతర్గత శక్తియైన 'హ్లాదినీ శక్తి' స్వరూపమే ఆమె అని 'శ్రీ చైతన్య చరితామృతం' వెల్లడించింది. సుమారు 5,000 సంవత్సరాల కిందట భగవంతుడు భూమ్మీద అవతరించి తన లీలలను ప్రదర్శించినప్పుడు రాధారాణి కూడా ఆవిర్భవించింది. ఒకనాడు వృషభాను మహారాజు యమునా నదీతీరాన స్నానానికి వెళ్లాడు. నదిలో ఒక బంగారు పద్మం తేలియాడుతూ వేయి సూర్యుల కాంతితో ప్రకాశిస్తూ కనిపించింది. వెంటనే నదిలోకి దిగి దాని దగ్గరకు వెళ్లగా, అందులో ఎంతో అందమైన, ప్రకాశవంతమైన ఒక పాపను చూశాడు. ఆ పాపను ఇంటికి తీసుకువచ్చి తన భార్యయైన కీర్తిదకు చూపించగా, ఆమె పరమానందభరితురాలైంది. సంతానం లేని ఆ దంపతులు ఆ పాప ను అల్లారుముద్దుగా పెంచుకోసాగారు. కానీ, ఆ పాప ఎన్ని రోజులైనా కళ్లు తెరువకపోవటంతో వారు చాలా బాధపడ్డారు. నారదముని సలహాతో ఆమె పుట్టినరోజు సంబురాలను ఎంతో ఘనంగా ఏర్పాటుచేశారు. ఆ వేడుకలకు ఆహ్వానం పొందిన నందమహారాజు దంపతులు కూడా కృష్ణబలరాములతో కూడివచ్చారు. అప్పుడు చిన్ని కృష్ణుడు నేల మీద పాకుతూ ఆ ఉయ్యాల దగ్గరికి వెళ్లి రాధారాణిని చూడటంతోనే ఆమె కళ్ళు తెరిచింది. ఆమె తదేకంగా శ్రీ కృష్ణుడినే కొంచెం సేపు చూస్తుండి పోయింది. రాధారాణి కళ్ళు తెరుచుకోవడంతో వృషభాను, కీర్తిద దంపతుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. అక్కడున్న వారంతా అది చూసి ఆనందపరవశులయ్యారు. పద్మపురాణం, పాతాళకాండలో శ్రీమతి రాధారాణి సర్వోన్నత శ్రేష్ఠ స్థానాన్ని గురించిన వివరాలున్నాయి. రాధారాణి శ్రీ కృష్ణునకు అత్యంత ప్రియతమురాలు. 'రాధాకుండం' అనే కొలను కూడా అత్యంత ప్రియమైంది. గోపికల్లో రాధయే శ్రీ కృష్ణునకు పరమ ప్రియురాలు. రాధారాణియే శ్రీకృష్ణుని పట్టమహిషి అని కూడా 'బృహత్ గౌతమీయ తంత్రం' పేర్కొన్నది. దివ్య దేవతా స్వరూపిణి అయిన రాధారాణి శ్రీకృష్ణుని అర్ధాంగి. లక్ష్ములలో ఆమెయే ప్రధానురాలు. సర్వాకర్షకుడైన భగవానుని ఆకర్షించే సమస్తాకర్షణలూ ఆమెలో ఉన్నాయి. ఆమెయే దేవదేవుని ఆది అంతరంగశక్తి. శ్రీ మద్భాగవతంలో శ్రీ శుక మునీంద్రులవారు 'రాధ' అనే నామాన్ని ప్రస్తావించిన వైనం 'దశమస్కంధం'లో (10.30.28) చూస్తాం. 'అనయారాధితో నూనం భగవాన్ హరిరీశ్వరః' అనే ఈ శ్లోకంలోని 'ఆరాధితః' అనే మాట రాధారాణిని సూచించేదని శ్రీల విశ్వనాథ చక్రవర్తి ఠాకూరుల వారు తమ భాష్యరచనలో తెలిపారు. శ్రీ కృష్ణుని ఆరాధనకు ప్రతిరూపమే శ్రీమతి రాధారాణి. శ్రీ కృష్ణుని సేవించటంలోనే ఆమె ఎంతో ఆనందాన్ని పొందుతుంది. నిత్యం ఆ దేవదేవుని సేవలో నిమగ్నులై ఉండే లక్ష్మీదేవి, గోపికలకు సైతం రాధారాణియే మూలాధారం. ఈ విషయాన్ని ఆచార్య బలదేవ విద్యాభూషణుల విరచితమైన 'వేదాంత శ్యమంతకం' వెల్లడించింది. 'సమస్త అవతారాల్లో ఏ విధంగా శ్రీకృష్ణుడే స్వయం భగవంతునిగా పరిగణించబడుతాడో, అదేవిధంగా లక్ష్మీదేవి సమస్త అవతారాలకు శ్రీమతి రాధారాణియే ఆదిమూలమై ఉన్నది' (వేదాంత శ్యమంతక (2.37). కనుక, భక్తిమార్గంలోకి ప్రవేశించిన వారందరికీ రాధారాణి చరణాశ్రయమే సర్వశ్రేయస్కరం. ఆమె కృపలేనిదే శ్రీ కృష్ణుని సమీపించడం అసాధ్యం. అందుకే, భక్తులు ముందుగా రాధారాణి కృపను అర్థిస్తారు. తల్లి అనుగ్రహిస్తే తండ్రి తేలిగ్గా ప్రసన్నుడైనట్లు శ్రీకృష్ణుడు వెంటనే వారిని కరుణిస్తాడు. 'రాధాకృష్ణుల సేవాభాగ్యాన్ని' అనుగ్రహించమని ప్రార్థించే సులభమైన మార్గమే 'హరేకృష్ణ' మహామంత్రం. ఇందులోని 'హరే' అనే నామం సైతం శ్రీకృష్ణుని అంతర్గత శక్తియైన రాధారాణిని సూచిస్తుంది. 'హరేకృష్ణ' మంత్రాన్ని నిత్యం జపించడం వల్ల కలి కల్మషాల నుంచి విముక్తులమై, రాధాకృష్ణుల అనుగ్రహాన్ని తప్పక పొందగలం.

# సంసార వృక్షఫలం మోక్షమే!



భగవంతుడు ఈ శరీరాన్ని ఎందుకిచ్చాడనే అసహనంతో ప్రశ్నించేవాళ్లు చాలామంది ఉంటారు. ఈ శరీరం అనేది లేకపోతే ఏ కష్టాలూ ఉండవని వారి తలంపు. అటువంటి వారికి శరీరం విలువ తెలియదనే చెప్పాలి. జన్మలలో మానవజన్మ ఉత్తమమైంది. నిజానికి భగవంతుడు జీవులను ఉద్దేశించి 'మీకే జన్మ కావాలని' అడిగితే ఆయనను 'మానవజన్మ ఇమ్మని' కోరుతాం. ఆశ్చర్యం ఏమంటే, భగవంతుడు మొదట మానవుడినే సృష్టించినట్లు వేదాది గ్రంథాలు చెబుతున్నాయి. 'యః ఈశే అస్య ద్విపదః చతుష్పదః (23-3)' అన్నది యజుర్వేదం. రెండు పాదాలుగల ఉత్తమజన్మ మానవజన్మే. ఆ తర్వాతనే నాలుగు పాదాలు, అంతకంటే ఎక్కువ పాదాలుగల జన్మలు కలిగాయి. జీవకోటికి సుఖదుఃఖాలు అనుభవించడానికే సృష్టి ఉద్దేశితమైంది. మానవ శరీరం సృష్ట్యాదిలో భగవంతుని కరుణతో అయాచితంగా లభించిందే. బుద్ధిమంతులైన మానవులు సృష్టిగతమైన ఈ రహస్యాన్ని తెలుసుకొని వ్యవహరిస్తారు. మానవ శరీరం ఎంతో పుణ్యం చేస్తేగాని లభించదని మనందరికీ తెలుసు. కానీ, మొదట అయాచితంగా భగవంతుడు దాన్ని మనకు ఇచ్చిన విషయమే మన గ్రహింపులోకి రాదు. భగవంతుడే సృష్టికర్త. అతడు యజుర్వేదంలో (స ఓతశ్చ ప్రోతశ్చ విభూః ప్రజాసు. 32-8) చెప్పినట్లు అన్నింటిలోను ఓత ప్రోతమై ఉన్నాడు. ఇక్కడ 'అన్ని' అంటే సర్వ పదార్థాలని భావించాలి. మరి, సృష్టికంటే ముందు 'అతడొక్కడే ఉన్నాడా? అతనిలో ఏమీ లేవా?' అనే ప్రశ్న కలుగుతుంది. దానికి సమాధానం 'ఛాందోగ్యోపనిషత్తు'లో ఉంది. 'సదేవ సౌమ్యేదం అగ్ర ఆసీదేక మేవా ద్వితీయమ్' (6-2-1). సృష్టికంటే ముందు భగవంతుడు ఒక్కడే ఉన్నాడు. అతడు అద్వితీయుడు అనే విషయం 'సత్' పదం వల్ల తెలుస్తున్నది. భగవంతుడు సూక్ష్మ పదార్థాలలోకెల్లా సూక్ష్మమైనవాడు. కనుకనే అంతటా వ్యాపించి ఉన్నాడు. పరమాణువులు సూక్ష్మమైనవి. అవి జ్ఞానం లేనివి. జీవులు వాటికంటే సూక్ష్మమైనవి. అవి జానం కలిగినవి. పరమాణువులకంటే, జీవులకంటేకూడ సూక్ష్మమైనవాడు భగవంతుడు. 'ముండకోపనిషత్తు' దీనిని ధ్రువపరుస్తున్నది. 'సూక్ష్మాచ్చ సూక్ష్మాతరం విభాతి' (3-1-7). సూక్ష్మమైన ప్రకృతిని నామరూప జగత్తుగా మార్చినవాడు భగవంతుడే. శరీరధారియైన జీవునికే రూపం, నామం లభిస్తాయి. నిజానికి జీవుడు అణువుకంటే సూక్ష్మమైనవాడు కనుక, అతనికి రూపం లేదు. శరీరంలోకి ప్రవేశించేంత వరకు పేరుకూడా లేదు. ఆత్మజ్ఞానం లేకపోవడం వల్ల తానే శరీరంగా భావించినప్పుడు, శరీరసుఖం కోసం కర్మలు చేస్తూ జన్మలు ఎత్తుతుంటాడు మానవుడు. కానీ, ఈ పాంచభౌతికమైన శరీరంలో తాను ఉన్నట్లు, దానికంటే భిన్నమైనట్లు, దాన్ని వదులుకోవడమే శ్రేయస్కరమైనట్లు ఎప్పుడైతే భావిస్తాడో అప్పుడు మానవుడు పురుషార్థాలపట్ల దృష్టి పెడతాడు. 'శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్' అనే సూక్తిని ఆకళింపు చేసుకొని ధర్మకార్యాలే తలపెడతాడు. పరోపకార కర్మలకే ప్రాధాన్యమిస్తూ, యథోచితంగా లభించిన సంపదతో జీవితాన్ని కొనసాగిస్తూ, సుఖాలను అనుభవిస్తూ పరమ పురుషార్థమైన మోక్షం వైపు సాగుతాడు. మనం ఎప్పుడైతే నిష్కామబుద్ధితో కర్మలు చేస్తామో అప్పుడే ప్రకృతి బంధనాలనుంచి బయటపడగలుగుతాం. కర్మనే మనల్ని బంధిస్తుంది. అదే తిరిగి మనలను మోక్షం వైపు మళ్లిస్తుంది. 'కర్మ వై చిత్ర్యాత్ సృష్టి వైచిత్ర్యమ్' (సాంఖ్యం? 6-46). కర్మ వైచిత్రివల్లే ఈ విచిత్రమైన సృష్టి రచన జరిగింది. ఎప్పుడైతే కర్మబంధనాల నుంచి మనకు విముక్తి లభిస్తుందో, అప్పుడే విశ్రాంతి లభిస్తుంది. నదులు ప్రవహిస్తూ సముద్రాన్ని చేరి నామరూపాలు విడిచి కనిపించకుండా పోయినట్లుగా, జ్ఞానికూడా నామరూపాలను విడిచి, పరాత్పరుడైన భగవంతున్ని చేరుకొంటాడు. ఇది నిష్కామకర్మ యోగం వల్ల మాత్రమే సాధ్యమవుతుంది. అటువంటి యోగి తన యోగాగ్నిలో కర్మలను దగ్ధం చేసుకోగలుగుతాడు. సంసార బంధనాలనుంచి బయటపడి మోక్షస్థితిని చేరుకొంటాడు.



# కైకేయిలో అంత స్వార్ధమా?

**రామాయణంలో కైకేయి తన భర్త (దశరథుడు)ను కోరరాని వరాలు కోరడం న్యాయమేనా? తన కొడుకు (భరతుడు) మనసు తెలుసుకోకుండా స్వార్థబుద్ధిని చూపడం ఎంతవరకు ధర్మం?**

రామాయణం ఆత్మ ప్రధాన కావ్యం. రాముడు సాక్షాత్తు శ్రీమహా విష్ణువు. ఈ అప్రమేయ తత్త్వాన్ని మానవులు తెలుసుకునేందుకే 'కైకేయి పాత్ర' చక్కగా ఉపయోగపడింది. కైకేయి చేసిన 'రామ పట్టాభిషేక భంగం' అనేది పైకి తప్పు వలె కనిపించినా అది లోక శ్రేయస్సుకు జరిగిన మహోపకారంగానే భావించాలి. ఈ విషయం శ్రీరామునికీ తెలుసు కనుకనే చిన్నమ్మను తప్పు పట్టలేదు. ఇంకా, ఎక్కువగానే గౌరవించాడు. మంథరకూడా దేవతలతో ప్రేరేపితమైందే. దీని వెనుక 'రావణాసుర వధ' అనే ఒక బృహత్ కార్యం దాగి వుంది. ఇది జరగాలంటే, రాముడు అయోధ్యను విడిచి వెళ్లక తప్పదు. ఇంతేకాదు, దట్టమైన అడవులున్న అయోధ్య పరిసర ప్రాంత ప్రజలు ఆటు క్రూరమృగాలతోనూ, ఇటు రాక్షసులతోనూ పీడింపబడుతూ వున్నారు. 'దుష్ట శిక్షణ- శిష్ట రక్షణ'కు రామ వనవాసం అనివార్యం. అసలు, 'కైకేయి వరాలు' కోరక పోతే రామాయణ కావ్యమే లేదు. అయోధ్య నుండి రాముడు బయటకు వెళ్లడానికి బలమైన కారణంగా 'కైకేయి ఉదంతాన్ని' పేర్కొనాలి. ఆమెకూ తెలుసు 'రాముడు తన తండ్రి మాట కాదనడని'. అందుకే, అలాంటి కోరరాని వరాలనే కోరింది. దాని వెనుక ఒక మాతృహృదయాన్ని చూపించడం గ్రంథకర్త గొప్పతనం. ఎంతమంది చెప్పినా కైకేయి తన పట్టుదల వదలలేదు. 'నువ్వు వరాన్ని ఇవ్వకుంటే ఆత్మహత్య చేసుకుంటానని' దశరథుడిని బెదిరించింది కూడా. తల్లిని వారించే శక్తి ఒక్క భరతుడికి మాత్రమే ఉంది. కానీ, ఆ సమయంలో అతను మేనమామల దగ్గర ఉన్నాడు. వరాలు, శాపాలు మానవ ప్రవృత్తికి సంబంధించినవే. అవి అన్నీ కర్మ సిద్ధాంతాన్ని అనుసరించే పుట్టాయన్నదీ గమనార్హం.

# ఆరుతడి.. సిరుల దిగుబడి

జొన్న, మక్కజొన్నకు దక్కుతున్న మద్దతు ధర

వరికన్నా ఆరుతడి పంటలే మేలంటున్న రైతులు

ఆశాజనకంగా దిగుబడులు

పంటల సాగులో ఆదర్శంగా నిలుస్తున్న ధర్పల్లి రైతులు

జొన్నకు రూ.5 వేలపైనే మద్దతు ధర

యాసంగిలో ఆరుతడి పంటలు పండించిన రైతులకు సిరుల వర్షం కురుస్తున్నది. అన్నదాతలు తక్కువ సమయంలోనే ఎక్కువ లాభాలను ఆర్జిస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడం.. చెరువులు, కుంటలు, కాలువల్లో పుష్కలంగా నీరుండడంతో యాసంగిలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గత సీజన్ కన్నా 43 వేల ఎకరాల్లో పంటలు అధికంగా సాగయ్యాయి. ఇందులో ఆరుతడి పంటలైన మక్కజొన జొన్న, శనగ పంటల సాగు విస్తీర్ణం గత ఏడాదితో పోలిస్తే భారీగానే పెరిగింది. ప్రభుత్వం రైతులను ప్రతి వానకాలం, యాసంగి సీజన్లలో మొత్తానికి మొత్తం వరి పంటనే వేయకుండా ఇతరత్రా వాణిజ్య, ఆరుతడి పంటలు వేసుకోవాలని వ్యవసాయాధికారుల ద్వారా అవగాహన కల్పిస్తున్నది. అయితే కొంతమంది రైతులు వ్యవసాయాధికారుల సూచనలను పట్టించుకోకపోగా కొందరు రైతులు మాత్రం ఇతర పంటలు వేసి లాభాలను ఆర్జించారు. దీంట్లో భాగంగానే ఈ సంవత్సరం యాసంగి పంటలో జొన్న, మక్కజొన్న వేసిన రైతులు వరి పంటకు మించి లాభాలు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**జొన్నకు రూ.5వేల మద్దతు ధర**

ధర్పల్లి మండలంలోని మైలారం, సల్లగరిగె గ్రామాల్లోని రైతులు సుమారు 200 ఎకరాల మేర జొన్న పంట వేశారు. రైతులు ప్రధానంగా జొన్న విత్తనాలు అందించిన కంపెనీతోనే బైబ్యాక్ ఒప్పందం చేసుకున్నారు. దిగుబడి సైతం ఎకరాకు సుమారు 30 క్వింటాళ్లకు రావడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మద్దతు ధర సైతం క్వింటా లుకు రూ.5వేలకు పైనే మద్దతు ధర చెల్లించి విత్తన కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయి. ఈ లెక్కన వరి పంటతో పోలిస్తే ఎంతో మేలని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**మక్కజొన్నకు రూ.2,200 మద్దతు ధర**

ఈ యాసంగి పంటలో వరికి బదులు మక్కజొన్న పంటలు వేసిన రైతులు సైతం అధిక లాభాలను ఆర్జించారు. మండలంలో సుమారు 350 ఎకరాల మేర మక్కజొన్న పంటను వేయగా ప్రభుత్వం ప్రకటించిన రూ.1960ల మద్దతు ధర కన్నా ఎక్కువగానే వెచ్చించి ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేశారు. ఎకరానికి 35 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది.

మక్కజొన్నకు మొదట రూ.2,100 నుంచి రూ.2,200 వరకు కూడా క్వింటాలుకు మద్దతు ధరను చెల్లించి వ్యాపారులు కొనుగోలు చేశారు. దీంతో వరికి బదులు మక్కజొన్న పంట వేసినందుకు దిగుబడి బాగా వచ్చి మద్దతు ధర సైతం బాగా రావడంతో ఖర్చులు పోను నాలుగు రాళ్లు మిగిలాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

**ఆదర్శంగా నిలుస్తున్న ధర్పల్లి రైతులు**

ప్రభుత్వ సూచనలను పాటిస్తూ ఈ యాసంగిలో ధర్పల్లి మండలంలో 350 ఎకరాల్లో మక్కజొన్న, 200 ఎకరాల్లో జొన్న పంటను రైతులు సాగు చేశారు. అయితే పంట దిగుబడి సైతం బాగా వచ్చి పంటకు ఆశించిన దాని కన్నా ఎక్కువగానే మార్కెట్‌లో మద్దతు ధర లభించడంతో రైతులకు అధిక లాభాలు వచ్చి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా రైతులు వరి పంటపైనే ఆధారపడకుండా ఆరుతడి, వాణిజ్య పంటలు వేసి అధిక లాభాలు గడించవచ్చని మక్కజొన్న, జొన్న వేసిన రైతులు నిరూపించారు.

**జొన్న పంటతో అధిక లాభాలు**


యాసంగిలో నీటి ఇబ్బందులు ఉండకూడదన్న ఉద్దేశంతో వరికి ప్రత్యామ్నాయంగా జొన్న పంటను వేశాను. ఎకరం 12 గుంటల భూమిలో జిల్లా కేంద్రానికి చెందిన ప్రైవేట్ కంపెనీతో బైబ్యాక్ ఒప్పందం కింద విత్తనాలు కొనుగోలు చేసి పంట వేశాను. మొత్తంగా 38.40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. క్వింటాలుకు రూ.5 వేల పైచిలుకు చెల్లించి కంపెనీ ప్రతినిధులు పంటను కొనుగోలు చేశారు. దీంతో ఈ సంవత్సరం జొన్న పంటను వేసినందుకు చాలా సంతోషంగా ఉంది. ఇదే విషయాన్ని ఇతర రైతులకు సైతం తెలియజేస్తున్నాను.

**ఈ సారి దిగుబడి బాగానే వచ్చింది**

ఈ యాసంగిలో మక్కజొన్నపంటను వేసినందుకు దిగుబడి బాగానే వచ్చింది. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం ఖర్చులు పోను నాలుగు పైసల్ చూడగలుగుతున్నాం. క్వింటాలుకు రూ.2,060 చెల్లించి కొనుగోలు చేశారు. మా కన్నా ముందు ఇతరులకు రూ.2,200/-లకు క్వింటాలుకు చెల్లించారు. అయితే ఈ సంవత్సరం మక్కజొన్న వేసినందుకు చాలా సంతోషంగా ఉంది. దిగుబడులు, లాభాలు బాగానే వచ్చాయి.



## శనగ కోత మరియు నిల్వలో పాటించాల్సిన మెళకువలు..!



యాసంగిలో శనగ, వేరుశనగ మరియు వరిని పండిస్తారు. ఈ పంటల ద్వారా వచ్చిన విత్తనాన్ని వచ్చే యాసంగి వరకు తగు జాగ్రత్తలతో నిల్వ చేసుకోవాలి లేనిఎడల కోత తర్వాత నిల్వ సమయంలో విత్తన నాణ్యత దెబ్బతినే అవకాశం ఉంటుంది. విత్తనం కోసినప్పటి నుండి మరల అది భూమిలో విత్తే సమయం వరకు విత్తన నిల్వ సమయంగానే పరిగణించాలి. రైతులు పంట పక్వ దశను గుర్తించి సకాలంలో పంట కోత కోసి కోత అనంతరం మరియు తదుపరి నిల్వ సమయంలో కొన్ని జాగ్రత్తలు పాటిస్తే అధిక నాణ్యమైన పంట దిగుబడి తద్వారా అధిక నికరాదాయాన్ని పొందవచ్చు.

**పంట కోత సమయం :**

పంటను సరైన సమయంలో కోయడం చాలా ముఖ్యం సాధారణంగా శనగ పంట పూత దశ నుండి 50-55 రోజులలో పరిపక్వతకు చేరుతుంది.

**పంట కోత లక్షణాలు :**

కాయలు ఆకుపచ్చ రంగు నుండి గోధుమ రంగుకు మారినప్పుడు, ఆకులు పసుపు బారి, పూర్తిగా రాలిపోయి మొక్క అంత ఎండినప్పుడు పంట కోతకు చేపట్టవచ్చు ఈ సమయంలో సకాలంలో కోత కోస్తే గింజ అధిక నాణ్యతను కలిగి మార్కెట్లో మంచి ధర పలుకుతుంది. పంటను కూలీలు లేదా కంబ్కెన్డ్ హార్వెస్టర్‌తో కూడా కోయించవచ్చు. తక్కువ సమయంలో ఎక్కువ సామర్థ్యం కొరకు యంత్రాలని వాడాలి. వాడే ముందు యంత్రాలని శుభ్రపరచుకుంటే కల్తీలను నిరోధించవచ్చు. కోత సమయంలో అధిక వర్షపాతం, తేమ ఉన్నట్లయితే కీటకాలు మరియు శిలీంద్రాలు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

**నిల్వలో పాటించాల్సిన జాగ్రత్తలు :**

జన్యురీత్యా అధిక నాణ్యత గల ఆరోగ్యకర విత్తనం ఎక్కువ కాలం పాటు నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది, కానీ విత్తన నిల్వలో తగు జాగ్రత్తలు పాటించకపోవడం వలన ఆ విత్తనం నాణ్యతను కోల్పోయే అవకాశం ఉంటుంది, విత్తన నిల్వను ప్రభావితం చేసే అంశాలలో విత్తన తేమశాతం ముఖ్యమైనది. పంట రకాన్ని బట్టి విత్తనం తేమశాతం మారుతుంది. శనగలను 9% విత్తన తేమ వచ్చే వరకు ఎండలో మంచిగా ఆరబెట్టుకోవాలి. విత్తనాన్ని కోసిన వెంటనే కళ్లెంలో ఎండలో బాగా ఆరబెట్టాలి. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట సమయం వరకు ఆరబెట్టి దగ్గరకు చేర్చి టార్పాలిన్ పట్టాలతో కప్పి నిర్దిష్ట తేమశాతం వచ్చేవరకు రోజు కూడా ఇలానే చేయాలి. ఎక్కువ ఎండ సమయంలో ఆరబెట్టడం అంత మంచిది కాదు. నిర్దిష్ట తేమశాతం వరకు విత్తనాన్ని ఆరబెట్టడం వలన నిల్వ సమయంలో చీడపీడల బారిన పడకుండా విత్తన నాణ్యత క్షీణించకుండా ఉండి పంట నిల్వ సమస్యలు కొంత తక్కువగానే ఉంటాయి. విత్తనాన్ని పండిరచే ప్రదేశం యొక్క వాతావరణం కూడా విత్తన నిల్వను ప్రభావితం చేస్తాయి. పంట కోత సమయంలో విత్తన తేమశాతం మరియు విత్తన నిల్వకు ఉండవలసిన నిర్దిష్ట తేమశాతం, విత్తనం నిర్దిష్ట తేమశాతంకు వచ్చిన తర్వాత దాన్ని చెత్త చెదారం లేకుండా ప్రాసెసింగ్ ద్వారా శుద్ధి చేసుకోవాలి.

## మామిడిలో సూక్ష్మపోషకాలు సవరణ



**సూక్ష్మపోషకాలు లోపాలు రావడానికి గల కారణాలు :**

1. సరిగా చివకని సేంద్రియ ఎరువుల వాడకం, తగినంతగా సేంద్రియ ఎరువుల వాడకం
2. మోతాదుకి మించి నత్రజని, భాస్వరం వంటి ఎరువులను విరివిరిగా వాడడం వలన
3. బహుళ పోషక ఎరువులు (కాంప్లెక్సు) ఎరువులు అధికంగా వాడటం వలన
4. సున్నపు క్షారగుణం అధికంగా గల నేలలు
5. ఎక్కువ కాలం నీరు నిల్వ ఉండడం.

తెలంగాణలో మామిడి ఉత్పత్తి 10.23 లక్షల మెట్రిక్ టన్నులు. మామిడి ఉష్ణమండల పంట, సరాసరి 24-30సెల్సియస్ ఉష్ణోగ్రత మిక్కిలి అనుకూలము.

ఫలరాజు అయిన మామిడి సాగుకు మన రాష్ట్రంలోని వాతావరణము చాలా అనుకూలంగా ఉండి మంచి నాణ్యమైన దిగుబడిని ఇస్తుంది.

మన రాష్ట్రములో పండిరచే మామిడి పండ్లు మన దేశములోనే కాక ఇతర దేశాల వారు కూడా దిగుమతి చేసుకొని ఇష్టంగా తింటున్నారు.

1. జింక్
2. బోరాన్
3. ఇనుముధాతు
4. కాల్షియం

సువాసన వెదజల్లే మల్లెల సాగుకు వేళాయె.!

**1. జింక్**

**లక్షణాలు :**

. జింకు లోపం సాధారణంగా చౌడు నేలల్లో ఎక్కువగా కనిపిస్తుంది.

. జింకు లోపమున్న నేలల్లో మొక్కల పెరుగుదల క్షీణించి, పాలిపోయి చనిపోతాయి.

. పెరుగుదల దశలలో జింకు లోపమున్న ఆకులు చిన్నవిగా మారి, సన్నబడి, పైకి లేదా క్రిందికి ముడుచుకొని పోతాయి.

. జింక్ లోపమున్న మొక్కలలో కణుపుల మధ్యదూరం తగ్గిపోయి, ఆకులు గులాబి రేకుల వలె గుబురుగా తయారవుతాయి.

. మొక్కల పెరుగుదల క్షీణించి, కాయల పెరుగుదల, నాణ్యత మరియు దిగుబడి తగ్గిపోతుంది.

**నివారణ :**

కాయలు కోసిన వెంటనే జూన్-జూల్కై మాసాల్లో 15 రోజుల వ్యవధిలో 2 సార్లు లీటరు నీటికి 5 గ్రా. జింక్ సల్ఫేట్‌తో పాటు 10 గ్రా. యూరియాను మరియు 0.1 మి.లీ. స్టికర్/వెట్టర్ (ఇన్‌డోట్రాన్ లేదా (ట్కెటాన్) కలిపి పిచికారి చేయడం వలన జింకు లోపాన్ని నివారించవచ్చు.

గొర్రెల ఆంత్రాక్స్ లేదా దొమ్మ వ్యాధి లక్షణాలు మరియు వ్యాప్తి గురించి తెలుసుకుందామా.!

**2. బోరాన్ :**

**లక్షణాలు :**

. చెట్ల ఆకులు కురచబడి, ఆకు కొనలు నొక్కుకుపోయినట్లయి పెళుసుగా తయారవుతాయి.

. కాయ దశలో కాయలు పగుళ్లు చూపడం సర్వసాధారణంగా కనబడే లక్షణం

**నివారణ :**

. బోరాన్ లోప నివారణకు ప్రతి మొక్కకు 100 గ్రా. బోరాక్స్ భూమిలో వేయాలి లేదా 0.1- 0.2% బోరాక్స్ లేదా బోరికామ్లం కొత్త చిగురు వచ్చినపుడు 1 లేదా 2 సార్లు పిచికారి చేయాలి.

**3. ఇనుముధాతు లోపం :**

**లక్షణాలు :**

. చెట్ల ఆకులు పచ్చదనం కోల్పోయి తెల్లగా పాలిపోతాయి.

. ఆకుల సైజు తగ్గిపోయి, తీవ్రమైన లోపం ఉన్న ఎడల మొక్కల ఆకులు పై నుండి క్రిందికి ఎండిపోతాయి.

. ఇనుముధాతు లోపం సాధారణంగా సున్నపురాయి నేలలో కనబడుతుంది.

**నివారణ :**

. 2.5 గ్రా. అన్నబేధి - 1 గ్రా. నిమ్మ ఉప్పు లేదా ఒక బద్ద నిమ్మకాయ రసం లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి.